

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విజయవాడ fb.com/vaartha

PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM

8-10-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 249, పేజీలు : 10+4 వెల : 8.00



గగన్‌యాన్ ప్రయోగానికి సిద్ధమవుతున్న ఇస్రో

ఎన్నికల హామీలపై ప్రధాని మోడీ సమీక్ష 5లో


# ఇజ్రాయెల్-గాజా మధ్య యుద్ధ మేఘాలు



హమాస్ మిలిటెంట్ల రాకెట్ దాడిలో దగ్ధమవుతున్న వాహనాలు

ఇజ్రాయెల్ భూభాగంపైకి దూసుకొస్తున్న రాకెట్లు

ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు

### సరిహద్దులు ఉద్రిక్తం
### వేలాది రాకెట్లతో దాడులు జరిపిన హమాస్ మిలిటెంట్లు
### రెండు డజన్లపైగా ఇజ్రాయెల్ సైనికులు మృతి
### ఇజ్రాయెల్ భూభాగంలోకి చొచ్చుకువచ్చిన మిలిటెంట్లు
### మిలిటెంట్లను తిప్పికొడతాం: ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు

**జెరూసలెం, అక్టోబరు 7:** హమాస్ ఉగ్రవాదుల మెరుపు దాడిలో ఇజ్రాయెల్ దద్దరిల్లింది. గాజాలోని ఉగ్రవాదులు సరిహద్దులు దాటుకుని ఇజ్రాయెల్‌లోకి చొరబడి భీకర దాడులకు పాల్పడుతున్నారు. వీరిని ఇజ్రాయెల్ సైన్యం తీవ్రంగా ప్రతిఘటిస్తోంది. తాజా పరిస్థితులపై ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహూ స్పందిస్తూ.. తమ దేశంలో 'యుద్ధం'లో ఉందని అధికారికంగా వెల్లడించింది. 'శత్రువులపై ఆపరేషన్లు, కాల్పులు కాదు, మేం యుద్ధం చేస్తున్నాం. ఇజ్రాయెల్ పౌరులను లక్ష్యంగా చేసుకుని శనివారం ఉదయం హమాస్ క్రూరమైన మెరుపు దాడికి దిగింది. ఉగ్రవాదులు ≫2

# నీటి వాటాకు గండి కొట్టకండి



### కృష్ణా జలాలపై రాష్ట్రహక్కులకు అవరోధం రాకుండా చూడాలి
### బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్ కొత్త విధివిధానాలను నిలిపివేయాలి
### తదుపరి చర్యలు తీసుకోకుండా కేంద్రజలశక్తిశాఖను ఆదేశించాలి
### ప్రధాని మోడీకి సిఎం జగన్ లేఖ

**విజయవాడ,అక్టోబరు7,ప్రభాతవార్తప్రతినిధి:** కృష్ణా జలాలపై రాష్ట్రహక్కులకు అడ్డంకులు సృష్టించే పరిస్థితులను నియంత్రించే దిశలో కేంద్రం దృష్టి పెట్టాలని,నదీ జలవివాదాలను పరిష్కరించాలని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి విజ్ఞప్తి చేసారు.భారత ప్రధాన మంత్రి దామోదర నరేంద్రమోడీకి సీఎం జగన్ లేఖ రాస్తూ అంతరాష్ట్ర నదీ జల వివాదాల(ఎఎస్ఆర్‌డబ్ల్యూడీ- ఇంటర్‌స్టేట్ రివర్స్ వాటర్ షేరింగ్ డిస్‌ప్యూట్స్) చట్టం-1956 సెక్షన్-1 ప్రకారం కొనసాగుతున్న కృష్ణా జల వివాదాల ట్రిబ్యూనల్(కేడబ్ల్యూడీటీ)-2కు మరిన్ని విధి విధానాల జారీకి కేంద్రమంత్రి వర్గం ఆమోదం తెలపడం ఆంధ్రప్రదేశ్ ప్రజలను ఆశ్చర్యానికి గురిచేసిందని ప్రధాని దృష్టికి తీసుకెళ్ళారు,తెలంగాణా ప్రభుత్వం 2014జూలై14న చేసిన ఫిర్యాదు ప్రకారం ఈ విధి విధానాలను కేవలం ఆంధ్రప్రదేశ్,తెలంగణ రాష్ట్రాలకే పరిమితం చేసారని గుర్తు చేసారు.ఈ విధి విధానాల నుంచి కృష్ణానదీ పరివాహక ప్రాంతం(బేసిన్)లోని మిగతా రెండు రాష్ట్రాలు మహారాష్ట్ర, కర్ణాటకలను పూర్తిగా మినహాయించి, ఏపీ,తెలంగాణాలకే పరిమితం చేయాలని ఏక పక్షంగా సూచించడం అశాస్త్రీయం అన్నారు.దీంతో పాటు జాతీయ సంపదైన జలవనరులను న్యాయబద్ధంగా వినియోగించుకోవడానికి కుడా విరుద్ధమని స్పష్టం చేసారు.కేంద్ర మంత్రివర్గం తీసుకున్న ఈ నిర్ణయం వల్ల కృష్ణా జలాలపై ఆధారపడిన ఆంధ్రప్రదేశ్ ప్రజల ప్రయోజనాలకు విఘాతం కలిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేసారు.న్యాయపరమైన చిక్కులను పరిశీలించి, ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆందోళనలను పరిగణనలోకి తీసుకుని తదుపరి చర్యలు తీసుకుకోకుండా కేం ద్రజలశక్తిశాఖను ఆదేశించాలని ప్రధాని నరేంద్రమోడీకి విజ్ఞప్తి చేసారు. ఐఎస్ఆర్‌డబ్ల్యూడీ చట్టం-1956లోని సెక్షన్-4 ప్రకారం కృష్ణా జలవివాదాల ట్రిబ్యునల్-1(కేడబ్ల్యుడీటీ-కృష్ణావాటర్ డిస్‌ప్యూట్ ట్రిబ్యునల్)ను కేంద్రప్రభుత్వం ఏర్పాటు చేసింది. కేడబ్ల్యూడీటీ-1 ఇచ్చిన తుది నివేదిక ఆధారంగా 1976 మే31 గెజిట్‌ను ప్రచురించింది. కృష్ణానదిలో 2,130 టీఎంసీల జలాలు అందుబాటులో ఉన్నాయని కేడబ్ల్యూడీటీ-1 లెక్కట కట్టింది.-75శాతం లభ్యత ఆధారంగా ఆ మేరకు నీటి లభ్యత ఉంటుందని అభిప్రాయపడింది.ఈ అంచనాకు అనుగుణంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 811 టీఎంసీలు కేటాయించింది.2,130 టీఎంసీల కన్నా అధికంగా ఉన్న జలాలు అంటే మిగులు జలాలను వినియోగించుకునే స్వేచ్ఛను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు ఇచ్చింది.ఐఎస్ఆర్‌డబ్ల్యూడీ చట్టం-1956లో సెక్షన్-6(1) ప్రకారం కేడబ్ల్యూడీటీ-1 అవార్డు సుప్రీంకోర్టు డిక్రీతో సమానం.అనంతరం కృష్ణా జలాల పంపిణికి ఐఎస్ఆర్‌డబ్ల్యూడీ చట్టం-1956లోని సెక్షన్-4(1) ప్రకారం 2004 ఏప్రిల్2న కేడబ్ల్యూడీటీ-2 (బ్రిజెష్‌కుమార్‌ట్రిబ్యునల్)ని కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది.ఈ ట్రిబ్యునల్2010 డిసెంబర్30న సెక్షన్-5(2) ప్రకారం నివేదిక సమర్పించింది. ఆ తరువాత 2013 నవంబర్29న సెక్షన్5(3) ప్రకారం కేడబ్ల్యూడీటీ-1 ద్వారా అప్పటికే75శాతం లభ్యత ఆధారంగా చేసిన 2,130 టీఎంసీల కేటాయింపులును నిర్ధారిస్తూ కేడబ్ల్యుడీటీ-2 నివేదిక సమర్పించింది.బేసిన్‌లోని రాష్ట్రాలకు సగటు ప్రవాహాలతో సహా 65శాతం లభ్యత ఆధారంగా అదనపు నీటిని కుడా కేటాయించింది.దీనికి కింద ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 194 టీఎంసీలు కేటాయించింది.దాంతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు చేసిన మొత్తం కేటాయింపులు 1005 టీఎంసీలు(811 టీఎంసీలు+194 టీఎంసీల)గాఉన్నాయి.దీంతో పాటు 2578 టీఎంసీల కంటే ఎక్కువగా ఉండే అదనపు ప్రవా హాలను ఉపయోగించుకోవడానికి ఉమ్మడిఆంధ్రప్రదేశ్‌కు స్వేచ్ఛను ఇచ్చింది. కేడబ్ల్యుడీటీ-2నిర్ణయాన్ని సవాల్ చేస్తూ సుప్రీం కోర్టులో ఐదు స్పెషల్‌లీవ్‌పిటిషన్లు(ఎస్ఎస్ఎల్పీ) కృష్ణా బేసిన్‌లోని రాష్ట్ర ప్రభుత్వాలుదాఖలు చేసాయి.సెక్షన్5(2) ప్రకారం కేడబ్ల్యుడీటీ-2ఇచ్చిన నివేదికను పక్కన పెట్టాలంటూ ≫2

# తృణధాన్యాల పిండిపై జిఎస్‌టి 5%కి తగ్గింపు



### కౌన్సిల్ 52వ సమావేశంలో నిర్ణయం
### మొలాసిస్‌పై కూడా పన్ను 18 నుంచి 5 శాతానికి తగ్గింపు
### వాటర్ సర్వీసు, పబ్లిక్ హెల్త్ సర్వీసులపై పన్ను మినహాయింపు

**న్యూఢిల్లీ, అక్టోబరు 7:** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్ అధ్యక్షతన శనివారం జరిగిన జిఎస్టీ 52వ సమావేశం కీలక నిర్ణయం తీసుకుంది. తృణధాన్యాల పిండిపై జిఎస్టీ 18 నుంచి అయిదు శాతానికి తగ్గించింది. ప్రీప్యాకేజ్డ్, లేబుల్డ్ మిల్లెట్స్ పిండిపై అయిదు శాతం జిఎస్టీ వర్తిస్తుంది. విడిగా విక్రయించే మిల్లెట్స్ పిండిపై జీఎస్టీ పూర్తిగా మినహాయించారు. పౌష్టికాహార విలువలు, ఆరోగ్య ప్రయోజనాలు ఉండటంతో ఆరోగ్య స్పృహ గల వినియోగదారుల్లో మిల్లెట్స్ పిండికి పాపులారిటీ పెరుగుతున్నది. పౌష్టికాహార వస్తువులు ప్రజలకు తేలిగ్గా అందుబాటులోకి తెచ్చేందుకు మిల్లెట్స్ పిండిపై జీఎస్టీ రేటు ≫2

# ఇక ఎన్నికల బాటలోకి..

### 9న విజయవాడలో సంస్థాగత అంశాలపై సదస్సు
### కార్యకర్తల నుంచి ఎంపీలదాకా అందరినీ కార్యోన్ముఖులను చేసే కార్యక్రమం: ప్రభుత్వ సలహాదారు సజ్జల



**విజయవాడ,అక్టోబరు 7,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి రాష్ట్రంలో ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలతో పాటుగా వైకాంగ్రెస్ పార్టీ సంస్థాగత అంశాలపై దృష్టి సారిస్తున్నారు. ఎన్నికలకు అన్ని స్థాయిల్లో పార్టీ క్యాడర్‌ను,క్షేత్రస్థాయి నుంచి ఎంఎల్ఏలు,ఎంపీలు,మంత్రుల వరకు కార్యోన్ముఖులను చేస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో విజయావకాశాలు అందిపుచ్చుకునే దిశలో పార్టీ క్యాడర్‌ను సమాయత్తం చేస్తున్నారు.ప్రతి ఇంటికి పార్టీ కార్యకర్తలు వెళ్ళి, అభివృద్ధి కార్యక్రమాలను వివరించే దిశలో వారిని మరింత సుశిక్షితులను చేసేందుకు చర్యలు చేపట్టారు..ఈ క్రమంలో ఈ నెల 9వ తేదిన విజయవాడలో కేవలం ఆహ్వానితులతో పరిమితస్థాయిలో పార్టీ క్యాడర్‌తోను ఎంపీపీలు.జెడ్పీటీసీలు, వైకాంగ్రెస్ మండలపార్టీ నాయకులతోను మార్కెటింగ్ యార్డు చైర్మన్లు తదితరులు దాదాపు 8వేల మందికిపైగా సమావేశాన్ని నిర్వహించారు.ఇప్పటికే సీఎం జగన్ ఈ అంశంపై పార్టీ నియోజకవర్గస్థాయి ప్రజా ప్రతినిధులకు, మంత్రులకు.పార్టీ నియోజకవర్గాల ఇన్‌చార్జీలకు దిశా నిర్దేశం చేసారు.జగనన్న ఆరోగ్య సురక్ష, ఎందుకు ఆంధ్రాకు జగనే( వై ఏపీ నీడ్స్ జగన్) పేరుతో ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలపై నెలరోజుల పాటు ప్రచారంపై చర్చించారు.వచ్చే ఆరునెలలు ఎలా పనిచేసామన్నదే ముఖ్యమైన విషయం అన్నారు.175కి 175 వైనాట్ అనే దిశలోనే మనం ఎన్నికలు రణక్షేత్రంలోకి అడుగుపె డుతున్నామన్నారు.మనం అనుకుంటున్న లక్ష్యం సాధ్యం(పాజిబుల్) కాబట్టే క్షేత్రస్థాయిలో సానుకూల పరిస్థితులున్నాయన్నారు. గడప,గడప కార్యక్రమంలో మనం ప్రజల దగ్గరకు నేరుగా వెళ్ళాం, వారు అడిగిన కార్యక్రమాలు చేశామ ≫2

## ఇసుక తవ్వకాలకు ప్రభుత్వం టెండర్లు
### 3 ప్యాకేజీలుగా విభజన

**రాజంపేట అర్బన్, అక్టోబరు 7 ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఇసుక తవ్వకాలపై అక్రమాలు జరిగాయంటూ పెద్దఎత్తున ఆరోపణలు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే ఇసుక తవ్వకాలకు సంబంధించి జెపి వెంచర్స్ సంస్థ గడువు ముగిసిన నేపథ్యంలో కొత్త ఏజెన్సి ఏర్పాటుకు నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఎంఎస్‌టిసి లిమిటెడ్ టెండర్లు ఆహ్వానిస్తూ శనివారం నోటిఫిటికేషన్ వెలువడింది. రాష్ట్రాన్ని ఇసుక తవ్వకాల కోసం 3 ప్రాంతాలుగా విభజించి 3 ప్రాంతాలను టెండర్లు పిలిచింది. 1వ ప్యాకేజిలో శ్రీకాకుళం, మన్యం, విజయనగరం, విశాఖపట్టణం, అల్లూరి సీతారామరాజు, కాకినాడ, తూర్పుగోదావరి జిల్లాలు ఉన్నాయి. 2ప్యాకేజిలో పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణ, ఎన్‌టిఆర్, గుం ≫2

## పెరిగిన పగటి ఉష్ణోగ్రతలు

**విజయవాడ,అక్టోబరు7,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్ర ప్రదేశ్‌లో పగటి ఉష్ణోగ్రతలు అధికంగా ఉంటున్నాయి.నైరుతి రుతుపవనాలు వెనుతిరగడంతో ఎండ తీవ్రత అధికమైంది. రాష్ట్రంలో పగటి ఉష్ణోగ్రతలు రెండు నుంచి మూడు డిగ్రీలకు పెరిగాయి.దీంతో ఎండ వేడిమికి జనం అల్లాడుతున్నారు. ఎండకు తోడుగా ఉక్కపోత వాతావరణ అధికంగా ఉంటుంది. గాలిలో తేమ శాతం తక్కువగా ఉండటంతో జనం ఇబ్బందులు అంతాఇంతా కాదు. ఉదయం 11గంటల నుంచి మధ్నాహ్నం 3గంటల వరకు పరిస్థితి తీవ్రంగా ఉంటోంది. ఏసీలు, కూలర్లు,ఫ్యాన్లు వినియోగించకపోతే ఇళ్ళు, కార్యాలయాల్లోఉండలేనిపరిస్థితి ఏర్పడింది.సాధారణ తరుణానికి భిన్నంగా ≫2

# గుడ్డి ప్రభుత్వం కళ్లు తెరిపిస్తాం

### ఇళ్లల్లో లైట్లు ఆర్పి కొవ్వొత్తులు, సెల్‌ఫోన్ లైట్లతో నిరసన
### చంద్రబాబు అరెస్టును ఖండించిన పార్టీనేతలు, కార్యకర్తలు
### 'కాంతితో క్రాంతి'తో నినదించిన టిడిపి శ్రేణులు



శనివారంరాత్రి ఢిల్లీలో కొవ్వొత్తులు చేతబట్టి నిరసన తెలిసిన నారా లోకేష్

**అమరావతి, అక్టోబర్ 7, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి అధినేత చంద్రబాబును అక్రమంగా అరెస్టుచేశారని నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా టిడిపి నేతలు, కార్యకర్తలు, ప్రజలు పెద్దఎత్తునో కాంతితో క్రాంతి' కార్యక్రమాన్ని శనివారంరాత్రి చేపట్టారు. వృద్ధుల నుంచి చిన్నపిల్లవరకు 'గుడ్డి ప్రభుత్వం కళ్లు తెరిపి స్తాం' అంటూ ఇళ్లలో లైట్లు ఆఫ్ చేసి కొవ్వొత్తులు, కాగడాలు, సెల్‌ఫోన్ లైట్లతో 5 నిముషాలపాటు నిరసన వ్యక్తం చేశారు. ఇళ్ల బయట, వాకిళ్ల, వీధుల్లో దీపాలు వెలిగించారు. రోడ్లపై వాహనాల లైట్లు బ్లింక్ చేసి తమ నిరసన తెలిపారు.

**ఢిల్లీలో నారా లోకేష్ ఆధ్వర్యంలో:** టిడిపి జాతీయ ప్రధానా కార్యదర్శి నారా లోకేష్ ఆధ్వర్యంలో ఢిల్లీలో దీపాలు వెలిగించి నిరసన తెలిపారు. సేవ్ ఆంధ్రప్రదేశ్, సేవ్ డెమోక్రసీ..అంటూ నినాదాలు చేశారు. రాజమహేంద్రవరంలో నారా భువనేశ్వరి ఆధ్వర్యంలో 'కాంతితో క్రాంతి' పేరుతో నిరసన కార్యక్రమం చేపట్టారు. కొవ్వొత్తులు, మొబైల్ టార్చ్ వేసి నిరసన తెలిపారు. పెద్దఎత్తున చంద్రబాబు అభిమానులు తరలివచ్చారు. రోడ్లపై వాహనాల లైట్లు బ్లింక్ చేస్తూ నిరసన తెలిపారు.

ఇక్కడి టిడిపి జాతీయ కార్యాలయంలో కాంతితో క్రాంతి కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు, పొలిట్ బ్యూరో సభ్యులు నక్కా ఆనంద్‌బాబు, వర్ల రామయ్య, ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్‌రావు, ఎమ్మెల్సీ అశోక్‌ఆబు, పంచుమర్తి అనురాధ,మాజీ మంత్రి దేవినేని ఉమా, పీతల సుజాత,నరసరావుపేట పార్లమెంట్ టిడిపి ≫2

# చంద్రబాబు క్వాష్ పిటిషన్‌పై రేపు 'సుప్రీం'లో విచారణ

### అన్ని పత్రాలు సమర్పించాలని ఆదేశించిన ధర్మాసనం



**విజయవాడ, అక్టోబరు7,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ విపక్షనేత చంద్రబాబు దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ ఈ నెల 9వ తేదిన జరుగుతుంది.స్కిల్ స్కామ్‌లో ఆరోపణలు ఎదుర్కొంటున్న చంద్రబాబు ప్రస్తుతం రాజమండ్రి సెంట్రల్ జైలులో రిమాండ్‌లో ఉన్నారు.ఆయన తనపై సీఐడీ అబియోగించిన కేసులపై ఏపీ హైకోర్టును ఆశ్రయించగా ఆయన క్వాష్ పిటిషన్ న్యాయస్థానం కొట్టివేసింది. దాంతో ఆయన సుప్రీం కోర్టులో హైకోర్టు నిర్ణయాన్ని సవాల్ చేసారు.ఈ కేసును సు ప్రీం కోర్టులో న్యాయమూర్తులు జస్టిస్ బోస్, జస్టిస్ బేలా,ఎం.త్రివేదిలతో కూడిన ధర్మాసనం ఇటీవల విచారించింది. చంద్రబాబు తరపున సీనియర్ న్యాయవాదులు హరీశ్ సాల్వే. అభిషేక్ సింఘ్వి, సిద్దార్థ లూథ్రా వాదనలు వినిపించారు.సీఐడీ తరపున సుప్రీం సీనియర్ న్యాయవాది ముకుల్ రోహిత్గీ వాదనలు విన్పించారు.చంద్రబాబుపై రాజకీయ ప్రతీకారం కోసమే సెక్షన్17ఏ తీసుకొచ్చారని.ఈ కేసులో ఆ సెక్షన్ వర్తిస్తుందా? అనే అంశాన్ని కీలకంగా తీసుకోవాలని బాబు తరపు న్యాయవాది హరీశ్ స్వాలే వాదనలు విన్పించారు.అవినీతి నిరోధకచట్ట సవరణలో ప్రతిపదం సునిశితంగా పరిశీలించి నిర్ధా ≫2

# నవదీప్‌కు ఇడి నోటీసులు

### టాలీవుడ్ డ్రగ్స్ కేసు



**హైదరాబాద్, అక్టోబరు 7, ప్రభాతవార్త:** ఇటీవల వెలుగు చూసిన టాలీవుడ్ డ్రగ్స్ కేసుకు సంబంధించి తెలుగు నటుడు నవదీప్‌కు కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ (ఇడి) శనివారం నాడు తాఖీదులు జారీ చేసింది. ఈ నెల 10వ తేదీన విచారణకు ఇడి కార్యాలయానికి రావాలని అందులో పేర్కొంది. టాలీవుడ్ డ్రగ్స్ కేసులో నిర్మాతలతో పాటు ముగ్గురు నైజీరియన్లు, మరికొందరు లోకల్ నేరగాళ్లు పట్టుబడడం తెలిసిందే. ఇందులో రాంచంద్ అనే నేరగాడిని విచారించగా అతను నవదీప్ కోసం తాను మాదకద్రవ్యాలు కొన్నానని చెప్పడం విదితమే. దీంతో నార్కోటిక్ విభాగం అధికారులు నవదీప్‌పై కేసు నమోదు చేసి విచారణకు పిలిపించగా అతను మొదట బెట్టుచేసి హైకోర్టుకు వెళ్లి పోలీసులు తనను అరెస్టు చేయకుండా స్టే పొందాడు. అనంతరం విచారణ నుంచి కూడా స్టే కోరగా అందుకు హైకోర్టు నిరాకరించి పోలీసుల విచారణకు సహకరించాలని మొట్టికాయలు వేసింది. దీని ≫2

# జగన్ సర్కార్ పతనం ఖాయం

### మళ్లీ 'చంద్రకాంతి': భువనేశ్వరి

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో,అక్టోబర్ 7, ప్రభాతవార్త:** టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ టిడిపి 'కాంతితో క్రాంతి' కార్యక్రమాన్ని శనివారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో నారా భువనేశ్వరి రాజమహేంద్రవరంలో పాల్గొన్నారు. భువనేశ్వరి ప్రమిదలు వెలిగించి నిరసనలో పాల్గొన్నారు. ఆమెతో పాటు స్థానిక మహిళలు కార్యక్రమంలో పాల్గొన్నారు. మేము సైతం బాబు కోసం, బాబుతో మేము అంటూ మహిళలు నినాదాలు చేశారు. ముందుగా చంద్రబాబుతో నేను అనే బోర్డుపై ప్రమిదలతో దీపాలు వెలిగించి అనంతరం వందలాది మందితో పట్టణంలో కాగడాల ప్రదర్శన చేశారు. మెయిన్‌రోడ్‌లో షాపులలో స్వచ్ఛందంగా 5 నిమిషాలు విద్యుత్ దీపాలు ఆర్పివేసి అనంతరం కాగడాల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ రాష్ట్రంలో చంద్రబాబుని అక్రమంగా అరెస్టు చేసిన రోజు నుండి ప్రజలందరూ రోజూ అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని ఈ రోజు బ్రాహ్మణి పిలుపు మేరకు కాంతితో క్రాంతి అనే కార్యక్రమంతో సెల్‌ఫోన్ ఫ్లాష్ లైట్‌లు, కొవ్వొత్తులు ≫2



సిక్కింలో భారీ వరదలకు నీట మునిగిన కార్లు

# నవదీప్‌కు ఇడి నోటీసులు

≫ తరువాత నవదీప్ నార్కోటిక్ అధికారుల ఎదుట హాజరై విచారణకు సహకరించాడు. ఈ సందర్భంగా నవదీప్‌ను నార్కోటిక్ పోలీసులు ఏడు గంటల పాటు విచారించగా అనేక అంశాలు వెలుగు చూశాయి. విచారణ సందర్భంగా నవదీప్ సెల్‌ఫోన్‌ను అధికారులు జప్తు చేయగా అందులో ఎలాంటి సమాచారం లేకపోవడంతో దానిని ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపారు. దీని తరువాత అవసరం అయితే మరోసారి విచారణకు పిలుస్తామని నవదీప్‌కు నార్కోటిక్ విభాగం అధికారులు తెలిపారు. అయితే అనూహ్యంగా ఇడి అధికారులు రంగంలో దిగి నవదీప్‌కు తాఖీదులు ఇచ్చి ఈ నెల 10వ తేదీన విచారణకు రమ్మని ఆదేశించారు. నార్కోటిక్ విభాగం నమోదు చేసిన కేసు ఆధారంగా నవదీప్‌ను ఈడీ అధికారులు విచారణకు పిలిచారు.

# పెరిగిన పగటి ఉష్ణోగ్రతలు

≫ ఎండ అధికంగా ఉండటంతో జనం బయటకు రావాలనుకుంటేనే భయపడుతున్నారు. అక్టోబర్, నవంబర్ ఈ రెండు నెల్లలో గరిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే ఎక్కువగా నమోదయ్యే అవకాశముందని వాతావరణ శాఖ అంచనా వేసింది. ప్రస్తుతం నైరుతి రుతుపవనాలు తిరోగమనంలో ఉన్నాయి. ఆ ప్రభావంతో మేఘాలు ఏర్పడటం లేదు. దీనికి కారణంగా ఉక్కపోత అధికంగా ఉంటుంది. అక్టోబరు15 నాటికి రుతుపవనాల నిష్క్రమణ పూర్తవుతుంది. ఈ పరిస్థితి ఈశాన్యానికి గాని నవంబరు మొదటి వారం వరకు కొనసాగుతుందటున్నారు. ఈ ఉక్కపోతపరిస్థితులు పిల్లలను, మధ్యవయస్కు, వృద్ధులను ఇబ్బంది పెడుతున్నాయి. దీని వలన ఊపిరితిత్తుల ఇబ్బందులు పడుతున్నారు, ఆస్పత్రులకు ఇది ఆందోళన కలిగించే వాతావరణంగా మారింది. బంగాళాఖాతంలో మరో అల్పపీడనం, వాయుగుండం ఏర్పడితేనే వానలకు అవకాశముండబున్నారు.

# జగన్ సర్కార్ పతనం ఖాయం

≫ వెలిగించి నిరసన తెలిపారు. రాష్ట్రంలో జగన్ పతనం ఖాయమని కృత్రిమ దీపాలతో కాంతి కాకుండా తొందర్లనే చంద్రబాబు విడుదలై చంద్ర కాంతి అందిస్తా_రని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# ఇసుక తవ్వకాలకు ప్రభుత్వం టెండర్లు

≫ టూరు, పల్నాడు, బాపట్ల, ప్రకాశం జిల్లాలు ఉన్నాయి. 3వ ప్యాకేజీలో నెల్లూరు, శ్రీబాలాజీ, చిత్తూరు, అన్నమయ్య, వైఎస్ఆర్ కడప, అనంతపురం, శ్రీసత్యసాయి, కర్నూలు, నంద్యాల జిల్లాలు ఉన్నాయి. 3 ప్యాకేజీలకు ఈనెల 30 లోగా ఈ టెండర్లలో సంస్థలు పాల్గొనవచ్చు. ఎంఎస్‌టిసి వెబ్‌సైట్‌లో మాత్రమే టెండర్లకు సంబంధించి సవరణ కాని, పొడిగింపులు కాదని, ఎలాంటి అధికారిక సమాచారమైన లభిస్తుందని పేర్కొన్నారు. టెండర్లలో పనులు దక్కించుకున్న గుత్తేదారులు ఇసుక తవ్వకం, నిల్వ చేయడం, అమ్మకం, అన్నిరకాల ఇసుక నిర్వహణ పనులు చేపట్టాలి ఉంటుందని టెండరు షరతులో పేర్కొన్నారు.

# ఇక ఎన్నికల బాటలోకి..

≫ న్నారు. మనం చేసిన ఈ పనికి జనంలో అత్యధిక స్పందన వచ్చిందన్నారు. వచ్చే ఎన్నికల్లో మనల్ని ఎదుర్కొనే మద్దతు లేనందునే ఒంటరిగా పోటీకి రాకుండా ప్రతిపక్ష పార్టీలు పొత్తులకు వెళ్తున్నా యన్నారు. పార్టీ పట్ల, ప్రభుత్వం పట్ల సానుకూల స్పందన చూసారు. ఇదే ఆత్మవిశ్వాసం, ఇదే ధైర్యం, ఇదు ముందస్తు ప్రణాళికతో అందరు అడుగులు ముందుకు వేయాలని ఆదేశాలు జారీ చేసారు. ప్రజలతో నిరంతరం సంబంధాల నెరపుతూ ఉండడం ముఖ్యమైన విషయం మన్నారు. ఆర్గనైజేషన్, ప్లానింగ్, వ్యూహాలు మరొక ముఖ్యమైన అంశం అన్నారు. శాసనసభ నియోజకవర్గాల్లో విభేదాలు లేకుండా చూసుకోవాలన్నారు. విభేదాలు పరిష్కరించుకోవాలన్నారు. వచ్చే ఆరు నెల్లలో వీటిపై దృష్టి పెట్టాలని స్పష్టం చేసారు. మనం అంతా ఒక కుటుంబంలో సభ్యులమే అన్నారు. చాలా మందికి టిక్కెట్లు రావొచ్చు, మరి కొంత మందికి ఇవ్వలేకపోవచ్చు అన్నారు. ప్రజల్లో ఎవ్వరి ఉన్నే కరెక్టు అనే ప్రతిపాదిక నిర్ణయాలు తీసుకోవచ్చునన్నారు. టిక్కెట్లు ఇవ్వనంత మాత్రాన, ఆ వ్యక్తి మన మనిషి కాకుండా పోతారా? అని ప్రశ్నించారు. టిక్కెట్లు ఇవ్వనంత మాత్రాన నా వాళ్ళు కాకుండా పోరు అంటూ కీలక వ్యాఖ్యలు సీఎం జగన్ చేసారు. జుట్టు ఉంటే, ముడేసుకోవచ్చు అని ఇది వరకే చెప్పానన్నారు. టిక్కెట్లు ఇచ్చే విషయంలో ప్రతి ఒక్కరు నా నిర్ణయాలను పెద్ద మనస్సుతో స్వాగతించాలన్నారు. టిక్కెట్లు ఇవ్వని పక్షంలో వారికి మరొకటి ఇస్తామన్నారు. లీడరు మీద, పార్టీ మీద నమ్మకం ఉంచాలన్నారు. సర్వేలు కూడా తుది దశలోకి వస్తున్నాయన్నారు. వివిధ దశ సర్వేలు కూడా జరుగుతుంటాయి. ఎంత ఎక్కువ ప్రజల్లో ఉంటే, అంత మంచి ఫలితాలు మీ పట్ల వస్తాయన్నారు. అందుకనే ప్రజల్లో మమైకమవుమై ఉండాలని సూచించారన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం, వై ఏపీ నీడ్స్ జగన్ అనే కార్యక్రమాన్ని పార్టీ నుంచి చేపడుతున్నామన్నారు. ఆరోగ్యపరంగా ప్రతి ఇంటిని జల్లెడపడతామన్నారు. ఉచితంగా మందులు, పరీక్షలు చేస్తామన్నారు. గుర్తించిన వారికి చేయూతనిచ్చి వారికి మెరుగైన చికిత్సలు అందిస్తామన్నారు. నయం అయ్యేంత వరకు విలేజ్ క్లినిక్, ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్‌తో వారికి చేయూతనిస్తామన్నారు. ఇందులో ప్రజాప్రతినిధులను, పార్టీ శ్రేణులను మమేకం చేస్తామన్నారు. మొత్తం 5 దశల్లో జగనన్న సురక్ష కార్యక్రమం జరుగుతుందన్నారు. మొదటి దశలో వాలంటీర్లు, గృహ సారథులు ప్రతి ఇంటికీ వెళ్ళి ఆరోగ్య సురక్ష కార్యక్రమం గురించి వివరిస్తారు. రెండో దశలో ఏఎన్ఎంలు, సీహెచ్‌వోలు, ఆశా వర్కర్లు ప్రతి ఇంటికి వెళ్ళి పరీక్షలు చేయడానికి వెళ్తారు. ఆరోగ్యశ్రీపైన అవగాహన కల్పిస్తారన్నారు. మూడో దశలో వాలంటీర్లు, గృహ సారథులు, ప్రజా ప్రతినిధులు క్యాంపు ఏర్పాటు, తేదీ. వివరాలు తెలియచేస్తారన్నారు. నాలుగో దశలో హెల్త్ క్యాంపులను ఏర్పాటు చేస్తారు. ఈ క్యాంపులకు విశేష స్పందన లభిస్తోంది. ఇప్పటికి 1.4కోట్ల మందికి ఈ శిబిరాల్లో వైద్యసేవలు అందుతున్నాయి. ఈ ఎఎన్ఎం/సిహెచ్‌ఓల ఇంటింటి సర్వే నిర్వహిస్తున్న నేపథ్యంలో అవసరమైన శిక్షణ, ప్రవారి సామాగ్రిని టెస్టింగ్ కిట్లను, బీపీమెషిన్లు, అవసరమైన ఇతర సామాగ్రిని ముందుగానే వారికి అందజేయాలనిసూచించారు. ఆరోగ్య సిబ్బంది ఇంటింటి సర్వే నిర్వహించే సమయంలో సాధారణ వ్యాధులతో పాటు దీర్ఘకాలిక వ్యాధులు. గర్భిణీలు, బాలింతలు తగిన బరువులేని పిల్లలు, క్షయ, కుష్టు సంక్రమించిన, సంక్రమించే వ్యాధులతో బాధపడే వారిపై ప్రత్యేక దృష్టి సారించేలా చూస్తున్నాం. అయిదవ విడతగా ఇక్కడ గుర్తించిన వారిని ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆస్పత్రులకు తరలిస్తున్నాం. ప్రభుత్వపరంగా జగనన్న ఆరోగ్యసురక్ష విజయవంతంగా జరుగుతున్న క్రమంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని విస్తృతంగా తీసుకుని వేళ్ళే దిశలో పార్టీ చర ్యలు చేపట్టింది. ఈ సంస్థగత కార్యక్రమంలో భాగంగా విజయవాడలో సోమవారం ప్రత్యేకంగా ఆహ్వానితులతో సమావేశం జరుగుతుందని వైకాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి తెలిపారు. కేవలం పార్టీకి చెందిన వారితో పరిమిత సంఖ్యలో ఆహ్వానించిన వారితోనే జరుగుతుందని తెలిపారు. తమ పార్టీ రాష్ట్రంలో సంస్థాగతంగా పటిష్టంగా ఉందన్నారు. ఎన్ని పార్టీలు కలిసి వచ్చినా వచ్చే ఎన్నికల్లో సీఎం జగన్ ముఖ్య మంత్రిగా బాధ్యతలు స్వీకరిస్తారన్నారు.

# జిఎస్‌టి 5%కి తగ్గింపు

≫ తగ్గించాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తున్నట్లు సమాచారం. అలాగే డిస్టిల్డ్ ఆల్కాహాల్‌ను పరోక్ష పన్నును మినహాయించారు. పారిశ్రామిక అవసరాలకు ఉపయోగించే ఎక్స్‌ట్రా న్యూట్రల్ ఆల్కాహాల్‌పై మాత్రం జీఎస్టీ యధావిధిగా కొనసాగుతుంది. చెరుకు రైతులకు త్వరితగతిన బకాయిలు చెల్లించడానికి వీలుగా మొలాసిస్‌పై జీఎస్టీ 18 నుంచి 5 శాతానికి తగ్గించేసింది. భారతీయ రైల్వేస్ సరఫరా చేసే వస్తుసేవలపైనా పన్ను విధించాలని ప్రతిపాదించింది. వాటర్‌సప్లయ్, పబ్లిక్ హెల్త్, శానిటేషన్ కన్జర్వెన్సీ, సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ అండ్ స్లమ్ ఇంప్రూవ్‌మెంట్ తదితర సర్వీసులపై పన్ను మినహాయించారు. జీఎస్టీ అప్పిలేట్ ట్రిబ్యునల్ అధ్యక్షుడి పదవీకాలం 67 నుంచి 70 ఏళ్లకు, ట్రిబ్యునల్ సభ్యుల పదవీకాలం 65 ఏళ్ల నుంచి 67 ఏళ్లకు పెంచుతూ కౌన్సిల్ తీర్మానించింది. కంపెనీల డైరెక్టర్లు అందించే కార్పొరేట్ గ్యారంటీపైనా జీఎస్టీ మినహాయించారు.



ఇజ్రాయెల్ సరిహద్దుల్లోని పట్టణాలపై శనివారం దాడులు జరిపిన మిలిటెంట్లు

# యుద్ధ మేఘాలు

≫ చొరబాటు చేసిన ప్రాంతాల్లో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని భద్రతా దళాలను ఆదేశించాను. అదే సమయంలో శత్రువులపై కాల్పులు జరిపి వారిని తరిమి కొట్టాలని ఆదేశాలు జారీ చేశా. శత్రువులు భారీ మూల్యం చెల్లించుకోక తప్పదు' అని దేశ ప్రజలనుద్దేశించి చేసిన ప్రసంగంలో నెతన్యాహూ హమాస్‌ను హెచ్చరించారు. ఈ యుద్ధంలో తప్పకుండా తామే గెలుస్తామని ప్రజలకు భరోసా ఇచ్చారు.

**బందీలుగా ఇజ్రాయెల్ సైనికులు:** ఇదిలా ఉండగా.. హమాస్ మిలిటెంట్ల దాడుల్లో కనీసం 22 మంది ప్రాణాలు కోల్పోయినట్లు ఇజ్రాయెల్ ఎమర్జెన్సీ అధికారిక వర్గాలు వెల్లడించాయి. మరో 550 మంది వరకు గాయపడినట్లు తెలిపాయి. ఇజ్రాయెల్ వ్యాప్తంగా మొత్తం 14 ప్రాంతాల్లో ఉగ్రవాదులు చొచ్చుకువచ్చినట్లు సమాచారం. కొంతమంది సైనికులు, పౌరులను హమాస్ మిలిటెంట్లు బందీలుగా తీసుకుని వారిని గాజాకు తరలిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. హమాస్ దాడిని ఇజ్రాయెల్ సమర్థంగా ఎదుర్కొంటోంది. గాజాలోని ఈ మిలిటెంట్ల స్థావరాలపై వైమానిక దాడులు చేస్తోంది. ఇజ్రాయెల్‌పై గాజా రాకెట్లతో దాడికి తెగబడడంపై ఆ దేశ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహూ ఆగ్రహం వ్యక్తం చేశారు. దాడుల క్రమంలో ఆయన ఓ వీడియోను విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ తాము యుద్ధంలో ఉన్నామని, ఈ వార్‌లో తాము తప్పకుండా విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. హమాస్ రాకెట్లతో దాడికి తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. ఇజ్రాయెల్ పౌరులపై హమాస్ ఆకస్మిక దాడి ప్రారంభించిందని అన్నారు. ఇజ్రాయెల్, గాజాల మధ్య కొన్నాళ్లుగా స్తబ్దుగా ఉన్న వాతావరణం ఒక్కసారిగా భగ్గుమన్నది. ఇజ్రాయెల్‌పైకి కేవలం 20 నిమిషాల సమయంలో శని వారం గాజా 5 వేల రాకెట్లను ప్రయోగించింది. గాజాస్ట్రిప్‌లో ఉన్న పాలస్తీనా మిలిటెంట్లు శనివారం ఉద యాన్నే ఇజ్రాయెల్‌పై రాకెట్ల వర్షం కురిపించారు. జెరుసలెంతోపాటు దేశంలోని పలు కీలక ప్రాంతాల్లో ప్రభుత్వం అత్యంత అప్రమత్తత ప్రకటించింది. రాకెట్ల ప్రయోగంతో చాలాచోట్ల ఆస్తి నష్టం జరిగింది. సరిహద్దు ప్రాంతాల్లోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, బయటకు రావొద్దని సైన్యం హెచ్చరించింది. కొందరు చొరబాటుదారులు ప్యారచూట్ల సహాయంతో ఆ దేశంలో అక్రమంగా ప్రవేశించారు.

**సైనికచర్య మొదలు పెట్టాం..**

ఇజ్రాయెల్‌పై మిలిటరీ ఆపరేషన్ మొదలుపెట్టామని హమాస్ మిలిటరీ వింగ్ హెడ్ మహమ్మద్ డేఫ్ వెల్లడించారు. ఆపరేషన్ ఆల్ అక్సా స్ట్రామ్ మొదలయ్యిందని ఇప్పటివరకు ప్రత్యర్థిపై 5వేలకు పైగా రాకెట్లను ప్రయోగించినట్లు ఆయన ప్రకటించారు. అయితే ఇజ్రాయెల్ సైన్యం ప్రతిదాడులు చేస్తోంది. గాజా స్ట్రిప్‌లోని హమాస్ స్థావరాలపై ఈ దాడులు జరిపింది. ప్రత్యర్థుల రాకెట్లు కూల్చేసేందుకు యాంటీ రాకెట్ డిఫెన్స్ వ్యవస్థను యాక్టివేట్ చేసింది. ఇరుదేశాల మధ్య తీవ్రత ఎక్కువగా ఉండటంతతో ప్రజలు బిక్కుబిక్కు మంటూ కాలం గడుపుతున్నారు. ఇరుదేశాలమధ్య యుద్ధ వాతావరణ నెలకొంది. చాలామంది పాలస్తీనియన్లు ఇప్పటికీ తూర్పు జెరూసెలం, గాజా, వెస్ట్‌బ్యాంక్ ప్రాంతాల్లో నివసిస్తున్నారు. గాజా ప్రాంతం 'హమాస్' పాలనలో ఉంది. ఈ సంస్థ ఎన్నోసార్లు ఇజ్రాయెల్‌తో పోరాడింది. దీంతో హమాస్‌కు ఆయుధాలు చేరకుం డా ఇజ్రాయెల్, ఈజిప్టు దేశాలు గాజా సరిహద్దుల్లో కాపలా కాస్తున్నాయి. అయితే.. ఇజ్రాయెల్ చేపడుతున్న చర్యలు, ఆంక్షలవల్ల తాము కష్టాలపాలవుతున్నామని గాజా, వెస్ట్‌బ్యాంక్ ప్రాంతాల్లో ఉన్న పాలస్తీనీయన్లు ఆరోపిస్తున్నారు. కానీ ఇజ్రాయెల్ ఈ ఆరోపణల్ని తోసిపుచ్చింది. పాలస్తీనియన్లు సృష్టిస్తున్న హింస నుంచి తమను తాము రక్షించుకోవడం కోసమే తాయు ప్రతిఘటిస్తున్నామని తెలిపింది.

**SINGAM KUIL WHITE SATURDAY**
DrawDate on:07/10/23

DAY - SINGAM SERIES Dr No:207
1st Prize Rs.100000/- 629407
2nd Prize Rs.7000/- 50246
3rd Prize Rs.3500/-
09310 18182 21710 33580 33827
45144 48809 59058 68054 68477
4th Prize Rs.200/-
0175 1076 1966 2560 5254 5948 7061
7704 8309 9328
5th Prize Rs.100/-
3569 3841 4098 4298 5212 7803 7940
8876 8908 9707
6th Prize Rs.50/-
0053 1136 2192 3320 6127 7337 8898
0154 1216 2283 3364 6177 7377 9223
0251 1488 2301 3455 6210 7439 9298
0317 1521 2332 3541 6252 7445 9512
0349 1574 2534 3784 6403 7709 9528
0476 1627 2570 3927 6474 8192 9554
0532 1687 2581 4284 6544 8207 9607
0576 1737 2627 4655 6576 8231 9703
0639 1739 2643 5090 6924 8311 9736
0702 1815 2821 5111 6937 8416 9915
0796 1841 2875 5310 6978 8490
0818 2027 2887 5347 7001 8513
0858 2135 3062 5680 7144 8671
0870 2168 3124 5877 7227 8836
1037 2187 3186 6050 7309 8841

DAY - KUIL SERIES Dr No:207
1st Prize Rs.100000/- 874274
2nd Prize Rs.7000/- 36607
3rd Prize Rs.3500/-
13603 17615 31960 42606 47070
47383 52607 58710 76165 96143
4th Prize Rs.200/-
0217 1194 2036 3938 6746 8446 8494
8941 9024 9616
5th Prize Rs.100/-
2171 2386 2748 5162 5699 5799 7846
8567 8755 9723
6th Prize Rs.50/-
0148 1848 4102 5471 6413 7805 9378
0245 1881 4272 5648 6462 8018 9456
0318 1902 4426 5679 6529 8068 9514
0366 1953 4501 5688 6532 8143 9657
0386 2059 4535 5847 6545 8450 9765
0493 2090 4629 5945 6802 8452 9784
0523 2199 4898 5963 6918 8721 9786
0672 2236 4927 6044 6928 8806 9865
0891 2446 5036 6158 6999 8832 9910
0922 3488 5046 6180 7089 8988 9935
1085 3748 5119 6201 7154 9059
1095 3776 5149 6237 7155 9272
1152 3911 5207 6325 7283 9326
1306 3955 5271 6328 7520 9328
1414 4096 5347 6406 7644 9374

**ROSA DEAR DIAMOND SATURDAY**
DrawDate on:07/10/23

DAY - ROSA SERIES Dr No:207
1st Prize Rs.100000/- 112173
2nd Prize Rs.7000/- 31931
3rd Prize Rs.3500/-
29640 35121 39153 43844 47207
50053 68639 72599 85801 91456
4th Prize Rs.200/-
0155 1444 3695 5297 5804 6069 6477
7987 8056 8291
5th Prize Rs.100/-
0834 1603 5751 6537 6573 7353 8183
8397 9036 9316
6th Prize Rs.50/-
0000 1443 3057 5078 7084 8351 9361
0205 1453 3464 5098 7130 8442 9524
0480 1800 3703 5345 7204 8535 9588
0535 1896 3843 5404 7389 8564 9728
0536 1934 3853 5488 7519 8721 9770
0616 2155 3979 5741 7556 8745 9806
0637 2192 4104 5762 7658 8748 9824
0675 2286 4141 6136 7722 8804 9902
0814 2393 4181 6272 7792 8822 9967
0862 2562 4189 6294 7826 8918 9999
0957 2702 4219 6365 7847 9086
1117 2756 4331 6755 7916 9123
1121 2767 4358 6846 7932 9197
1140 2912 4615 6947 8038 9236
1439 3024 4809 7038 8096 9256

DAY - DEAR SERIES Dr No:207
1st Prize Rs.100000/- 247592
2nd Prize Rs.7000/- 87440
3rd Prize Rs.3500/-
03359 04115 04350 14221 22798
26060 32987 45398 47676 51595
4th Prize Rs.200/-
1356 2240 2944 4365 6517 7159 7372
7953 8362 9836
5th Prize Rs.100/-
0502 0815 1530 3343 4585 5057 5399
6960 8166 9811
6th Prize Rs.50/-
0010 1184 2813 4436 5919 7563 9163
0035 1188 2829 4584 5992 7601 9200
0184 1330 2919 4617 6028 7697 9278
0259 1608 2947 4636 6073 7868 9501
0303 1665 2983 4800 6111 7874 9539
0406 1989 3062 4869 6229 7933 9541
0443 2128 3273 4870 6294 8035 9613
0475 2195 3291 5056 6326 8098 9793
0590 2200 3717 5157 6651 8158 9980
0627 2225 3787 5268 6653 8230 9986
0791 2320 3933 5303 6751 8320
0812 2369 4036 5576 6921 8325
0841 2427 4104 5598 7032 8975
0973 2428 4376 5621 7314 9070
0985 2772 4382 5665 7450 9105

**THANGAM VAIRAM SKILL SATURDAY**
DrawDate on:07/10/23

DAY - THANGAM SERIES Dr No:207
1st Prize Rs.100000/- 989219
2nd Prize Rs.7000/- 03151
3rd Prize Rs.3500/-
18390 21609 44849 55685 75062
77148 88329 92070 92251 99123
4th Prize Rs.200/-
0745 0793 1480 4551 6239 6256 8070
8154 9392 9519
5th Prize Rs.100/-
0775 2089 3880 4542 4568 5269 7729
8015 8981 9265
6th Prize Rs.50/-
0135 1897 3264 4420 5969 7499 8531
0141 2084 3271 4607 6206 7515 8742
0226 2249 3298 4612 6248 7541 9200
0394 2420 3341 4721 6338 7646 9301
0522 2446 3343 4763 6408 7707 9381
0683 2470 3544 5454 6568 7844 9396
0879 2518 3732 5473 6863 7880 9697
0914 2572 3762 5557 7011 7921 9892
1311 2889 3826 5695 7066 7927 9931
1340 2899 3875 5769 7092 8055 9971
1404 2904 3995 5796 7144 8104
1519 3122 4013 5810 7193 8147
1534 3138 4054 5844 7274 8238
1722 3142 4219 5945 7378 8401
1832 3174 4266 5968 7489 8488

DAY - VAIRAM SERIES Dr No:66
1st Prize Rs.50000/- 351761
2nd Prize Rs.7000/- 44915
3rd Prize Rs.3500/-
27850 28547 59434 69278 75577
76863 78539 91833 92225 95961
4th Prize Rs.200/-
1304 3937 4026 4046 5199 5932 6084
7461 8126 9697
5th Prize Rs.100/-
0090 1871 2726 5270 5369 6818 6886
6908 7024 9383
6th Prize Rs.50/-
0082 1850 3326 4712 5981 7738 8978
0111 2006 3501 4807 5994 7741 9215
0348 2041 3585 4890 6063 7873 9285
0479 2139 3673 5100 6357 8056 9435
0500 2215 3679 5122 6570 8068 9626
0623 2297 3739 5193 6632 8267 9658
0712 2479 3763 5297 6652 8331 9711
0733 2610 4225 5307 6691 8359 9754
0818 2625 4243 5311 6726 8444 9826
0917 2657 4251 5424 6842 8451 9971
1177 2741 4289 5459 6882 8581
1222 2938 4388 5545 6970 8618
1242 3013 4402 5631 6978 8770
1243 3104 4484 5936 7360 8775
1361 3229 4588 5980 7383 8868

**NALLANERAM MANI SKILL SATURDAY**
DrawDate on:07/10/23

DAY - NALLANERAM SERIES Dr No:207
1st Prize Rs.50000/- 134802
2nd Prize Rs.7000/- 35355
3rd Prize Rs.3500/-
01309 11309 14958 20227 20786
22143 30945 45882 77306 90563
4th Prize Rs.200/-
1173 2300 2973 3319 4188 4400 4420
6781 8597 8612
5th Prize Rs.100/-
0075 1390 2191 4404 6252 6747 7189
7600 7631 9150
6th Prize Rs.50/-
0172 1784 3368 4848 6718 7851 9187
0191 1953 3466 5065 6879 7871 9188
0241 2047 3467 5105 7032 7911 9232
0393 2082 3491 5195 7069 7965 9393
0457 2175 3660 5766 7092 8038 9394
0839 2335 3768 5861 7169 8060 9427
0876 2336 3961 5922 7173 8084 9525
1216 2367 4018 5980 7314 8087 9625
1218 2698 4079 6032 7325 8196 9773
1452 2793 4131 6084 7387 8199 9957
1474 2855 4542 6124 7440 8201
1483 2864 4548 6317 7491 8771
1530 2906 4644 6392 7611 8881
1575 3021 4772 6516 7730 8911
1684 3297 4811 6611 7765 9179

DAY - MANI SERIES Dr No:66
1st Prize Rs.50000/- 984963
2nd Prize Rs.7000/- 50204
3rd Prize Rs.3500/-
27410 38201 40524 62766 64315
68285 70235 78447 82239 98449
4th Prize Rs.200/-
0151 0383 0713 1712 4161 5357 7274
7667 7995 9532
5th Prize Rs.100/-
0317 0822 1153 1230 3402 3893 4409
5688 6956 8181
6th Prize Rs.50/-
0101 0951 2389 3677 5777 7082 8722
0172 1079 2435 3882 5844 7166 8767
0267 1201 2520 3916 5851 7336 8781
0269 1255 2604 3938 6020 7607 8842
0283 1347 2738 4070 6033 7701 8851
0322 1429 2834 4108 6171 7705 9017
0333 1752 2856 4115 6225 7734 9218
0521 1763 2886 4516 6273 7828 9520
0562 1818 2924 4554 6339 7912 9589
0567 1866 3066 4562 6444 7946 9635
0584 1910 3077 4779 6482 8115
0676 1980 3081 5086 6507 8126
0704 2034 3087 5355 6708 8532
0907 2186 3138 5518 6924 8637
0947 2345 3415 5564 7003 8661

**KUMARAN VISHNU WAVE SATURDAY**
DrawDate on:07/10/23

DAY - KUMARAN SERIES Dr No:207
1st Prize Rs.50000/- 726100
2nd Prize Rs.7000/- 47716
3rd Prize Rs.3500/-
02513 07474 14340 18990 25508
41397 45161 54273 63085 81327
4th Prize Rs.200/-
2222 2974 3966 4537 6617 6824 7878
8689 8757 9643
5th Prize Rs.100/-
1818 2486 5861 7727 8397 8582 8790
9351 9424 9901
6th Prize Rs.50/-
0070 1404 3355 4854 6174 7882 9032
0124 1520 3376 4896 6266 7927 9110
0184 1743 3546 4905 6404 7972 9365
0367 1779 3586 5013 6405 7996 9495
0386 1893 3881 5113 6465 8033 9502
0474 2007 3895 5148 6560 8154 9519
0501 2204 4145 5240 6804 8253 9586
0624 2482 4247 5444 6883 8324 9762
0705 2495 4249 5486 7057 8337 9823
0799 2728 4345 5494 7141 8498 9960
0806 2817 4371 5687 7159 8563
0904 3153 4512 5705 7188 8652
0928 3161 4664 5942 7310 8665
1068 3191 4691 5981 7650 8673
1345 3214 4745 6051 7657 8795

DAY - VISHNU SERIES Dr No:207
1st Prize Rs.50000/- 235106
2nd Prize Rs.7000/- 65313
3rd Prize Rs.3500/-
02436 03243 05823 19140 59443
65501 65841 70236 72658 92184
4th Prize Rs.200/-
1559 1632 2970 3011 4370 4963 8667
8742 8985 9816
5th Prize Rs.100/-
1540 2807 3400 4192 4813 6074 6973
8409 9470 9471
6th Prize Rs.50/-
0069 1628 3196 4493 6019 7760 9138
0079 1681 3222 4505 6171 7953 9343
0113 1723 3349 4564 6218 8090 9462
0178 1781 3493 4647 6404 8130 9482
0211 1909 3608 4731 6533 8155 9665
0220 2019 3658 4770 6562 8221 9749
0390 2045 3663 4925 6655 8234 9750
0450 2140 3824 5070 6734 8262 9808
0466 2198 3971 5087 6808 8295 9942
0523 2332 4158 5154 6921 8697 9952
0820 2455 4227 5337 7157 8867
0862 2857 4229 5365 7181 8968
0915 2887 4241 5591 7288 9003
1031 2927 4276 5850 7364 9108
1345 2958 4379 5960 7695 9113

**SWARNALAXMI LION GOLD SATURDAY**
DrawDate on:07/10/23

SWARNALAXMI SERIES Dr No:207
1st Prize Rs.50000/- 241808
2nd Prize Rs.7000/- 63237
3rd Prize Rs.3500/-
17340 28731 39251 41163 52524
63923 74738 85299 96407 96625
4th Prize Rs.200/-
1199 2375 3310 5979 6823 7200 7319
8295 9095 9197
5th Prize Rs.100/-
0304 0593 4093 4518 5782 6573 6726
7040 7069 9946
6th Prize Rs.50/-
0203 2188 3340 4444 5383 7132 8732
0238 2201 3417 4472 5407 7170 8825
0358 2456 3434 4549 5861 7222 8990
0403 2469 3453 4567 5862 7379 8992
0595 2480 3473 4766 5932 7493 9198
0663 2520 3507 4782 6058 7513 9317
0868 2569 3578 4806 6095 7713 9540
1338 2747 3837 4920 6251 7929 9621
1505 2752 3956 4989 6315 7939 9736
1554 3108 3983 5088 6426 7993 9761
1560 3179 4001 5107 6584 8027
1802 3238 4022 5184 6682 8137
1913 3257 4054 5280 6836 8143
1976 3320 4335 5369 6898 8199
2129 3321 4358 5376 7039 8275

DAY - LION SERIES Dr No:66
1st Prize Rs.50000/- 237578
2nd Prize Rs.7000/- 72106
3rd Prize Rs.3500/-
26333 37317 48309 48680 59750
61363 72758 83115 83530 94344
4th Prize Rs.200/-
0790 0846 1024 3093 6127 7124 7693
7813 7940 8125
5th Prize Rs.100/-
0361 0745 0767 1019 1593 4040 8011
8642 9169 9962
6th Prize Rs.50/-
0116 1265 2524 3767 4950 6715 8952
0274 1368 2610 3893 5006 7026 8957
0306 1396 2612 3916 5146 7094 9007
0309 1506 2768 3963 5321 7238 9112
0313 1537 2899 3980 5323 7281 9301
0316 1645 2990 4043 5450 7398 9458
0333 1769 3073 4097 5556 7579 9626
0339 1897 3098 4231 5727 7615 9682
0374 1910 3238 4249 5971 7624 9683
0430 2136 3355 4282 6026 7917 9847
0479 2142 3567 4291 6354 7966
0692 2181 3583 4362 6421 8067
0749 2424 3657 4456 6422 8376
1025 2433 3682 4933 6514 8617
1218 2434 3741 4934 6701 8838

# రేపు 'సుప్రీం'లో విచారణ

≫ రించారని కోర్టు దృష్టిలో పెట్టారు. సీఐడీ తరపు న్యాయవాది ముకుల్ రోహత్గీ వాదనలు వినిపించారు. 2018జులైలో చట్ట సవరణ వచ్చిం దని, 2021లో ఎఫ్ఐఆర్ నమోదైందన్నారు. 2017లోనే కేసు ములాలు ఉన్నందున 17ఏ వర్తించదన్నారు. కేసు విచారణ ముందే జరిగిం దనడానికి ఆధారాలు, పత్రాలు ఏమైనా ఉన్నాయా?అని జస్టిస్ అనిరుద్ధబోస్ ప్రశ్నించారు. దీనిపై రోహత్గీ స్పందిస్తూ 10 శాతం ప్రభుత్వ సంస్థ, 90శాతం ప్రైవేటుసంస్థ పేరుతో రూ.100లకోట్లు దుర్వినియోగం జరిగిందన్నారు. పిటిషనర్ కౌంటర్ కూడా వేయలేదని రోహత్గీ కోర్టుకు తెలిపారు. బెయిల్ కోసం వెళ్ళకుండా చంద్రబాబున్యాయవాదులు క్వాష్ పిటిషన్‌పైనే వాదిస్తున్నారని సీఐడీ న్యాయవాది ముకుల్ రోహత్గీ, అఫిడవిట్ వేసేందుకు సమయం కావాలని కోరారు, దీంతో సుప్రీంకోర్టు ఈ నెల 9కి విచారణ వాయిదావేస్తూ అన్ని పత్రాలు సమర్పించాలని ధర్మాసనం ఆదేశించింది. ఈ క్రమంలో ఈ కేసు 59వ నంబరుగా లిస్టయి ఉంది.

# నీటి వాటాకు గండి కొట్టకండి

≫ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సుప్రీంకోర్టును అభ్యర్థించింది. సుప్రీం కోర్టు 2011 సెప్టెంబరు16 జారీ చేసిన ఉత్తర్వులు ద్వారా కేడబ్ల్యుడీటీ–2లోని సెక్షన్5(2) కింద ఇచ్చిన నివేదికపై స్టే ఇచ్చింది. అన్ని ఎస్ఎస్ఎల్పీలు సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉన్నాయి. ఈ అంశాన్ని 2021 ఆగస్టు 17న, తరువాత 2022 జూన్25న కేంద్ర జల్‌శక్తిశాఖ మంత్రి దృష్టికి తీసుకుని వెళ్ళామన్నారు. ట్రిబ్యునల్ ద్వారా జరిగిన కేటాయింపులకు ఎలాంటి భంగం వాటిల్లకుండా న్యాయబద్ధమైన నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సాగు అవసరాలకు తగిన నీటి లభ్యత లేకపోవడం, కృష్ణానది నీటిని రాష్ట్ర వాటాలకు అనుగుణంగా వినియోగించుకోవాల్సిన అవశ్యతకతను సీఎం జగన్ ప్రధాని రాసిన లేఖలో స్పష్టం చేసారు. ఆయా ట్రిబ్యునల్స్ పరిధిలోని అంశాలు, తమకు న్యాయపరంగా నీటి జలాల పంపిణీ అంశాలను దృష్టిలో ఉంచుకునే తాము జలవివాదాలను పరిష్కరించాలని కోరుతున్నట్లు సీఎం జగన్ ప్రధాని నరేంద్రమోడీకి రాసిన లేఖలో స్పష్టం చేసారు. కృష్ణా నదీ జలాలను రెండు తెలుగు రాష్ట్రా మధ్య పంపిణీ చేయడం కోసం కేంద్ర ప్రభుత్వం బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్‌కు కొత్త విధివిధానాలను ప్రతిపాదించింది. అంతర్ రాష్ట్ర నదీజలాల వివాద పరిష్కార చట్టంలోని సెక్షన్3, 5(1), 12లను అనుసరిం ట్రిబ్యునల్‌కు రెండు విధి విధానాలను ప్రతిపాదించాలని నిర్ణయించినట్లు కేంద్రజలశక్తి శాఖ నోటిఫికేషన్‌ను జారీ చేసింది. కృష్ణా నది జలవివాద పరిష్కార ట్రిబ్యునల్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించిన 811టీఎంసీలు, దానికి అతీతంగా కేటాయించిన అదనపు జలాలు, పోలవరం ప్రాజెక్టు ద్వారా కృష్ణాకు తరలించడానికి వీలుగా గోదావరి ట్రైబ్యునల్ సమైక్య రాష్ట్రానికి చేసిన కేటాయింపుల్లోని వాటాను రెండు రాష్ట్రాల మధ్య పంపిణీ చేసేలా కేంద్రప్రభుత్వం ట్రిబ్యునల్ తాజా విధి విధానాలను ప్రతిపాదించింది. ఈ గెజిట్‌ను నిలిపివేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రజలకు న్యాయం చేయాలని సీఎం జగన్ కేంద్రానికి విజ్ఞప్తి చేసారు.

# గుడ్డి ప్రభుత్వం కళ్లు తెరిపిస్తాం

≫ అధ్యక్షుడు జివి ఆంజనేయులు, విజయవాడ పార్లమెంట్ పార్టీ అధ్యక్షుడు నెట్టెం రఘురామ్, అధికార ప్రతినిధి నీలాయపాలెం విజయ్‌కుమార్, బ్రాహ్మణ సాధికర సమితి కన్వీనర్ బుచ్చి రాంప్రసాద్, విభిన్న ప్రతిభావంతుల విభాగం అధ్యక్షుడు గోనుగుంట్ల కోటేశ్వరరావుతోపాటు పలువురు నేతుల, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు. పార్టీ కార్యాలయంలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద పార్టీ మీడియా కోఆర్డినేటర్ దారపనేని నరేంద్రబాబు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## బంజారాహిల్స్‌లో పబ్ మామూళ్ల వివాదం
# ఇన్‌స్పెక్టర్, ఎస్ఐ, హోంగార్డుపై వేటు
## ఇంఛార్జి ఎస్‌హెచ్ఓగా జాకీర్ నియామకం

**హైదరాబాద్, (ఫిలింనగర్) అక్టోబర్ 7, ప్రభాతవార్త:** నగరంలోని బంజారాహిల్స్‌లో సంచలనం రేపిన స్కై లాంజ్ పబ్ మామూళ్ల వివాదాన్ని ఉన్నతాధికారులు తీవ్రంగా పరిగణించారు. ఈ ఘటనపై ఎసిబి విచారణ చేసిన నేపథ్యంలో ఇన్‌స్పెక్టర్ నరేందర్, ఎస్ఐ నవీన్ రెడ్డి, హోంగార్డు హరిలపై ఉన్నతాధికారులు వేటు వేశారు. వీరిని సస్పెండ్ చేయనప్పటికీ విధుల నుంచి దూరంగా వుంచారు. బంజారాహిల్స్ ఇంఛార్జి ఎస్‌హెచ్‌ఓగా డిఐ జాకీర్‌ను నియమించారు. బంజారాహిల్స్‌లోని స్కై లాంజ్ పబ్ వివాదం సంచలనం రేపడం తెలిసిందే. ఈ పబ్ నిర్వాహకుడిని బెదిరించి ప్రతీనెల లక్షా 50 వేల రూపాయల మామూలు ఇవా ్వలని, అడ్వాన్సు గా మూడు నెలలకు సంబంధించి నాలుగున్నర లక్షల రూపాయలు ఇవ్వాలని ఇన్‌స్పెక్టర్ నరేందర్ తరపున ఎస్ఐ నవీన్ రెడ్డి పబ్ యజమాని నీల రాజేశ్వర్ లక్ష్మణ్ రావుకు బెదిరింపులకు పాల్పడ్డాడు. దీని తరువాత వీరిద్దరి తరపున హోంగార్డు హరిరంగంలో దిగి పబ్ యజమానికి వాట్సాప్ కాల్ చేసి బెదిరించడంతో పాటు తనకు కూడా ప్రతీ నెల పదివేల రూపాయలు కావాలని అతను కోరాడు. దీనిపై పబ్ యజమాని ససేమిరా అనడంతో గత నెల 30వ తేదీన ఎస్ఐ నవీన్ రెడ్డి పబ్ యజమాని నీల రాజేశ్వర్ లక్ష్మణ్ రావుపై అక్రమంగా ఒకేసు నమోదు చేసి, అర్ధరాత్రి వేళ అక్రమంగా స్టేషన్‌లో నిర్బంధించాడు. దీని తరువాత బాధితుడు నేరుగా ఎసిబికి ఫిర్యాదు చేయడంతో దీనిపై ఎసిబి అధికారులు శుక్రవారం రంగంలో దిగి పబ్ యజమానిని డబ్బుల కోసం బెదిరించడంతోపాటు అతనిపై అక్రమ కేసును నమోదు చేసినందుకు ఇన్‌స్పెక్టర్ నరేందర్, ఎస్ఐ నవీన్ రెడ్డి, హోంగార్డు హరిపై కేసు నమోదు చేశారు. అనంతరం బంజారాహిల్స్ పోలీసు స్టేషన్‌లో 20 గంటలపాటు సుధీర్ఘంగా విచారించి నిందితులైన ఇన్‌స్పెక్టర్ నరేందర్, ఎస్ఐ నవీన్ రెడ్డి, హోంగార్డు హరిని ఎసిబి అధికారులు శనివారం నాడు మరోదఫా విచారించి ముగ్గురికి నోటీసులు జారీ చేసి సోమవారం నాడు విచారణకు రావాలని ఆదేశించారు.

## వారం - వర్జ్యం

తేది : 8-10-2023, ఆదివారం
శ్రీశోభకృత్‌నామ సంవత్సరం,
భాద్రపద మాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, బహుళపక్షం
నవమి ఉ.10.13, పుష్యమి రా.2.45,
వ.ఉ.8.52-10.40,
దు.సా.4.15-5.03
శుభసమయం లేదు, హస్త కార్తె
రాహుకాలం సా.4.30-6.00 వరకు

## వార్తాఫలం

**మేషం:** కొత్త వ్యక్తులతో పరిచయం ఏర్పడుతుంది. విదేశీ వస్తువులు ఆకర్షిస్తాయి.

**వృషభం:** గతంలో తీసుకున్న నిర్ణయాలు నేడు అమలు చేస్తారు. మనశ్శాంతిని కలిగి ఉంటారు.

**మిథునం:** వ్యాపారస్తులకు అనుకూలంగా ఉంటుంది. చర్చలు ఫలవంతంగా సాగుతాయి.

**కర్కాటకం:** ముఖ్యమైన వస్తువులు సరియైన సమయంలో కనబడక కలవరపడతారు.

**సింహం:** సహోదర వర్గంతో ఏర్పడిన విభేదాలను సామరస్యంగా పరిష్కరించుకుంటారు.

**కన్య:** బ్యాంక్ లోన్లు మంజూరవుతాయి. గ్రంథపఠనం పట్ల ఆసక్తిని కనబరుస్తారు.

**తుల:** మీపై వ్యతిరేక ప్రచారం చేస్తున్న వారితో ముఖాముఖి చర్చలు సాగిస్తారు.

**వృశ్చికం:** తొందరపాటు మాటలు చోటు చేసుకోకుండా జాగ్రత్త వహించండి.

**ధనుస్సు:** శుభకార్యాలకు సంబంధించిన అంశాలు సానుకూల పడతాయి.

**మకరం:** ఉన్నతాధికారుల మెప్పును పొందుతారు. బిల్స్ క్లైమ్స్ మంజూరవుతాయి.

**కుంభం:** మీకు శ్రేయస్సును చేకూర్చే ఒకానొక శుభవార్తను వింటారు.

**మీనం:** జీవితభాగస్వామి సలహాలను పాటిస్తారు. ఉద్యోగ పరంగా మీ స్థానాన్ని సుస్థిరపరచుకో గలుగుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



# సత్యాన్ని కాపాడాలంటూ గాంధీజీ టోపీలు ధరించి నిరసన

### మాజీ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు

**ఉమ్మడి తూర్పుగోదావరిజిల్లా బ్యూరో,అక్టోబర్ 7, ప్రభాతవార్త:** సత్యాన్ని కాపాడాలని చంద్రబాబు నాయుడుపై ఉన్న అక్రమ కేసులు వెంటనే తొలగించి విడుదల చేయాలని కొత్తపేట నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ బండారు సత్యానం దరావు కోరారు. సత్యం కోసం పోరాడిన గాంధీజీ స్ఫూర్తితో టోపీలను ధరించి జగన్ ప్రభుత్వానికి నిరసన తెలి యజేశారు. గాంధీజీ తెలిపిన అహింస మార్గం లోనే నిరసన తెలియజేస్తున్నామని సత్యానందరావు అన్నారు. గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ రావులపాలెం పార్టీ కార్యాలయం వద్ద 25వ రోజు ఆలమూరు మండల టిడిపి నాయకుల ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలమూరు మండల క్లస్టర్, యూనిట్, బూత్ ఇం చార్జీలు, గ్రామ పార్టీ అధ్యక్షులు, ముఖ్యనాయకులతోపాటు రాష్ట్రకార్యదర్శి కొత్తపేట నియో జక వర్గ పరిశీలకులు వాసిరెడ్డి రాంబాబు పాల్గొన్నారు.

# తెలంగాణ ఎన్నికల్లో బిఆర్ఎస్ గెలుపు తథ్యం

### తెలంగాణ ప్రభుత్వ విప్ వినయభాస్కర్

**తిరుమల,అక్టోబర్ 7ప్రభాతవార్తప్రతినిధి:** తెలంగాణలో త్వరలో జరగనున్న ఎన్నికల్లో మళ్లీ బిఆర్ఎస్‌కు ప్రజలు పట్టం కడతారని, గెలుపు తథ్యమని తెలం గాణ ప్రభుత్వ విప్ వినయభాస్కర్ తెలిపారు. సిఎం కెసిఆర్ అన్ని వర్గాల ప్రజ లకు చేసిన మంచి పనులే గెలిపిస్తాయన్నారు. శనివారం ఉదయం విఐపి బ్రేక్ సమయంలో ఆయన కుటుంబంతో కలిసి తిరుమల ఆలయంలోనికి వెళ్ళారు. తొలుత ధ్వజస్తంభానికి మొక్కారు. అనంతరం రంగనాయకుల మండపంలో వేద పండితులు వేదాశీర్వచనం చేసి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# పవన్ కల్యాణ్‌కు 14 వందల కోట్ల ప్యాకేజీ

### హవాలా ద్వారా ఇతర దేశాలకు

### త్వరలో బయట పెట్టనున్న బిజెపి

### ఎమ్మెల్యే ద్వారంపూడి ఆరోపణ



**ఉమ్మడి తూర్పుగోదావరిజిల్లా బ్యూరో, అక్టోబర్ 7, ప్రభాతవార్త:** జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ప్యాకేజీ ద్వారా పొందిన 1400 కోట్లను హవాల రూపంలో ఇతర దేశా లకు పంపించారని త్వరలో అన్ని బయట పడ తాయని కాకినాడ సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి ఆరోపించారు. శనివారం ఆయన మాజీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబుకు ఆయనకు మధ్య ఇటీవల ఎంఎస్ఎన్ ఆర్టీసి సంబంధించి చోటుచేసుకున్న సంఘటన నేపథ్యంలో పాత్రికేయుల సమా వేశం ఏర్పాటుచేసి ఆయన మాట్లాడారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ 1400 కోట్లు ప్యాకేజీ పొంది ఆనిధులను హవాలా రూపంలో రష్యా, చైనా తదితర దేశాలకు నిధులకు మళ్లించారని ఈ సంఘటనలన్నీ బిజెపి అధిష్టానంకు తెలుసని ఆయన బిజెపి నుంచి బయటకు వస్తే అప్పుడు ఆయన పైన చర్యలు తప్పవని ద్వారంపూడి ఆరోపించారు. పవన్ కేంద్రంలో బిజెపితో కలిసి ప్రయాణం చేయనని ప్రకటిస్తే అన్ని విషయాలు బయటకు వస్తాయని ద్వారంపూడి జోస్యం చెప్పారు.

# మంటల్లో కాలని పురాతన ఆళ్వార్ విగ్రహం



**యానం ,అక్టోబర్ 7, ప్రభాత వార్త:** యానం నియోజకవర్గం యానంలో రెడ్డి రాజులు కాలం నాటి అతిపు రాతన ఆయలం శ్రీ భూసమేత వెంకటేశ్వర స్వామి ఆల యంను పునః నిర్మించేం దుకు ఆలయంను తొలగించే ప్రక్రియలో భాగంగా ఆలయంలో ఉండే మూల విరా ట్టులను ఆలయ ప్రాంగణంలో బాలా లయం నిర్మించి విగ్రహాలను ప్రతిష్టింపజేసి నిత్య పూజలు కొనసాగు తున్నాయి. విగ్రహాలను తీసే క్రమంలో వెంకటేశ్వర స్వామికి పూజలు నిర్వ హించే ఆల్వార్ విగ్రహాన్ని మూలన పెట్టారు. బాలాలయం శుభ్రం చేసే క్రమంలో చెత్త చెదారంతో పాటు విగ్రహం కూడా మంటల్లో కాలింది. ఇది తెలుసుకున్న భక్తులు ఆలయానికి చేరుకుని విగ్రహాన్ని తగలబెట్టిన వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై ఆలయం వద్ద విధులు నిర్వహిస్తున్న వారిని వివరణ అడుగగా ఆలయం వద్ద సరైన భద్రత లేక ఇష్టారాజ్యంగా బయటకు వ్యక్తులు వచ్చి ఆలయంను శుభ్రం చేస్తున్నారన్నారు.

# వైఎస్సార్సీ అరాచకాలకు ప్రజలు గుణపాఠం

### చంద్రబాబు అక్రమ అరెస్టుపై టిడిపి మహిళా నేతల మోకాళ్లపై నిరసన



**తిరుపతి,అక్టోబర్ 7ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో నాలుగునసంవత్సరాలలో వైసిపి ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులు ఏవో ప్రజలకు చెప్పాలని, అప్పులు తెచ్చి బటన్ నొక్కడం కాదని, సామాన్యప్రజలకు ఒరిగిందేమిటని తెలుగుదేశం పార్టీ నేతలు విమర్శించారు. అభివృద్ధి అంటే ఏమో వైసిపి నేతలు చెప్పాలని టిడిపి మహిళా నేతలు డిమాండ్ చేశారు. ప్రతిపక్షాలపై కుట్రలకేసులు పెట్టి ఎదురు దాడులు చేయడంకాదని, రోడ్లు అధ్వాన్నంగా ఉన్నాయని, నిరుద్యోగ యువత ఉపాధి,ఉద్యోగాలు లేక అవస్థలు పడుతున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలపై తిరుగుబాటు తప్ప చేసిన మంచి పనులు చెప్పండని ప్రశ్నించారు. ప్రతిపక్షాలపైనేగాక ఆయా పార్టీల నేతలపై, చివరకు సామాన్యప్రజలను కూడా ముఖ్యమంత్రి జగన్ ,వైసిపి నేతలు వదలకుండా టిడిపికి మద్దతు తెలిపితే కేసులు పెట్టి బెదిరిస్తున్నారని ఆవేదన చెందారు. ఈ ప్రభుత్వం అరాచకాలకు త్వరలోనే అడ్డుకట్టపడుతుందన్నారు. యువతకు ఉపాధి ఉద్యోగావకాశాల కోసం స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణ పేరుతో సంస్థను ఏర్పాటుచేసి, ఉద్యోగాలు కల్పిస్తే ప్రాజెక్టులో అవినీతి జరిగిందని, కోట్లరూపాయలు దారిమళ్ళాయని అక్రమంగా, అన్యాయంగా చంద్రబాబును అరెస్టుచేసి జైలుకు పంపి జగన్ ఆనందపడుతున్నారన్నారు. ఈ ప్రభుత్వంలో తప్పుడు కేసులు పెట్టి అందరినీ బెదిరిస్తున్న అధికారులు కూడా తగిన బాధ పడేరోజు వస్తుందన్నారు. చంద్రబాబు అక్రమ అరెస్టు, తప్పుడు కేసులతో జైల్లో పెట్టడంపై తెలుగుదేశం తిరుపతి జిల్లా నాయకులు మండిపడ్డారు. చంద్రబాబుకు దేవుడిచ్చిన శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులుంటాయని, స్వామివారే కాపాడుతారని వేడుకుంటూ శ్రీవారి పాదాల చెంత ఉదయం కపిలతీర్థం వద్ద ఉన్న పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ మహిళా రాష్ట్ర కార్యదర్శి వి.పుష్పావతి యాదవ్ నేతృత్వంలో పార్టీ నాయకులు ఎం.సుగుణమ్మ, వి.పుష్పావతి యాదవ్, సూరాసుధాకర్‌రెడ్డి, ముఖ్యదేవనారాయణరెడ్డి, శ్రీధర్‌వర్మ, పట్టికుంట చిన్నబాబు, బ్యాంకు శాంతమ్మ, సూర్యకుమారి, చారుహాసిని, నాయుడమ్మ, టిడిపి నేతలు ఆర్‌సి మునిక్రిష్ణ, నారాయణ, కంకణాల రజనీకాంత్‌నాయుడు, సుబ్బరాయుడు, సుబ్బారావు, శ్రీధర్, తిరుమలనాయుడు, సదాశివం, తులసీ రామ్ తదితరులు వేంకటేశ్వరస్వామి చిత్రపటం ఉంచి గోవింద నామాలతో వినూత్నంగా నిరసన తెలిపారు. అనంతరం పేదలకు, భక్తులకు అన్నదానం చేశారు.

# యువగళం వలంటీర్ల రుణం తీర్చుకోలేనిది

### ఎంతో భవిష్యత్ ఉన్న యువకులపై

### అక్రమంగా హత్యాయత్నం కేసులు పెట్టారు

### బెయిల్‌పై విడుదలైన వారిని

### పరావర్శించిన నారా భువనేశ్వరి



**ఉమ్మడి తూర్పుగోదావరిజిల్లా బ్యూరో,అక్టోబర్ 7, ప్రభాతవార్త:** నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర ద్వారా పార్టీకి సేవ చేసేందుకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన వాలంటీర్ల సేవలు మరిచిపోలేనివని నారా భువనేశ్వరి అన్నారు. యువగళంలో లోకేష్‌తో పాటు సాగుతున్నారనే కారణంతోనే వాలం టీర్లపై అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ కోసం జైలుకు వెళ్లిన మీ రుణం తీర్చుకోలేనిదని యువగళం వాలంటీర్లను ఉద్దేశించి నారా భువనేశ్వరి అన్నారు. అనేక సవాళ్లనున ఎదుర్కొని మంగళ వారం పాదయాత్ర ప్రారంభం నుండి లోకేష్‌కు వెన్నంటి ఉంటున్న యువగళం వాలంటీర్లకు భువనేశ్వరి కృతజ్ఞతలు చెప్పారు. భీమవరం నియోజకవర్గం గునుపూడిలో యువగళం పాదయాత్రపై నాటి ఘటనలో 43 మంది వాలంటీర్లపై పోలీసులు అక్రమ కేసులు పెట్టారన్నారు. నెల రోజులుగా జైల్లో ఉన్న వీరు ఈ రోజు బెయిల్‌పై విడుదలయ్యారని తెలిపారు. బెయిల్‌పై బయ టకు వచ్చిన వాలంటీర్లను నారా భువనేశ్వరి కలుసుకున్నారు. వారి యోగ క్షేమాలు అడిగి తెల్సు కున్నారు. చేయని నేరానికి జైలుకు వెళ్లడంపై ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. వాలంటీర్ల కష్టం , త్యాగం తాము ఎప్పుడూ గుర్తు పెట్టుకుంటామని భువనేశ్వరి అన్నారు. వాలంటీర్లతో భువనేశ్వరి మాట్లాడుతూ వాలంటీర్లపై అక్రమ కేసులు మమ్మల్ని ఎంతో భాదించాయని, మీరు జైలు నుండి విడుదల అవుతున్నారని తెలియగానే మిమ్మల్ని చూడాలని చెప్పానని దాడి చేసిన వారిని వదిలిపెట్టి మిమ్మల్ని అకారణంగా జైల్లో పెట్టారన్నారు. పార్టీకి మీరు చేస్తున్న సేవ మర్చిపోలేనిదన్నారు. మీ అరెస్టుతో తలి దండ్రులతో పాటు నేనూ ఎంతో భాదపడ్డానన్నారు. సెప్టెంబర్ 5న భీమవరం నియోజకవర్గం గునుపూడిలో యువగళం పాదయాత్రపై వైసిపీ మూకలు రాళ్ల దాడికి పాల్పడ్డాయన్నారు. దీనిలో యువగళం వలంటర్లకే గాయాలయ్యా యన్నారు. వైసిపి అల్లరి మూకలను అదుపు చేయని పోలీసులు బాధితులైన వాలంటీర్లపైనే 307 సెక్షన్ల కింద కేసులు పెట్టారన్నారు. వాలంటీర్లను సెప్టెం బర్ 6న భీమవరంలో కోర్టులో హాజరు పర్చగా రిమాండ్ విధించిందన్నారు. దీంతో సుమారు నెల రోజుల పాటు రాజమహేంద్రవరం సెంట్రల్ జైల్లో రిమాండ్‌లో ఉన్న వాలంటీర్లు శనివారం బెయిల్‌పై విడుదలయ్యారన్నారు.

# గంటా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో 'కాంతితో క్రాంతి' కార్యక్రమం



**విశాఖపట్నం, అక్టోబర్ 7, ప్రభాతవార్త:** చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా శనివారం మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు కాంతితో క్రాంతి అనే కార్యక్రమం లో భాగంగా కాగడాలు, కొవ్వొత్తులు, సెల్ టార్చర్లతో నిరసన ప్రదర్శన తన నివాసం వద్ద కుటుంబ సభ్యులు, కార్యకర్తలు నాయకులతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు నిరసిస్తూ ఈ కార్యక్రమం చేపట్టడమైనదని అన్నారు. చంద్రబాబునాయుడు త్వరలోనే తిరిగి వస్తారని కడిగిన ముత్యంలా బయటకి వచ్చి తిరిగి ముఖ్యమంత్రి అయి తీరుతారని రాష్ట్రాన్ని సుభిక్షం , సంక్షేమ పథకాలతో పురోగతి బాట పట్టిస్తారని ఈసందర్భంగా తెలిపారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి రావు శాసనసభ్యులు సతీమణి శారద, తనయుడు గంటా రవితేజ విశాఖ ఉత్తర నియోజకవర్గం ఇంచార్జి విజయ్‌బాబు, రాష్ట్ర తెలుగు మహిళ అధికార ప్రతినిధి ఈతలపాక సుజాత, జిల్లా పార్లమెంటరీ పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ కోయిలాడ వెంకటేష్, జిల్లా పార్లమెంటరీ పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ అక్కిరెడ్డి జగదీష్, జిల్లా పార్లమెంటరీ పార్టీ కార్యదర్శి బొడ్డేపలి లలిత, జిల్లా బీసీ సెల్ కార్యదర్శి అనసూరి మధు, జిల్లా పార్లమెంటరీ పార్టీ కలాకారుల విభాగం ప్రెసిడెంట్ జనార్ధన్ పార్లమెంటరీపార్టీ తెలుగు యువత కార్యదర్శి ధనాజీ, నియోజకవర్గం తెలుగు మహిళాఅధ్యక్షురాలు తోట శ్రీదేవి, నియోజకవర్గం బీసీ సెల్ ప్రెసిడెంట్ కోలా రామారావు, మాజీ కార్పొరేటర్ పొమరశెట్టి శ్రీని వాసరావు, సీనియర్ నాయకులు సనపల కీర్తి, 14వ వార్డు ప్రెసిడెంట్ గొంప ధర్మారావు 24వ వార్డు అధ్యక్షురాలు బర్ల పద్మలత, 25వ వార్డు ప్రెసిడెంట్ నమ్మి రవికుమార్, 43వ వార్డు అధ్యక్షులు కన్నం వెంకటరమణారావు, 43వ వార్డు ప్రెసిడెంట్ బొడ్డేటి మోహన్, 47వ వార్డు ప్రెసిడెంట్ వాసు 53వ వార్డు అశోక్ నియోజకవర్గంనాయకులు,కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# సుధీర్‌కుమార్‌కు రాష్ట్రస్థాయి ఔట్‌స్టాండింగ్ ఎంటర్ ప్రెన్యూర్ అవార్డు

**విశాఖపట్నం అక్టోబర్ 7, ప్రభాతవార్త:** జూనియర్ ఛాంబర్ ఇంటర్నేషనల్ రాష్ట్ర స్థాయి ఔట్ స్టాండింగ్ బిజినెస్ ఎంటర్ ప్రెన్యూయర్ 2023 అవార్డు పొందిన పారిశ్రామిక వేత్త టీటీడీ బోర్డు సభ్యులు శిద్ధా సుధీర్‌కుమార్, విశాఖపట్నం కాకతీయ కన్వెన్షన్ హాల్ లో శనివారం జరిగిన ఆంధ్రప్రదేశ్ జె సి ఐ ధ్రువ జోన్ కాన్ 2023 ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో జె సి ఐ ఇండియా ప్రతినిధులు చేతుల మీదుగా శిద్ధా సుధీర్‌కుమార్ కు ఉత్తమ బిజినెస్ ఎంటర్ ప్రెన్యూర్ అవార్డు ను అందజేశారు. ఈ సందర్భంగా జె సి ఐ ప్రతినిధులు మాట్లాడుతూ యువ పారిశ్రామిక వేత్తగా ఉత్తమ విజయాలు సాదించి సేవా రంగాలలో విశేష సేవలు అందించిన, ఎంతో మందికి ఉపాది కల్పించి పారిశ్రామిక రంగలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు పొందిన పారిశ్రామికి వేత్తగా శిద్ధా సుధీర్ కుమార్‌కు ఆంధ్రప్రదేశ్ స్థాయి ఔట్ స్టాండింగ్ బిజినెస్ ఎంటర్ ప్రెన్యూర్ అవార్డు అందజేయడం సంతోషంగా ఉందని తెలి పారు.అనంతరం శిద్ధా సుధీర్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి ప్రతిష్టాత్మక జూనియర్ చాంబర్ ఇంటర్నేషనల్ ఇండియా ధ్రువ 2023 రాష్ట్ర స్థాయి ఔట్ స్టాండింగ్ బిజినెస్ ఎంటర్ ప్రెన్యూర్ పురస్కారాన్ని అందుకోవడం ఆనందంగా ఉందని అన్నారు జె సి ఐ అమలు చేసే సామాజిక సేవా కార్యక్రమాలకు చేయూతను అందించేందుకు తప్పక కృషి చేస్తానని టీటీడీ బోర్డు సభ్యులు శిద్ధా సుధీర్ కుమార్ తెలిపారు. అనంతరం జె సి ఐ ప్రతినిధులు శిద్ధా సుదీ ర్‌కుమార్‌ను శాలువాతో సత్కరించిమెమోంటో అందజేశారు. ఈ కార్యక్రమంలో జూనియర్ ఛాంబర్ ఇంటర్నేషనల్ ఒంగోలు పాస్ట్ నేషనల్ ప్రెసిడెంట నైనాల రామకృష్ణ ముఖ్య అతిధులుగా ఆంధ్ర ప్రదేశ్ ఎలికో లిమిటెడ్ చైర్మన్ రమేష్, దాట్ల , జి సి ఐ జాతీయ ప్రెసిడెంట్ కె వి రత్నం, జెసిఐ జాతీయ వైస్ ప్రెసిడెంట్ జితేంద్ర మాన్ జెసిఐ నామి నేషన్ కమిటీ చైర్మన్ వి కేశవరావు పాస్ట్ జోన్ ప్రెసిడెంట్ అనిరుద్ శిష్లా జోన్ 4 ప్రెసిడెంట్ జిఎస్ఎన్ వర్మ , జెసిఐ ప్రతినిధులు ఎన్ రామకృష్ణ, జి ఎల్ మనోహార్ జిఎల్ ఎన్ అప్పాజీ, బొడా కిరణ్, కెవిరావు, డా మురళి మోహన్‌రావు, రంజిత్ పూసర్ల ఎన్ హర్షవర్ధన్ రెడ్డి, కె సత్యనారాయణ, మల్లీశ్వరరావు, శేఖర్‌బాబు, రఘురాంపత్రి వెంకటనారాయణ,సతీస్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.





# ముగిసిన జగన్ ఢిల్లీ పర్యటన

**విజయవాడ,అక్టోబరు7,ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఢిల్లీ పర్యటనముగిసింది.శనివారం మధ్యాహ్నానికి ఆయన ఢిల్లీ నుంచి విజయ వాడ(గన్న వరం) విమానాశ్రయానికి చేరుకున్నారు.అక్కడనుంచి రోడ్డు మార్గంలో తాడేపల్లిలోని తన నివాసగృహానికి చేరు కున్నారు.ఈ నెల 5వ తేదీ గురువారం ఆయన ఢిల్లీ వెళ్ళారు.తన పర్యటనలో భాగంగా ఆయన తొలిరోజున ఆర్ధికమంత్రి నిర్మలా సీతా రామన్‌ను కలుసుకున్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి రావాల్సిన రీఎంబర్‌మెంట్ ఫండ్స్‌తో సహావివిధ సంక్షేమాభివృద్ధి పథకాలకు నిధులు కేటా యించాలని ముఖ్యమంత్రి ఆమెను కోరారు.కేంద్ర విద్యుతుశాఖ మంత్రి ఆర్కేసింగ్ తోను ఆయన బేటీ అయ్యారు.తెలంగాణ నుంచి రావాల్సిన విద్యుత్తు బకాయిల గురించి ఆయనకు వివరించారు. శుక్రవారం హోంశాఖ ఆధ్వ ర్యంలో జరిగిన వామ పక్ష తీవ్రవాద ప్రభావిత రాష్ట్రాల సమావేశంలో సీఎం జగన్ పాల్గొన్నారు.రాత్రి కేంద్రమంత్రి అమిత్‌షాతోఆయన బేటీ అయ్యారు.రాష్ట్రానికి రావాల్సిన నిధులు, తాజా రాజకీయ పరిస్దితులు,ఇతరంశాలపై వారిద్దరి మధ్య చర్చ జరిగినట్లు సమా చారం.తన మజిలీ కార్యాలయాన్ని ఇకపై తరచు విశాఖలోను నిర్వహిస్తానని, పాలన వ్యవహారాలను విజయవాడ కేంద్రంగానే నిర్వహిస్తామని సీఎం జగన్ కేంద్ర మంత్రి అమిత్‌షాకు తెలిపినట్లుసమాచారం.శనివారం ఉదయం10గంటల ప్రాం తంలో ఆయన ఢిల్లీనుంచి ప్రత్యేకవిమానంలో బయలుదేరి రాష్ట్రానికి చేరుకున్నారు.

# రైల్వే మెకానికల్ అధికారుల పదోన్నతులు, స్థాన చలనం

**గుంతకల్లు రైల్వే, అక్టోబర్ 7 ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే యాంత్రిక విభాగంలో పని చేస్తున్న పలువురు ఇండియన్ రైల్వే సర్వీస్ ఆఫ్ మెకానికల్ ఇంజినీరింగ్ విభాగం సీనియర్ స్కేల్ హోదాలో పని చేస్తున్న అధికారులను జేఏ గ్రేడ్ హోదాలో పదోన్నతులు కల్పించి స్థాన చలనం చేస్తూ సంబంధిత ఉన్నతాధికారులు శుక్ర వారం ఉత్తర్వులు జారీ చేశారు.

# నేటి నుంచి తెలుగు రాష్ట్రాల మీదుగా మరికొన్ని ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, అక్టోబర్ 7 ప్రభాతవార్త:** రానున్న పండుగల సీజన్‌లో ప్రయా ణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని రైల్వే శాఖ పలు వారాంతపు ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి.

**బరౌనీ-యశ్వంతపూర్-బరౌనీ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైళ్లు :** బరౌనీ నుంచి యశ్వం తపూర్ వెళ్లే నెంబర్ 05215 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 07 నుంచి డిసెంబర్ 09 వరకు ప్రతి శుక్రవారం మధ్యాహ్నం 1:20 గంటలకు బరౌనీ నుంచి బయల్దేరి యశ్వంతపూర్‌కు ప్రతి సోమవారంరాత్రి 07:00 గంటలకు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో యశ్వంతపూర్ నుంచి బరౌనీకి బయల్దేరే నెం.05216 బప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 10 నుంచి డిసెంబర్ 12 వరకు యశ్వంతపూర్ నుంచి ప్రతి మంగళవారం ఉదయం 7:30 గంటలకు బయల్దేరి బరౌనీకు ప్రతి గురువారం మధ్యాహ్నం 2:00 గంటలకు చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గమధ్యంలో సమస్తీపూర్, ముజఫర్ పూర్, హాజీపూర్, పాటలీపుత్ర అరా, బక్సర్, మొగల్ సరాయ్, అలహాబాద్, మణిక్‌పూర్, సత్నా, కత్ని, జాబల్పూర్, నర్సింగపూర్, పిపారియా, ఇటార్సీ, నాగ్‌పూర్, బల్హార్షా, సిర్పూర్ కాగజ్ నగర్, రామగుండం, ఖాజీపేట, జనగాం, కాచిగూడ, పాద్ నగర్, జడ్చర్ల, మహబూబ్ నగర్, గద్వాల, కర్నూలు, సిటీ, డోన్, గుత్తి, అనంతపురం, ధర్మవరం రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి.

**ముజఫర్ పూర్-యశ్వంతపూర్-ముజఫర్ పూర్ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైళ్లు :** ముజఫర్ పూర్ నుంచి యశ్వంతపూర్ వెళ్లే నెంబర్ 05271 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ ప్రతి శుక్రవారం మధ్యాహ్నం 3:30 గంటలకు ముజఫర్ పూర్ నుంచి బయల్దేరి యశ్వంతపూర్‌కు ఆదివారం రాత్రి 7:00 చేరుకుంటుంది. ఈ రైలు ఈ మార్గంలో డిసెంబర్ 08 వరకు తిరుగుతుంది. తిరుగు ప్రయాణంలో యశ్వంతపూర్ నుంచి ముజఫర్ పూర్ వెళ్లే నెంబర్05272 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఈనెల 09 నుంచి డిసెంబర్ 11వరకు ప్రతి సోమవారం ఉదయం 7:30 గంటలకు యశ్వం తపూర్ నుంచి బయల్దేరి,బుధవారం ఉదయం 10:30 గంటలకు ముజఫర్ పూర్‌కు చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గ మధ్యంలో హాజీపూర్, పాటలీపుత్ర అరా, బక్సర్, మొగల్ సరాయ్,అలహాబాద్-మాణిక్‌పూర్, సత్నా,కత్ని, జాబల్పూర్, నర్సింగ పూర్,పిపారియా,ఇటార్సి,నాగ్‌పూర్, బల్హార్షా, సిర్పూర్ కాగజ్‌నగర్ రామగుండం, ఖాజీపేట, జనగాం,కాచిగూడ, షాద్‌నగర్, జడ్చర్ల, మహబూబ్‌నగర్, గద్వాల, కర్నూలుసిటీ, డోన్, గుత్తి, అనంతపురం, ధర్మవరం రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి.



# రేపు అయోధ్యకాండ అఖండపారాయణం

**తిరుమల,అక్టోబర్ 7ప్రభాతవార్తప్రతినిధి:** లోకకల్యాణం కాంక్షిస్తూ శ్రీవేంకటేశ్వర స్వామిని ప్రార్థిస్తూ తిరుమలలోని నాదనీరాజ వేదికపై సోమవారం 9వతేదీ ఉదయం 4వ విడత అయోధ్యకాండ అఖండపారాయణం నిర్వహిస్తున్నారు. రేపు ఉదయం 7గంటల నుండి 9గంటల వరకు జరగనున్న ఈ కార్యక్రమం ఎస్వీబిసిలో ప్రత్యక్షప్రసారమవుతుంది. అయోధ్యకాండలోని 12,13 సర్గలలోని 142శ్లోకాలు యోగవాశిష్టం, ధన్వంతరి మహామంత్రంలోని 25 శ్లోకాలు కలిపి 167శ్లోకాలను పారాయణం చేయనున్నారు. వేదవిద్యాపీఠం, ఎస్వి వేదవిశ్వవిద్యాలయం, టిటిడి వేదపండితులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారు. శ్రీవారి భక్తులు ఈ పారా యణంలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని టిటిడి కోరింది.

# నవరాత్రి బ్రహ్మోత్సవాలకు విభిన్న కళారూపాలు

### కళాకారులకు సౌకర్యాలపై దృష్టి



**తిరుమల,అక్టోబర్ 7ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామికి ఈనెల 15వతేదీ నుండి ప్రారంభంకానున్న నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో అటు స్వామివారికి ఇటు భక్తులకు కనువిందుచేసేలా విభిన్నకళారూపాలు ప్రదర్శన ఇవ్వనున్నారని టిటిడి జెఇఒ సదాభార్గవి తెలిపారు. 15వతేదీ నుంచి 23వరకు జరగనున్న నవరాత్రి బ్రహ్మోత్సవాల వాహనసేవల్లో ప్రదర్శనలిచ్చేందుకు వివిధ రాష్ట్రాల నుండి విభిన్న కళారూపాలను ప్రదర్శించేందుకు ఏర్పాట్లు చేపట్టాలని జెఇఒ అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం టిటిడి పరిపాలన భవనంలో సమావేశమందిరంలో టిటిడి సిఎఒ శేశశైలేంద్ర, ఎస్వీబిసి సిఇఒ షణ్ముఖకుమార్, ధార్మికప్రాజెక్టుల ప్రోగ్రామ్‌అధికారి రాజగోపాల్, హెచ్‌డిపిపి కార్యదర్శి శ్రీనివాసులు, దాససాహిత్యప్రాజెక్టు ప్రత్యేక అధికారి ఆనందతీర్థాచార్యులు,రవాణా జిఎం శేషారెడ్డితో కలసి ఆమె సమీక్షించారు. సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో కళాప్ర దర్శనలకు మంచి స్పందన లభించిందని,నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో మరింతగా భక్తులను ఆకట్టుకునేలా కళారూపాలప్రదర్శనాలు ఏర్పాటుచేయాలన్నారు. రోజు వారీగా ఏయే ప్రాంతంనుంచి కళాబృందాలు వస్తున్నాయి,ఎలాంటి ప్రదర్శ నలిస్తారని చర్చిం చారు.దక్షిణాదిరాష్ట్రాలతోబాటు ఒడిశా, మధ్యప్రదేశ్, పంజాబ్, గుజరాత్, జమ్మూ కాశ్మీర్,మణిపూర్ రాష్ట్రాల నుండి కళాబృందాలు వస్తున్నట్లు జెఇఒ తెలిపారు.

# శివయ్య సన్నిధిలో శనీశ్వరునికి షోడశాభిషేకాలు

### శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్తుల సందడి

**శ్రీకాళహస్తి, అక్టోబర్ 7 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరా లయం శనివారం భక్తులతో కిటకిట లాడింది. ఉదయం నుంచి ఆలయంలో ఎటు చూసినా భక్తుల శివనామస్మరణ తో పునీతమైంది. శనివారం శనీశ్వరుని ఆలయం వద్ద భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు. కాగా ఆలయంలో అభయ వెంకటేశ్వరస్వామి నిలువెత్తు విగ్రహం వెలసింది. ఇక్కడ స్వామికి ప్రత్యేక ఆలంకారాలు భక్తుల్ని ఇట్టే ఆకట్టు కుంటున్నాయి. సాధారణంగా వెంకటేశ్వరస్వామి హస్తం కిందకు చూపుతుంటుంది. కానీ శ్రీకాళహస్తీశ్వరాయంలో వెలసిన వెంకటేశ్వరస్వామి విగ్రహం అభయమిస్తున్నట్లు ఉంటుంది. దీని ప్రాశస్త్యంను బాగా ప్రచారం చేస్తున్నారు. వేదపండితులు,అర్చకులు స్వామి సన్నిధిలో వేద మంత్రాలను పఠిస్తూ షోడసాభిషేకాలు జరిపారు. ఇక రాహుకేతుదోష నివారణ పూజలు కూడా రికార్డు స్థాయిలో జరిగాయి. ముఖ్యంగా రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకుంటున్న వారి సంఖ్య గణనీయంగా పెరిగింది. శనివారం ఓ వైపు సామాన్యభక్తుల తాకిడి మరోవైపు అతిధులతో కళ కళ లాడింది.రాహుకేతుదోష నివారణ పూజలుసుమారు 5వేలు జరిగాయి. ఇక అభిషేకాలు విశేష సంఖ్యలో జరిగాయి.వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఆలయంలోనే తిష్టవేసి పర్యవేక్షించారు.



శ్రీకాళహస్తీశ్వరాలయంలో శనీశ్వరస్వామికి విశేషాలంకరణ దృశ్యం

**శివానందైక నిలయం జనంతో కిట కిట:** దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శివానందైక నిలయం శనివా రం భక్తులతో కిటకిటలాడింది. దక్షిణ కైలాసంలో వెలసిన వాయులింగేశ్వరుడు భక్తులు తమ ఇష్టదైవం ముక్కంటీ శునికి దర్శించుకొని శుభాలు పొందాలని పరుగులు తీశా రు. ఓ వైపు సామాన్యభక్తుల తాకిడి మరో వైపు అతిధుల తాకిడితో ఆలయం కిట కిట లాడింది. అడుగు తీసి అడుగు వేయలేని స్థితి చోటు చేసుకుంది. అయితే వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా ఆలయ ఇఒ వికె సాగర్‌బాబు ఆదేశాలతో వారి సిబ్బంది పరుగులు తీసా రు.మరో వైపు ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు క్యూలైన్లను పర్యవేక్షిం చారు. తిరుమలేశుని దర్శనానికి వచ్చిన భక్తులకు దర్శ నం ఆలస్యం అవు తుండటంతో సమీపంలోని ఆలయాల దర్శనానికి రద్దీ ఏర్పడింది. ఒక్కసారిగా జనం తండో పతండాలుగాకదలి వచ్చారు.రెండురోజులుగా శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్తుల రద్దీ అధికమైంది. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఎలాంటి ఇబ్బందిలేకుండా సిబ్బంది ఆలయడెప్యూటీ ఇఒ వెంకట సుబ్బయ్య,ఎఇఒ ఏకే ధనపాల్, సతీష్ మాలిక్, లోకేష్‌రెడ్డి,టెంపుల్ ఇన్స్పెక్టర్లు సుదర్శనం, సుబ్రమణ్యం, సూప రింటెండెంట్ నాగభూషణం యాదవ్ వారి సహ చరులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన శనీశ్వరునికి విశేషంగా షోఢశాభిషేకాలు నిర్వహించారు. దక్షిణభారత దేశంలో ఎక్కడా లేని విధంగా వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసినదివ్యక్షేత్రంలో శనీశ్వరుడు విగ్రహ రూపంలో వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్నారు. ఈ నేపధ్యంలో శనీశ్వరునికి షోఢషాభిషేకాలు అందించారు.అభిషేకాలు సుమారు 90 మమాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు 30జరిగాయి.రాహుకేతుదోష నివారణ పూజలు 3581లు జరిగినట్లు దేవస్థానం అధికారులు ప్రకటించారు.ఈ ఆలయం వద్ద భక్తుల తాకిడి అధికంగా కనబడింది. అయితే దళారుల అట కట్టించుటకు అధికారులుసిసి కెమెరాలను పరిగణలోకి తతీసుకున్నారు.

ఈ నెలాఖరుతో ఖరీఫ్ (వానాకాలం) సీజన్ ముగుస్తోంది. నవంబరు ఒకటో తేదీ నుండి రబీ (యాసంగి) సీజన్ ప్రారంభమై మార్చి లేదా ఏప్రిల్ వరకూ కొనసాగనుంది. తెలుగు రాష్ట్రాలతో పాటు, దేశ వ్యాప్తంగా ఈ ఏడాది నైరుతి రుతుపవనాలు ఆలస్యంగా వచ్చాయి. దీంతో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ఖరీఫ్‌లో సాగు ప్రధానంగా వర్షాధారంగా పండించే పంటల సాగు ఆలస్యమైంది. కొన్ని చోట్లఅదునులో ఏ పంటలూ విత్తుకోలేకపోయారు. మరోపక్క అప్పుడప్పుడూ కురిసిన కుండపోత వర్షాలతో పలు పంటలు వరద ముంపు, ఇసుక మేటలకుగురై రైతులు నష్టాలపాలయ్యారు. ఈవిధంగా ఖరీఫ్‌లో వర్షాభావం, అప్పుడప్పుడూ కురిసిన భారీవర్షాలతో పంట నష్టాలను చవిచూసిన అన్నదాతలు రబీ సీజన్‌పైనే ఆశలు పెట్టుకున్నారు. ఖరీఫ్‌లో వేసిన పంటలు ప్రస్తుతం చివరి దశకు చేరుకోవడం, అలాగే ఏ పంటా వేయకుండా ఖాళీగా ఉన్న ప్రాంతాలతో పాటు, రబీ సీజనులో నీటి వసతి ఉంటే రబీ పంటలుగా పప్పు దినుసులు, నూనె గింజల పంటలను విత్తుకుంటే మంచిది. ప్రధానంగా తెలుగు రాష్ట్రాల్లో అపరాల సాగువిస్తీర్ణం గణనీయంగా పెరుగుతోంది. గత కొంత కాలంగా ఆకర్షణీయంగా ఉన్న మార్కెట్‌ధరలు, సంప్రదాయ పంటలకన్నా స్వల్పకాలంలో అందివచ్చే పంటలే మేలని వ్యవసాయ నిపుణులు సైతం సూచిస్తుండటంతో రైతులు రబీలో వీటి సాగుకు మొగ్గు చూపుతున్నారు. రబీ పంటల సాగులో అకాల వర్షాలు రావడం వంటి పరిణామాలు సంభవించి పంటలు దెబ్బతినడం సర్వసాధారణంగా జరుగుతోంది. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రంలో వచ్చేయాసంగి పంటలసాగును ముందుకు జరిపేందుకు కేసీఆర్ సర్కార్ నిర్ణయించింది. తద్వారా అకాల వర్షాల కారణంగా యాసంగి పంటలకు నష్టం వాటిల్లకుండా రైతులకు మేలుచేకూర్చవచ్చని భావిస్తోంది. మొత్తానికి రబీపంటలకు సరియైన వర్షపాతం, నిరంతరం విద్యుత్ ఉండటం, అకాల వర్షాలు లేకపోతే రైతులకు ఈ సీజన్ మేలు చేస్తుందనడంలో ఎంటువంటి సందేహం లేదు.

# రబీ పైనే అన్నదాతల ఆశలు

**సిహెచ్ వి వి రఘుబాబు**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలతోపాటు, దేశవ్యాప్తంగా రబీ సీజను ప్రారంభం కాబోతోంది. దేశ వ్యాప్తంగా నెల కొన్న వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో ఖరీఫ్ సాగుకు దూరంగా ఉన్న రైతులు ముందస్తు రబీకి సిద్ధమవుతున్నారు. దీంతో రబీసాగు పనులకు రైతులు సమాయత్తమవుతున్నారు. ఖరీఫ్‌లో సాగు చేసిన పంటలు చేతికి వచ్చిన తరువాత రైతులు తమ భూములను దుక్కుకొని రబీ సీజనుకు సిద్ధమవనున్నారు. తెలుగు రాష్ట్రాల్లో ప్రస్తుతం మెట్ట భూముల్లో రైతులు వేరుశనగ, తెల్ల కుసుమ, కంది, మొక్కజొన్న, శనగ తదితర పంటలను సాగు చేస్తున్నారు. వరి పంట చేతికి వచ్చిన తరువాత రబీ పనులు ప్రారంభమవుతాయి. ఇందుకు అవసరమైన ఏర్పాట్లలో కేంద్ర, రాష్ట్ర వ్యవసాయ శాఖ అధికారులు నిమగ్నమయ్యారు. తెలంగాణలో రానున్న యాసంగి (రబీ) సీజనులో రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 75 నుండి 80 లక్షల ఎకరాల వరకూ వివిధ పంటలు సాగవుతాయని అంచనా. గత ఏడాది యాసంగి సీజనులో 74 లక్షల ఎకరాల్లో సాగు కాగా, ఈసారి దీనికి అదనంగా 1 లక్ష నుండి 6 లక్షల ఎకరాల వరకూ సాగు పెరిగే అవకాశాలు ఉన్నాయి. దీనికి తగినట్లుగా రైతుకు అందుబాటులో ఎరువులు, విత్తనాలు ఉంచేలా చర్యలు చేపట్టారు. ఎరువుల విషయానికి వస్తే యాసంగి పంటల సాగు కోసం అన్ని రకాల ఎరువులు కలిపి 18.64 లక్షల టన్నుల వరకూ అవసరం అవుతాయి. ఇందులో ప్రధానంగా 9.8లక్షల టన్నుల యూరియా తప్పనిసరిగా వినియోగిస్తారని కేంద్రానికి సమర్పించిన నివేదికలో రాష్ట్ర సర్కార్ స్పష్టం చేయడంతో 9.2 లక్షల టన్నులను కేటాయించింది. ఇక ఆంధ్రప్రదేశ్ వచ్చే రబీ సీజనులో రాష్ట్ర వ్యాప్తంగా 57.50 లక్షల ఎకరాల్లో వివిధ పంటలు సాగు చేయాలని వ్యవసాయ శాఖ లక్ష్యంగా పెట్టుకుంది. ప్రధానంగా 20.5 లక్షల ఎకరాల్లో వరి, 10.92 లక్షల ఎకరాల్లో శనగ, 8.25 లక్షల ఎకరాల్లో మినుము, 5.37 లక్షల ఎకరాల్లో మొక్కజొన్న, 2.57లక్షల ఎకరాల్లో జొన్నలు సాగవుతాయని లెక్కకట్టింది. ఆ మేరకు విత్తనాల పంపిణీకి అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. రబీ సీజనుకు 3.98 లక్షల క్వింటాళ్ల విత్తనాలు అందుబాటుకు ప్రత్యమ్నాయ పంటల ప్రణాళిక కింద 80శాతం సబ్సిడీపై విత్తనాలు సరఫరా చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు రబీ కోసం సిద్ధమవుతున్న రైతులకు అవసరమైన విత్తనాల సరఫరాపై దృష్టిసారించింది. ఇంటిగ్రేటెడ్ అగ్రిటెస్టింగ్ ల్యాబ్స్ ద్వారా సర్టిపై చేసిన నాణ్యమైన విత్తనాలను పంపిణీచేసేందుకు ఏర్పాట్లు చేస్తోంది. ఈ నేపథ్యంలోనే ఈ నెల15వ తేదీ నుండి శనగవిత్తనాలు సరఫరా చేస్తుండగా, ఈనెల నుండి మిగిలిన విత్తనాలను పంపిణీ చేస్తున్నారు. కాగా అకాల వర్షాలతో భారీ విస్తీర్ణంలో



కలిగిన పంట నష్టంతో తెలంగాణలో యాసంగి సాగు ముందే ప్రారంభించాలన్న చర్చ సాగుతోంది. ప్రతీ ఏటా యాసంగి సీజనులో అకాల వర్షాలు పంటలను దెబ్బతిస్తున్నాయి. ఈ నేపథ్యంలో గత యాసంగి సీజనులో మార్చి తదితర నెలలో కురిసిన అకాల వర్షాలతో రాష్ట్రవ్యాప్తంగా 15 లక్షల ఎకరాల్లో చేతికి అందివచ్చిన పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఇందులో 3 లక్షల ఎకరాల్లో మక్కలు, మామిడి, ఉద్యానవన పంటలకు నష్టం వాటిల్లింది. ఈ అకాల వర్షాలకు వరి సాగు చేసిన రైతులే ఎక్కువగా నష్టపోయారు. వడగళ్లతో పొలంలోనే కంకి నుండి ధాన్యం గింజలు రాలిపోవడం, ధాన్యం ఆరబోసిన సమయంలో వర్షాలతో తడవడం, కొట్టుకుపోవడం వల్ల నష్టం సంభవించింది. మొత్తంగా అకాల వర్షాల కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా యాసంగి పంట దాదాపు 8,700 కోట్ల రూపాయల వరకూ రైతులు నష్టపోవాల్సి వచ్చింది. మరోపక్క నిజామాబాద్ లాంటి కొన్ని ప్రాంతాలు మినహా తెలంగాణలో వానాకాలం (ఖరీఫ్) సీజన్‌లో కొన్ని జిల్లాల్లో వివిధ కారణాలతో జూన్ రెండో వారం మొదలు సెప్టెంబరు మొదటి వారం వరకూ వరినాట్లు వేస్తున్నారు. నారు, వరి నాట్ల సమయంలో వర్షాలు, సాగు నీరు ఆలస్యం కావడం లేదా ఎక్కువ వర్షాలు కురిసి సాగుకు భూమి సిద్ధం కాకపోవడంతో ఆలస్యంగా వేసిన పంట డిసెంబరు, జనవరి నెలల్లో చేతికి వస్తోంది. ఆ తర్వాత యాసంగి సాగు కోసం ఫిబ్రవరిలో నాట్లు వేస్తుండటంతో పంటకాలం మే, జూన్ వరకూ పోతోంది. ఇది అకాలవర్షాలు, వడగళ్లు పడే అవకాశాలు ఎక్కువగా ఉండే కాలం. దీనికి తగినట్లుగా వానాకాలం పంట చేతికి వచ్చాక భూమి ఆరక ముందే యాసంగి పంటలు వేస్తే దిగుబడి సరిగా వచ్చే అవకాశాలు తక్కువగా ఉంటాయి. గతంలో పంజాబ్ రైతులు ఇలాంటి సమస్యను ఎదుర్కొన్నారు. అందుకే రైతులు కొంత కాలం ఖరీఫ్, రబీ సాగుకు కొంత కాలం భూమికి విరామం ఇస్తుంటారు. అయితే తెలంగాణలో సాగు సమయం మించిపోతుండటంతో వానాకాలం, యాసంగి సాగుకు పెద్దగా విరామం ఇవ్వడంలేదు. దీంతో పాటు, దాదాపు ప్రతీఏటా యాసంగి సీజనులో పడుతున్న అకాల వర్షాలు, వడగళ్ల వానల నుండి పంట రక్షణకు రాష్ట్ర ప్రభుత్వం నడుంకట్టింది. దీనికి తగినట్లుగా యాసంగి బియ్యం సేకరణలో ప్రతీఏటా తెలంగాణ, కేంద్ర ప్రభుత్వానికి మధ్య బాయిల్డ్ రైస్ విషయంలో వివాదాలు తెలెత్తుతున్నాయి. ముడి బియ్యం మాత్రమే కొంటామని కేంద్రం స్పష్టం చేస్తోంది. తెలంగాణలో అధిక ఉష్ణోగ్రతల సమయంలో ముఖ్యంగా ఏప్రిల్, మే నెలల్లో కోతకు వచ్చే యాసంగి వరి ధాన్యం మిల్లింగ్ చేస్తే నూక శాతం ఎక్కువగా వస్తుంది. భారత ఆహార సంస్థ నిబంధనల మేరకు తక్కువ నూకలు వచ్చేందుకే బాయిల్డ్ రైస్‌గా మారుస్తున్నామన్నది తెలంగాణ వాదన. అయితే మార్చి నెలాఖరురు లోపే యాసంగి ధాన్యం చేతికి వస్తే నూక శాతం సమస్యకు కూడా పరిష్కారం లభిస్తుందని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన. అకాల వర్షాల బారిన పడకుండా మార్చి నెలాఖరు లోపుపంటలు చేతికి వచ్చేలా యాసంగి సీజను ఒక నెల ముందుకు జరుపుకోవాలని ఇప్పటికే ప్రభుత్వం ప్రకటించింది. ఇందుకు అనుగుణంగా తెలంగాణలోని నిజామాబాద్, కామారెడ్డి, బోధన్, సూర్యాపేట్, ఆదిలాబాద్ తదితర ప్రాంతాల్లో రైతులు దీన్ని అనుసరిస్తున్నారు. అయితే యాసంగి సాగుముందస్తుగా చేపట్టినట్లయితే రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి పంటలు చేతికివస్తే కొనుగోళ్ల విషయంలో ఎదురయ్యే సమస్యలను కూడా ముందస్తు ప్రణాళికతో అధిగమించాల్సి ఉంటుంది. పంటకోతకు సరిపడా హార్వెస్టర్లు, గన్నీబ్యాగ్‌లు, ధాన్యాన్ని తరలించేందుకు లారీల కొరత, గోదాములను సిద్ధం చేయడంపై రాష్ట్ర ప్రభుత్వం ముందు గానే సిద్ధం చేసుకోవాల్సి ఉండటం తప్పనిసరి అవుతుంది. మే చివరి వారంలో వానాకాలం సాగును చేపడితే అక్టోబరు 15వ తేదీ చివరిలోగా పంట చేతికి వస్తుంది. ఆ తర్వాత లభించే గ్యాప్‌తో నవంబరు 15వ తేదీలోగా భూమి సిద్ధం చేసుకుని యాసంగి సాగుకు వెళ్లవచ్చు? ఇలా చేయడం వల్ల అకాల వర్షాల బారి నుండి పంటలను రక్షించుకునే అవకాశం కలుగుతుంది. వీటన్నింటినీ దృష్టిలో ఉంచుకుని యాసంగి సాగును ముందస్తు దిశలో చర్యలు చేపట్టాలని, రైతులకు అవగాహన కల్పించే పనిలో తెలంగాణ వ్యవసాయ శాఖ యంత్రాంగం ఉంది. ●

---

బీహార్

# కులాల 'ఎత్తు' గడ!

**ఎ.వి.వి ప్రసాద్**

కులాల కుమ్ములాటలకు మళ్లీ శ్రీకారం చుడుతున్నారా? లేక నిజంగా ఆయా కులాలవారికి, వర్గాల వారికి మేలు చేసే కార్యక్రమమేనా? బీహార్ ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన కులగణన నివేదిక, దానిపై వివిధ రాజకీయ పార్టీలు స్పందిస్తున్న తీరు చూస్తే ఇదే సందేహం కలుగుతుంది. గతసోమవారం (2, అక్టోబరు) గాంధీ జయంతి రోజున బీహార్‌లోని నితీష్ కుమార్ ప్రభుత్వం కులగణన నివేదిక విడుదల చేయగానే రాజకీయ ప్రకంపనలు మొదలయ్యాయి. మహిళా బిల్లును పార్లమెంటు ఉభయసభల్లోను ఆమోదించడం ద్వారా కేంద్రంలోని బిజెపి తన 'ప్రజాదరణ' శాతాన్ని కొంత మేరకు పెంచుకొన్నదనడంలో సందేహం లేదు. అప్పటినుంచి 'ఇండియా' కూటమి కూడా తమమైలేజీ పెంచుకొనేందుకు తీవ్రప్రయత్నాలు చేస్తోంది. మహిళా రిజర్వేషన్ బిల్లు విషయంలో అన్ని రాజకీయ పార్టీలు ఎప్పటి నుంచో మద్దతు ఇస్తున్నప్పటికి, చివరికి ఆ బిల్లు ఆమోదం పొందిన సమయంలో బిజెపి ఎక్కువ మార్కులు సంపాదించింది. అదేస్థాయిలో కనిపించ దానికి ఇండియా కూటమి కులగణనను తీసుకొన్నట్లు కనిపిస్తుంది. విపక్ష కూటమి అధికారంలో ఉన్న రాష్ట్రాలలో బీహార్ కీలకమైనది గనుక, అక్కడ ఇప్పటికే కులగణన పూర్తవడంతో నివే దికను వ్యూహాత్మకంగా విడుదల చేసినట్లు అర్థమవు తుంది. గతసంవత్సరం జూన్‌లోనే ఒబిసి కులగణనకు నితీష్‌కుమార్‌ప్రభుత్వం చర్యలు తీసుకొంది. నాలుగు నెలలక్రితమే గణన పూర్తయిందికూడా. కానీ, కులగణనపై దేశవ్యాప్తంగా అనుకూల, వ్యతిరేకచర్చలు ముమ్మరంగా జరుగుతుండడంతో నివేదికను బహిర్గతంచేయ కుండా ప్రభుత్వం నిలిపిఉంచింది. కానీ బిజెపిమహిళా రిజర్వేషన్ బిల్లుతో అత్యధిక ప్రయోజనం పొందేసూచనలు కనిపించడంతో జెడియు, ఆర్‌జెడికూటమి వ్యూహాత్మకంగా వ్యవహరించి ఈ నివేదికను విడుదల చేసినట్లుగా చెబుతున్నారు. నితీష్ ఈ నివేదిక విడుదల చేయగానే, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ స్పందిస్తూ ఇండియా కూటమి అధికారంలోకివస్తే దేశ వ్యాప్తంగా కులగణన జరిపిస్తామంటూ ప్రకటన చేయడాన్ని బట్టి లోక్‌సభ ఎన్నికలకు వారు దీనినిఎంతగా ఉపయోగించదలిచారో అర్థమవుతుంది. ఎన్నిఅవరోధాలెదురైనా, నితీష్ కుమార్ ప్రభుత్వం ఈ సర్వేను చిత్తశుద్ధితో జరిపించిందనికూడా చెప్పవచ్చు. ఎందుకంటే ఈ సర్వే వల్ల వెల్లడైన వాస్తవాలు చూస్తే అదిచాలాసాహసోపేతమైన చర్యే అనిపిస్తుంది. దేశంలోని మిగిలిన రాజకీయపార్టీలు కూడా ఇదే ఆలోచనతో ఉన్నట్లు కనిపిస్తుంది. ఈ గణన ద్వారా వెల్లడైన గణాంకాలను చూస్తే బీహార్‌లో వెనుకబడిన వర్గాల వాస్తవ పరిస్థితి ఏమిటో కూడా అర్థమవుతుంది. నివేదిక ప్రకారం బీహార్‌లోని మొత్తం జనాభాలో63శాతం వరకు ఒబిసి, ఇబిసిలే ఉన్నట్లు తేలింది. దానిలో అత్యంత వెనుకబడిన కులాలు(ఇబి సి) జనాభాలో 36శాతంఉండగా, ఇతర వెనుకబడిన కులాలు (ఒబిసి)27.13 శాతం వరకు ఉన్నట్లు వెల్లడైంది. ఒబిసిగ్రూపులోని యాదవులు రాష్ట్రజనాభాలో 1.86కోట్లమంది అంటే 14.27 శాతం ఉన్నారు. రాష్ట్రడిప్యూటీ సిఎం తేజస్వి యాదవ్ కులం అదే. ఆ తర్వాత దుషాద్‌లు 5.31 శాతం, చమర్‌కులస్తులు 5.25శాతం, బ్రాహ్మణులు 3.65 శాతం, కుర్మీలు 2.87శాతం ఉన్నారు. జనాభాలో ఎస్‌సిలు 19.65శాతం, ఎస్‌టిలు 1.68శాతంఉన్నారు. 1990 దశకంలో మండల్ ఉద్యమం వరకు రాష్ట్ర రాజకీయాలను శాసించిన 'అన్ రిజర్వ్‌డ్' కేటగిరిగా పిలిచే అగ్రకులాల వారు మొత్తం జనాభాలో 15.52 శాతం మందిఉన్నారు. ఈ సర్వేద్వారా వెల్లడైన మరో విషయం రాష్ట్ర జనాభాలోఅత్యధికంగా హిందువులు 81.99 శాతం ఉండగా, ముస్లింలు 17.70 శాతం, క్రైస్తవులు, సిక్కులు, జైనులు తదితరులు కలిసిమొత్తం జనాభాలో దాదాపు 1శాతం ఉన్నట్లు తేలింది. వివిధ కులాలు వివిధవర్గాల లెక్కలుతేలాయి సరే రిజర్వేషన్లు కూడా వాటికి తగినట్లుగా మార్చుతారా అన్నది మరో సందేహం. రిజర్వేషన్లు 50 శాతం దాటరాదని సుప్రీంకోర్టు గతంలోనే నిబంధన విధించింది. కానీ కొన్నిరాష్ట్రాలలో ఉల్లంఘనలు కూడా జరుగుతున్నాయి. దానిపై మళ్లీకోర్టులకు వెళ్తున్నారు. ఆ విషయం అటుంచితే తాజా గణాంకాల ప్రకారం ఆయా కులాల శాతాలు పెరిగాయి గనుక రిజర్వేషన్లు పెంచాలనే డిమాండ్ కూడా ఎక్కువగానే వినిపిస్తోంది. రాష్ట్రంలో బిసిలవాటా 63శాతంగా తేలడంతో ఆ కేటగిరి కోటాను పెంచాలనే డిమాండ్ వినిపిస్తోంది. అలాగే మరి కొన్నికులాలు కూడా డిమాండ్‌చేస్తాయి. ఆయా కులాలు ఒక్కోరాష్ట్రంలో ఒక్కోరకంగా ఉంటాయి గనుక స్థానిక అవసరాలకు అనుగుణంగా రిజర్వేషన్లను నిర్ణయించవలసి వస్తుంది. అది నిజంగా తేనెపట్టువంటిదే. ఆయన ఏప్రయోజనం కోసం కులగణన జరిపించినా, కోటాల హెచ్చింపు కసరత్తు మాత్రం ఇప్పుడు తలకుమించిన భారంగా కనిపిస్తోంది. 1931లో చివరగా సమగ్ర కులగణన జరిగినట్లు చెబుతున్నారు. స్వాతంత్ర్యానంతరం ఈచర్య చేపట్టడానికి అన్నిపార్టీలు కూడా సంకోచించాయి. రాజకీయ పోరాటాల తర్వాత 2011లో అప్పటి యుపిఎ ప్రభుత్వం సామాజిక ఆర్థికకులగణన (ఎస్ఇసిసి) చేపట్టాలని నిర్ణయించింది. వివిధశాఖలు 2016లో తమ డేటాను ప్రచురించాయి గాని వాటిలో కులాల వారీలెక్కలు లేవు. ఆ తర్వాత ఏవోనివేదికలు వచ్చినా, వాటిలో లోపాలున్నాయంటూ బహిర్గతం చేయలేదు. ఇప్పుడు బీహార్ చొరవ చేసి కులాలవారీ లెక్కలు విడుదల చేయడంతో అన్ని రాష్ట్రాల్లోను ఆ డిమాండ్ ఊపందుకుంటోంది. ప్రస్తుతం ఒడిశాకూడా అదే పనిలోఉంది. అయితే కోటాలో ఎలాంటిమార్పులు చేస్తారు, దానిపైసుప్రీంకోర్టు ఏమంటుదన్నదే కీలకమైన సందేహం. లేక ఈ గణనలు ఎన్నికల ప్రయోజనం కోసమేనా? అన్నది కూడా తేలవలసిఉంది. ఏదిఏమైనా ఎన్నికలు సమీపిస్తున్నవేళ, కులగణన నివేదికను విడుదలచేసి నితీష్ తేనెతుట్టెను కదిలించారనే చెప్పాలి. ●



నితీష్‌కుమార్

---

ఇరాన్

# జైలు నుంచే 'శాంతి'..

**గన్ని మోహన్**

ఇరాన్ పేరు చెప్తే గుర్తొచ్చేవి మరణ శిక్షలు. చమురు నిల్వల కంటె ఆ శిక్షలకే ప్రపంచంలో ఎక్కువ పేరు వచ్చింది. మానవ హక్కులను హరించి వేసే అటువంటి కఠిన శిక్షలు ఇరాన్‌లో ఒకటి, రెండుకాదు. అనేకానేకం. మహిళల అణచివేత, మహిళా హక్కుల 'ఊచకోత ఇరాన్‌లో నిత్యం వినిపించే వార్తలు. సామాజిక వైపరీత్యాలకు వ్యతిరేకంగా కత్తిని దూసిన యోధురాలు నర్గిస్ మొహమ్మదీ. మూడు దశాబ్దాలుగా ఆమె జరుపుతున్న హక్కుల పోరాటానికి గుర్తింపుగా, గౌరవంగా నార్వే నోబెల్ కమిటీ గత శుక్రవారం (6, అక్టోబరు) ఆమెకు అత్యున్నత ప్రపంచ పురస్కారమైన 'నోబెల్ శాంతి'ని ప్రకటించడం ప్రపంచంలోని హక్కుల ఉద్యమకారులు, సామాజిక శ్రేయస్సుకోరేవారికి ఎంతైనా సంతోషం కలిగించే అంశమే. ఒక ఆంగ్‌శాన్‌సూకీ, ఒక మాలాలా, ఆ వరుసలో ఇప్పుడు నర్గిస్ మొహమ్మది. నోబెల్ శాంతి పురస్కారం సాధించడమంటే సాధారణ విషయం కాదు. వ్యక్తులనేగాక సంస్థల కృషిని కూడా కమిటీ పరిగణనలోకి తీసుకుంటుంది. ఒక్కొక్కసారి ఇద్దరు, ముగ్గురికి కలిపి ఈ పురస్కారాన్ని అందచేస్తూంటుంది. కానీ ఈసారి ఒక మహిళ పురస్కారాన్ని గెలుచుకోవడం ఒక విశేషమైతే, శాంతిపురస్కార్ విజేతలైన మహిళల్లో నర్గిస్ 19వ వారు కావడం మరో విశేషం. మానవ హక్కుల కార్యకర్త షిరిన్ ఎబాదీ (2003)తర్వాత ఇరాన్ మహిళను శాంతి పురస్కారం వరించడం ఇది రెండోసారి. విద్యార్థి దశ నుంచే మహిళా హక్కులపై గళమెత్తిన నర్గిస్ తన జీవితాన్ని ఆ పోరాటానికే అంకితం చేశారు. వార్తా పత్రికలో మహిళల హక్కులపై తరచుగా రాసిన వ్యాసాలతో పేరుపొందిన నర్గిస్ తరువాత కాలమిస్టుగా కూడా పేరు సాధించారు. ఆసమయంలోనే, షిరిన్ ఎబాదీ స్థాపించిన 'డిఫెండర్స్ ఆఫ్ హ్యూమన్ రైట్స్' సంస్థలో చేరి కాలక్రమంలో ఆ సంస్థ ఉపాధ్యక్షురాలి బాధ్యతలు కూడా చేపట్టారు. సరిగ్గా అప్పటి నుంచే ఆమెపై ప్రభుత్వం కన్నుపడింది. తన ప్రసంగాలు, రాతలతో మహిళలను రెచ్చగొడుతున్నదని ఆరోపిస్తూ ప్రభుత్వం ఎన్నోసార్లు ఆమెను అరెస్టు చేయించింది. జైల్లో వేసింది. అయినా పట్టువిడవకుండా ఆమె హక్కుల పోరాటం కొనసాగిస్తూనే ఉంది. గతవారం నోబెల్ శాంతి ప్రకటన వెలువడే సమయానికి ఆమె జైలులోనే ఉన్న విషయం గమనార్హం. గతంలో ఆమె 13సార్లు అరెస్టు కావడంతోపాటు 31 యేళ్ల జైలు శిక్షకు కూడా గురయ్యారు. ఇరాన్ ప్రభుత్వాన్ని విమర్శించినందుకు 1998లో తొలిసారి అరెస్టయిననర్గిస్‌పై జాతి విద్రోహ చర్యల నేరాన్ని మోపారు. దేశంలో రాజకీయ ఖైదీలపై, ప్రత్యేకించి మహిళలపై జరుగుతున్న లైంగిక హింసకు వ్యతిరేకంగా జైలు నుంచే ఉద్యమాన్ని నడిపిన యోధురాలిగా ఆమెకు పేరు రావడంతో ప్రభుత్వం ఆమెను ఎలాగైనా అదుపు చేయాలని భావించి కఠిన శిక్షలకుకూడా గురి చేసింది. అయితే ప్రతి శిక్ష నుంచి ఆమె మరింత ధైర్యాన్ని తెచ్చుకుంటూ మొక్కవోని దృఢసంకల్పంతో ముందుకుసాగారు. హిజాబ్‌ను ధరించని కారణంగా గత సంవత్సరం పోలీసులు మాసా అమిని అనే యువతిని అరెస్టు చేయడంతో కస్టడీలో తీవ్రంగా గాయపడి మరణించింది. దానిపై ఉవ్వెత్తున ఆందోళనలు చెలరేగాయి. పోలీసులు చేపట్టిన అణచివేత చర్యల్లో 500 మందికి పైగా మరణించడంతోపాటు 22వేల మందికిపైగా అరెస్టయ్యారు. గత సంవత్సరం ఈ ఘటనలు ప్రపంచమంతా సంచలనం సృష్టించాయి. ఆ సమయంలో నర్గిస్ వినిపించిన తిరుగుబాటుగళం మరింత సంచలనం కలిగించింది. ఆమె రచనలను ఇరాన్‌లో నిషేధించడంతో, అనేక ఇతర దేశాలకు రహస్యంగా పంపించి, పలు అంతర్జాతీయ పత్రికల్లో ప్రచురించడంతో ఆమె పేరు అనేక దేశాల్లో మోగిపోయింది. బిబిసి, న్యూయార్క్ టైమ్స్ ఆమెరచనలను ప్రముఖంగా ప్రచురించడంతో విశేష ప్రాచుర్యంలభించింది. ఆ సమయంలోనే ఇరాన్ జైళ్లలో మహిళలు ఎదుర్కొంటున్న దుర్భర పరిస్థితులపై 'వైట్ టార్చర్ - ఇన్ సైడ్ఇరాన్ ప్రిజన్స్ ఫర్ ఉమెన్' పేరిట ఆమె ప్రచురించిన పుస్తకం కూడా ఎంతో సంచలనం కలిగించింది. మహిళలకు వ్యక్తిగత స్వేచ్ఛ చాలా అవసరమన్నది ఆమె ప్రధాన నినాదం, విధానం. ప్రభుత్వం నన్ను ఎంత అణచివేయాలని చూస్తే, ఎన్ని శిక్షలు వేయాలని చూస్తే నా పోరాటం అన్ని రెట్లు పెరుగుతుంది. దేశంలోని మహిళలుస్వేచ్ఛా వాయువులు పీల్చేదాకా నా పోరాటం ఆగదు, మరణ శిక్షలు రద్దయ్యేదాకా నేను విశ్రమించను' అని పలు ఇంటర్వ్యూల్లో ఆమె స్పష్టంచేశారు. తనకు నోబెల్ పురస్కారం లభించిందని తెలియగానే ఆమె ఎంతో సంతోషంతో 'ఇకవిజయ సమీపంలోనే ఉంది'అంటూ ప్రకటన చేశారు. మహిళల సమస్యలు ఇకనైనా పరిష్కారం కాగలవనే ఆశభావం వ్యక్తంచేశారు. ఇరాన్‌లో మార్పుకోసం పోరాడుతున్నవారిలో మరింత బలం పెరుగుతుందనే ధీమాతో కనిపించారు. మహిళల హక్కులు, స్వేచ్ఛను అణచిపెట్టే చట్టాలను వ్యతిరేకించే క్రమంలో భావస్వేచ్ఛ, వ్యక్తీకరణ హక్కులను సాధించే దిశగా తనపోరాటాన్ని ఆమె విస్తరించారని నోబెల్ కమిటీ చేసిన ప్రకటన అక్షరసత్యమని చెప్పవచ్చు. ఇరాన్‌లో అన్ని ఉద్యమాలకు తలమానికం గా నర్గిస్ నాయకత్వంలో జరుగుతున్న పోరాటానికి ప్రప్రథమ గుర్తింపు, గౌరవాన్ని ఈ పురస్కారం కల్పిస్తోందని, నార్వేనోబెల్ కమిటీ అధిపతి ఆండర్సన్ పేర్కొనడం కూడా వాస్తవమే. ఇరాన్ 'సుప్రీం లీడర్' అలీఖమేనీకి మాత్రం నోబెల్ నిర్ణయం ఒకచెంపదెబ్బ అనే చెప్పాలి. ఇరాన్ ప్రభుత్వం హర్షించకపోయినా, నర్గిస్ పోరాట పటిమను, అంకుఠిత దీక్షను ప్రపంచమంతా ప్రశంసిస్తోంది. డిసెంబర్‌లో నోబెల్‌కమిటీ ఆమెకు ఈ పురస్కారం ప్రదానంచేస్తుంది. కనీసం అప్పటికైనా ప్రభుత్వం ఆమెను విడుదల చేసి మానవ త్వాన్ని ప్రదర్శిస్తుందని అనుకోవాలి. అలా జరగక పోతే ఇరాన్‌లోని నిరంకుశ ప్రభుత్వం మరో దారుణమైన తప్పు చేసినట్లే. ●



నర్గిస్ మొహమ్మది

---

# వైద్య ఆరోగ్యశాఖను బలోపేతం చేయాలి

**కదారి బలరామ్**

ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వైద్య ఆరోగ్య శాఖను బలోపేతం చేయుటకు ఉద్యోగులను సర్దుబాటు చేయాలని నిర్ణయించింది. అందుకు జీవో నం.142 తేదీ 22-8-2023న తీసుకొచ్చింది. దీనికి అనుబంధ పత్రాలను కూడా ఇచ్చింది. ఈ అనుబంధ పత్రాలు అధికారికంగా బయటకు రావడంలేదు. కానీ తెలిసిన సమాచారం మేరకు ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలలో, జిల్లా వైద్యఆరోగ్య శాఖా కార్యాలయాల్లో ఉన్న ఉద్యోగులను సమర్థవంతంగా ఉపయోగించుకొనుటకు రేషనలైజేషన్ చేయాలి. హైదరాబాద్ జిల్లాలో నూతనంగా 5 జోన్ల పరిధిలో అదనంగా జిల్లా వైద్య ఆరోగ్య కార్యాలయాలు ఏర్పాటు చేయాలి. రాష్ట్రం మొత్తం 38జిల్లాల్లో వైద్య ఆరోగ్య కార్యాలయాలుండాలి. 636 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఒక క్రమపద్ధతిలో లేని వైద్యాధికారులు, సూపర్‌వైజర్‌ల పోస్టులను క్రమపద్ధతిగా పంపిణీ పేరుతో అక్రమ క్రమబద్ధీకరణ చేసి చూపడం జరిగింది. 40 కొత్తగా ఏర్పడిన మండలాలలో 40 పిహెచ్‌సిలను ఏర్పాటు చేసి పోస్టులను పంపిణీ చేయడం జరిగింది. వైద్య విధాన పరిషత్ పరిధిలోనికి పోయిన సిహెచ్‌సిల స్థానంలో నూతనంగా 30 పిహెచ్‌సిలను ఏర్పాటు పోస్టుల పంపిణీ 235, యుపిహెచ్‌సిలలో రెగ్యులర్ పోస్టులను పంపిణీ చేయడం భవిష్యత్తులో పనికి రానివిగా భావించిన 123 సంస్థలలో 2606 ఉద్యోగులను రద్దు చేయుట, 1712 పోస్టులను సూపర్ న్యూమరిగా మార్చడం, మొత్తం 4318 పోస్టులను తగ్గించడం లాంటి ఈ కార్యక్రమాన్ని వచ్చే మూడు నెలల్లో పూర్తి చేయాలని నిర్ణయించడం జరిగింది. రేషనలైజేషన్ చేసి ఉద్యోగులను క్రమపద్ధతిలో పంపిణీ చేసి ప్రజలకు మేలైన ఆరోగ్య సేవలు అందించుటకు అందరం స్వాగతించాల్సి ఉన్నది. కానీ తెలంగాణా రాష్ట్రం ఏర్పడిన తర్వాత కొత్త జిల్లాలను కొత్త జోన్లను ఏర్పాటు చేయడం జరిగింది. కొత్త పోస్టులను శాంక్షన్ చేయకుండానే ఉన్న ఉద్యోగులను పంపిణీ చేయడం జరిగింది. రాష్ట్రం సాధించుకొన్న ఉద్దేశ్యం ఎవరి స్థానిక ప్రాంతంలో వారు ఉండాలి. రాష్ట్రస్థాయి కార్యాలయాలలో అన్ని జిల్లాలకు ప్రాతినిధ్యం ఉండాలి. కానీ కొన్ని జోన్లలో పనిచేయు ఉద్యోగులకు ఆ అవకాశమే లేదు. జివో నం.317 పేరుతో ఉద్యోగులను ఇష్టం వచ్చినట్లుగా విభజించి, సెల్‌ఫోన్‌లకు మేసేజ్‌లు పంపి అతి తక్కువ సమయంలో ఉద్యోగులను గందరగోళానికి గురిచేసి సుదూర ప్రాంతాలకు పంపించడం జరిగింది. స్థానికంగా ఉండవలసిన ఉద్యోగులు నాన్ లోకల్ ప్రాంతాలలో పనిచేస్తూ ఇప్పటికి ఇబ్బందులు పడుతున్నారు. ఈ క్రమంలోనే ఈ రంగంలో రేషనలైజేషన్ పేరుతో ఉద్యోగులను విభజించి వారి మనోభావాలను దెబ్బతీస్తున్నారు. గతంలో ఏ ప్రభుత్వం అయినా కొన్ని మార్పులు చేయాలనుకొన్నప్పుడు అనుభవజ్ఞులైన అధికారులతో, ఈ రంగంలో ఉన్న ఉద్యోగ సంఘాలతో చర్చించి సూచనలను సలహాలను తీసుకొని సంస్కరణలు చేయడం జరిగింది. మంచి ఫలితాలు రావడం జరిగింది. జివో నం.142 ప్రకారం ఉద్యోగులకు ప్రజలను నష్టం కలిగించే కొన్ని ఉదాహరణలు చూద్దాం. తెలంగాణా రాష్ట్రం రాకముందు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఉన్న మేరకు కంటి పరీక్షలు నిర్వహించడం జరిగింది. తెలంగాణా ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రతిష్ఠాత్మకంగా కంటి వెలుగు కార్యక్రమాన్ని తీసుకొని రాష్ట్రవ్యాప్తంగా రెండు విడతలుగా పెద్ద సంఖ్యలో కంటి పరీక్షలు నిర్వహించి లక్షల సంఖ్యలో కంటి అద్దాలను పంపిణీ చేసి వేల సంఖ్యలో ఆపరేషన్లను చేయించడం జరిగింది. ప్రభుత్వాన్ని అందుకు అభినందించాలి. కానీ ఇది నిరంతరం జరగవలసిన ప్రక్రియ. కాబట్టి అదనంగా ఉద్యోగులను నియమించాలి. వసతులు కల్పించాలి. అందుకు భిన్నంగా 145 పారా మెడికల్ ఆప్తాల్మిక్ అధికారులను, 15 స్పెషలిస్ట్ ఆప్తాల్మిక్ డాక్టర్ల పోస్టులను సూపర్ న్యూమరీగా మార్చడం జరిగింది. అంటువ్యాధులైనటువంటి టి.బి.లెప్రసీ కేసులు రోజురోజుకిపెరుగుచుతున్నాయి. సిబ్బందిని పెంచాల్సింది పోయి, టి.బి, లెప్రసీ, ఎపిడెమిక్ సెల్‌లలో ఉన్నటువంటి అధికారులను తగ్గించడం జరిగింది. కరోనా లాంటి మహమ్మారి వచ్చినప్పుడు ఈ రంగంలో ఉన్నటువంటి మహిళా ఉద్యోగులు రాత్రి, పగలు డ్యూటీలు చేసి నరక యాతన పడినటువంటి పరిస్థితి ఉంది. కానీ ఇప్పుడు ఈ జివో ప్రకారం కొత్తగా పురుష ఆరోగ్య కార్యకర్తలు శాంక్షన్ చేయకపోగా



ఉన్నటువంటి 447 పోస్టులను రద్దు చేయడం చాలా దురదృష్టకరం. ఈ రకంగా 123సంస్థలలో అధికారుల నుంచి మొదలు కొన్ని అటెండర్ పోస్టులవరకు 2606 పోస్టులను రద్దుచేయడం, 1712 పోస్టులను భవిష్యత్తులో ఉపయోగపడినవిగా గుర్తించడం చాలా దారుణం. ఒక క్రమపద్ధతిలో ఉద్యోగులను అన్ని జిల్లాలకు, ఆరోగ్య కేంద్రాలకు పంపిణీ చేయాలి అని జివోలో పొందుపర్చి అనుబంధ పత్రాలలో మాత్రం 636 పిహెచ్‌సిలలో ఉద్యోగులను పంపిణీ చేసిన విధానం కొన్ని జిల్లాలకు కొన్ని క్యాడర్ ఉద్యోగులను ఎక్కువగా కేటాయించడం, కొన్ని జిల్లాల్లో చాలా తక్కువగా కేటాయించడం జరిగింది. ఉదాహరణ సిహెచ్‌ఒ, హెచ్ఇ, పిహెచ్ఎన్, సీనియర్ ఉద్యోగులు, రిటైర్‌మెంట్‌కు దగ్గరగా ఉన్న ఉద్యోగులను మాత్రం సుదూర ప్రాంతాలకు పంపిణీ చేయడం, అశాస్త్రీయంగా విభజించడం జరిగింది. అసలు కొన్ని క్యాడర్ ఉద్యోగులను రాష్ట్రపతి ఉత్తర్వులకు వ్యతిరేకంగా జోన్ల పరిధి దాటి పంపిణీచేసినట్లుగా కూడా ఉద్యోగులు ఆందోళనపడుతున్నారు. ఇది చాలా దారుణమైన రేషనలైజేషన్ అని ఉద్యోగులు భావిస్తున్నారు. ప్రభుత్వం నిజంగా రేషనలైజేషన్ అని ఉద్యోగులు భావిస్తున్నారు. ప్రభుత్వం నిజంగా రేషనలైజేషన్ చేయాలనుకుంటే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందాలనుకుంటే ఉద్యోగులు రేషనలైజేషన్‌కు ఎప్పుడూ ప్రభుత్వానికి సహకరిస్తారు. అందుకుగాను కొన్ని దశాబ్దాల క్రితం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను, ఆరోగ్య ఉపకేంద్రాలను, కమ్యూటి హెల్త్ సెంటర్‌లు, ఏరియా ఆసుపత్రులు, జిల్లా ఆసుపత్రులు మొదలుకొని రాష్ట్రస్థాయి ఆసుపత్రులను ఏర్పాటు చేయడం జరిగింది. 5వేల జనాభాకు ఒక ఆరోగ్య ఉపకేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఇప్పుడు ఆ 5వేలు కాస్తా 10వేల నుంచి అర్బన్ ఏరియాలో లక్ష జనాభాకుపైగా కొన్ని ఉపకేంద్రాలు ఉన్నాయి. గిరిజన ప్రాంతాలలో 3 వేల జనాభాకు ఒక ఉపకేంద్రం ఉండాలి. అర్బన్ ఏరియాలో 10 వేల జనాభాకు ఒక ఆరోగ్య ఉపకేంద్రం ఉండాలి. సరాసరిన 5 వేల జనాభాకు ఒక ఉపకేంద్రం ఉండాలన్నా తెలంగాణా 4 కోట్ల జనాభాకు 8వేల ఉపకేంద్రాలు ఉండాలి. కానీ ప్రస్తుతం 4246 మాత్రమే ఉన్నాయి. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు రూరల్ ఏరియాలో 30వలే జనాభా, అర్బన్ ఏరియాలో 50వేల జనాభాకు ఒకటి చొప్పున ఉండాలి. సరాసరిన 40వేల జనాభాకు ఒకటి చొప్పున 4 కోట్ల జనాభాకు 1000 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఉండాలి. కానీ ప్రస్తుతం కొత్త వాటితో కలిపి 706 మాత్రమే ఉన్నాయి. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా మన రాష్ట్రంలో ఇంకా 3754 ఆరోగ్య ఉప కేంద్రాలు, 294 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు చేయాలి. ప్రభుత్వం కాంట్రాక్టు మహిళా ఆరోగ్య కార్యకర్తల సమ్మె సందర్భంగా దాదాపుగా 2వేల ఖాళీలను భర్తీ చేయనున్నట్లు చెప్పడం జరిగింది. మొత్తంగా క్షేత్రస్థాయిలో ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందడానికి ప్రస్తుతం గత 15 నుంచి 20సంవత్సరాలు పైబడి కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఎఎన్ఎంలను అందరినీ ఉన్నఫలంగా యధావిధిగా రెగ్యులర్ చేయాలి. వైద్య ఆరోగ్య రంగం మౌలిక సేవా రంగం ఈ రంగంలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగుల అందరినీ రెగ్యులర్ చేయాలి. తప్పనిసరి నియమించుకున్నప్పటికీ, సుప్రీంకోర్టు చెప్పినట్లుగా సమాన పనికి సమాన వేతనంఇవ్వాలి. ముఖ్యంగా ఆన్‌లైన్ విధానం వచ్చాక క్షేత్రస్థాయిలో పనిచేసే మహిళా ఆరోగ్య కార్యకర్తలపైనే పనిభారం అధికంగా ఉంటుంది. కావున ప్రతి ఉపకేంద్రంలో డేటా ఎంట్రీ ఆపరేటర్‌ను నియమించాలి. ఇప్పటికి చాలా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సపోర్టింగ్ స్టాఫ్‌ను నియమించలేదు. కరోనా సమయంలో ప్రస్తుతం ఉన్న ఉద్యోగులే ఊడ్చుకొని పరిశుభ్రం చేసుకొని పని చేయవలసిన పరిస్థితి ఉన్నది. రద్దు కాబోతున్న 2606 పోస్టులలో 1685 పోస్టులు కిందిస్థాయి పోస్టులు ఉన్నాయి. అవసరం లేనివిగా గుర్తించిన వాటిలో1778 కింది స్థాయి పోస్టులున్నాయి. ఈ పోస్టులను ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో, అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో నియమించాలి. ఇలాంటి క్షేత్రస్థాయి సమస్యలు చాలా ఉన్నాయి. కావున ప్రభుత్వం ప్రతిష్టకు పోకుండా జివో 142ని వెంటనే రద్దు చేయాలి. వైద్య ఆరోగ్య రంగంలో ఉన్నటువంటి కాంట్రాక్టు సిబ్బందిని యధావిధిగా రెగ్యులర్ చేయాలి. ఖాళీ పోస్టులను ఎప్పటికప్పుడు భర్తీ చేయాలి. కొత్తగా ఏర్పడిన జిల్లా కార్యాలయాలకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు క్యాడర్‌స్ట్రెంత్‌ను శాంక్షన్ చేయాలి. ప్రతి ప్రోగ్రామ్ ఆఫీసర్‌కు అనుబంధంగా పారామెడికల్ అధికారులను నియమించాలి. ఈ రంగంలో భవిష్యత్తులో రేషనలైజేషన్ చేయాలనుకుంటే అనుభవజ్ఞులైన అధికారులు ఉగ్యోగ సంఘాలతో చర్చించిన తర్వాత సంస్కరణలు చేపట్టాలి. అప్పుడు మాత్రమే ప్రజలకు ఉపయోగపడే విధంగా వైద్య ఆరోగ్య శాఖ పనిచేస్తుంది. ●



## ఎర్రకోట హామీలపై ప్రధాని నరేంద్రమోడీ సమీక్ష

**న్యూఢిల్లీ, అక్టోబరు 7:** స్వాతంత్య్ర దినోత్సవం రోజున ఎర్రకోట వేదికగా ప్రధాని మోడీ ఇచ్చిన హామీల అమలు దిశగా అడుగులు పడుతున్నాయి. ఆయా పథకాల విధివిధానాలు, అమలు గురించి ప్రధాని నరేంద్రమోడీ స్వయంగా శనివారం సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రధాని ప్రిన్సిపల్ సెక్రటరీ పికె మిశ్రా, కేబినెట్ సెక్రటరీ రాజీవ్‌గౌబాతో పాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీకి ప్రజంటేషన్‌కూడా ఇచ్చారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు సొంతింటి కలను నెరవేర్చే దిశగా వారికి రుణ సదుపాయం గురించి ప్రధాని మోడీ స్వాతంత్య్ర దినోత్సవం రోజున ప్రకటన చేశారు. గృహాలకు సౌరవిద్యుత్ గురించి మోడీ ప్రస్తావించారు. ఈ నేపథ్యంలో ఆయా పథకాల అమలుపై ప్రధాని సమీక్ష నిర్వహించారు. నగరాల్లో ఇల్లు కట్టుకోవాలనుకునే వారికి బ్యాంకు రుణాలు, వడ్డీలో ఉపశమనం కల్పించేందుకు గృహ రుణంపై వడ్డీ రాయితీ పథకాన్ని కేంద్రం తీసుకురానున్నట్లు తెలుస్తోంది.

# గగన్‌యాన్ ప్రయోగానికి సిద్ధమవుతున్న ఇస్రో

## ఈ నెలలోనే షార్ నుంచి క్రూ మాడ్యూల్ ప్రయోగం


## అన్నీ అనుకూలిస్తే 2024లోనే మానవసహిత ప్రయోగం



**శ్రీహరికోట (తడ), అక్టోబర్ 7 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ చంద్రయాన్-3 సాధించిన విజయంతో మానవ సహిత గగన్‌యాన్ ప్రయోగానికి సిద్ధమవుతోంది. గగన్‌యాన్‌కు ముందస్తు పరీక్షలు, పరిశోధనలు విస్తృతంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా కీలకమైన క్రూమాడ్యూల్ పరికరాన్ని ఈ నెలలోనే శ్రీహరికోట నుంచి ప్రయోగిస్తున్నారు. చంద్రయాన్-3 సెకండ్ ఇన్నింగ్స్‌కు తెరపడటంతో ఇస్రో శాస్త్రవేత్తలు గగన్‌యాన్‌పై పూర్తి దృష్టి కేంద్రీకరించారు. శ్రీహరికోటలోని మొదటి ప్రయోగ వేదిక నుంచి క్రూమాడ్యూల్‌ను ప్రయోగించడానికి ఏర్పాట్లు చివరిదశకు చేరుకున్నాయి. ఎల్40గా పిలిచే ఒకే ఒక దశ కలిగిన ద్రవ ఇంధన రాకెట్‌ను క్రూమాడ్యూల్ ప్రయోగానికి ఉపయోగిస్తున్నారు. ఇందుకు సంబంధించిన ప్రయోగాన్ని అబార్ట్ మిషన్1గా చెబుతున్నారు. భూమి నుంచి 10 కిలోమీటర్ల దూరం వెళ్లిన తర్వాత ఈ రాకెట్‌ను పేల్చివేస్తారు. దీనితో అందులో ప్రయోగించిన డమ్మీ పరికరం కమ్యూనికేషన్ విండ్స్ పారాచూట్ల ద్వారా సముద్రంలో పడనుంది. జిపిఎస్ సిస్టంతో ఈ పరికరం పడిన ప్రదేశాన్ని గుర్తించి క్షేమంగా భూమికి చేరవేస్తారు. ఇందుకు సంబంధించి నావిగేషన్, రాడార్ కమ్యూనికేషన్ల వంటివి ఉపయోగిస్తున్నారు. ఒక షిప్, హెలికాప్టర్లను సిద్ధంగా ఉంచుకుని డమ్మీ పరికరాన్ని సముద్రం నుంచి వెలికి తీసుకొస్తారు. భవిష్యత్‌లో జరిగే మానవ సహిత ప్రయోగంలో ఏదైనా ఆటంకం జరిగితే వ్యోమగాములను క్షేమంగా భూమికి తీసుకురావడానికి ఇటువంటి ముందస్తు ప్రయోగాలను ఇస్రో చేపడుతోంది. అన్నీ అనుకూలిస్తే భారత అంతరిక్ష పరిశోధన సంస్థ 2024లోనే మానవ సహిత గగన్‌యాన్ ప్రయోగం చేపట్టనుంది. ఇందుకు సంబంధించి ఇద్దరు లేదా ముగ్గురు వ్యోమగాములను అంతరిక్షంలోని 400 కిలోమీటర్ల దూరంలో వృత్తాకార కక్ష్యలో పరిభ్రమించేలా ఈ ప్రయోగం నిర్వహిస్తారు. దీనికి ఇప్పటికే వ్యోమగాముల శిక్షణ కొనసాగుతోంది. ఘన, ద్రవ, క్రయోజనిక్ ఇంజన్లతో నిర్మించే ఎల్‌విఎం3 రాకెట్‌ను అసలు సిసలు గగన్‌యాన్ ప్రయోగానికి సిద్ధం చేస్తున్నారు. ఈ రాకెట్‌ను హ్యూమన్‌రేటెడ్ హెచ్ ఎల్‌విఎం3గా చెబుతున్నారు. అయితే ముందస్తు ప్రయోగాలు వరుసగా జరగనున్న కారణంగా అవన్నీ విజయవంతమైతే కీలకమైన గగన్‌యాన్ ప్రయోగం తేదీ మరింత దగ్గరకు వచ్చే అవకాశం ఉందని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు.

## మాకెలాంటి నిధులూ రాలేదు: న్యూస్ క్లిక్

**న్యూఢిల్లీ, అక్టోబరు 7:** భారత్ వ్యతిరేక ప్రచారం కోసం, దేశ సార్వభౌమత్వాన్ని భంగపరిచేందుకు న్యూస్‌క్లిక్‌కు చైనా నుంచి భారీ మొత్తంల్లో నిధులు వచ్చాయంటూ ఢిల్లీ పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌ను న్యూస్ పోర్టల్ ఖండించింది. తమకెలాంటి నిధులూ రాలేదని, ఢిల్లీ పోలీసులు చేస్తున్నవన్నీ నిరాధార ఆరోపణలని కొట్టిపారేసింది. మీడియా స్వేచ్ఛ, స్వాతంత్య్రాలను హరించే కుట్రగా దీన్ని అభివర్ణించింది. న్యూస్‌క్లిక్ వ్యవస్థాపకుడు ప్రబీర్ పుర్కాయస్థ, ఆ సంస్థ మానవ వనరుల విభాగాధిపతి అమిత్ చక్రవర్తిని ఢిల్లీ పోలీసులు ఉపా కింద కేసు నమోదు చేసిన సంగతి విదితమే. న్యూస్ క్లిక్‌కు చైనా నుంచి నిధులు అందాయని, కొంతమంది వ్యక్తులతో కలిసి 2019 లోక్‌సభ ఎన్నికల ప్రక్రియను అడ్డుకునేందుకు వీరు ప్రయత్నించారని ఎఫ్ఐఆర్‌లో ఢిల్లీ పోలీసులు పేర్కొన్నారు. దీనికి సంబంధించిన ఎఫ్ఐఆర్ కాపీ తాజాగా వెలుగుచూసిన నేపథ్యంలో న్యూస్‌క్లిక్ పోర్టల్ స్పందించింది. చైనా నుంచి గానీ, ఆ దేశానికి చెందిన సంస్థల నుంచి గానీ తమకు ఎలాంటి నిధులూ అందలేదని న్యూస్‌క్లిక్ ఓ ప్రకటనలో పేర్కొంది. హింసను ప్రేరేపించడం, ప్రోత్సహించడం వంటి చర్యలకు తాము పూర్తిగా వ్యతిరేకమని తెలిపింది. వాస్తవ అంశాలను అందించడమే తమ ఉద్దేశమని, న్యూస్‌క్లిక్ ఆన్‌లైన్ కవరేజీ చూస్తేనే ఈ విషయం అవగతమవుతుందని తెలిపింది.



## అఫ్ఘానిస్థాన్‌లో భారీ భూకంపం

**కాబూల్, అక్టోబరు 7:** అఫ్ఘానిస్తాన్‌లో వరుస భూకంపాలు బెంబేలెత్తిస్తున్నాయి. 30 నిమిషాల వ్యవధిలోనే మూడు సార్లు భూమి కంపించింది. వరుస భూ ప్రకంపనలతో ప్రజలు వణికిపోయారు. అఫ్ఘానిస్తాన్‌లో శనివారం మధ్యాహ్నం భారీ భూకంపం చోటు చేసుకుంది. భూకంప తీవ్రత రిక్టర్ స్కేలుపై 6.2గా నమోదైంది. ఈ మేరకు అక్కడి మీడియా వర్గాలు తెలిపిన వివరాల మేరకు శనివారం మధ్యాహ్నం 12.42 గంటల సమయంలో తుర్క్‌మెనిస్తాన్‌లోని అస్గాబట్ నగరానికి సమీపంలో ఈ భూకంపం సంభవించింది. అస్గాబట్ నగరానికి ఆగ్నేయంగా 428 కిలోమీటర్ల దూరంలో సముద్ర మట్టానికి 34 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రం నమోదైందని నేషనల్ సెంటర్ ఫర్ సిస్మాలజీ పేర్కొంది. ఒక్కసారిగా భూమి కంపించడంతో అక్కడి ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఏ క్షణం ఏం జరుగుతుందోనని వణికిపోయారు. భయంతో ఇంట్లోంచి బయటకు పరుగులు పెట్టారు. భూకంపం సంభవించినప్పుడు అక్కడి నివాసితులు, దుకాణదారులు భవనాల నుంచి పారిపోయారు. అయితే ప్రాణనష్టం గానీ, ఎలాంటి ఆస్తి నష్టం గానీ జరగలేదు. దీంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. గత సంవత్సరం జూన్‌లో 5.9 తీవ్రతతో సంభవించిన భూకంపం కారణంగా వెయ్యిమందికిపైగా మరణించారు. వదివేల మంది నిరాశ్రయులయ్యారు. దాదాపు పావు శతాబ్దంలో ఆఫ్ఘనిస్తాన్‌లో అత్యంత ఘోరమైన భూకంపం విధ్వంసం సృష్టించింది. ఆఫ్ఘనిస్తాన్ తరచుగా భూకంపాలకు గురవుతుంది. ముఖ్యంగా హిందూ కుష్ పర్వత శ్రేణుల్లో, ఇది యురేషియన్, భారతీయ టెక్టోనిక్ ప్లేట్ల జంక్షన్ సమీపంలో ఉంది.

## నిప్పు రాజుకుంటే ఆపడం సులువు కాదు.. రాళ్లు, కత్తులతో దాడి సాధారణ విషయమా?

### ఉడుపి పెజావర పీఠాధిపతి విశ్వప్రసన్న తీర్థ స్వామీజీ



**బెంగళూరు, అక్టోబరు 7:** ఒక్కసారి నిప్పు రాజుకుంటే ఆపడం అంత సులువు కాదు. ఏకంగా రాళ్లు, కత్తులతో దాడులు చేయడం సాధారణ విషయమా అంటూ ఉడుపి పెజావర పీఠాధిపతి విశ్వప్రసన్న తీర్థ స్వామీజీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ధారవాడలో ఆయన మట్లాడుతూ వర్గం వస్తే ఒకటేసారి కురవదని, ఆ ప్రదేశమంతా ప్రభావం ఉంటుందన్నారు. శివమొగ్గ రాగిగుడ్డలో జరిగిన సంఘటనలు బాధాకరమని పేర్కొన్నారు. హిందు విధానాలు సమాజానికి హితం కాదన్నారు. రాగిగుడ్డ సంఘటన చిన్నపాటిది కాదని తెలిపారు. కత్తులు, రాళ్లతో ఇళ్లపైకి దాడి చేస్తే అక్కడ నివసించేవారు ఎంతగా భయపడి ఉంటారో అర్థం చేసుకోవాలన్నారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే కఠినంగా వ్యవహరించాలని సూచించారు. మంత్రి రామలింగారెడ్డి బహిరంగంగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. వాస్తవాలు తెలుసుకోకుండా మంత్రి కూడా ఇలా మాట్లాడితే ఎలాగని విచారం వ్యక్తం చేశారు. మతం అంటే నిత్యం సమాజాన్ని ముందుకు తీసుకెళ్లే జీవనసూత్రమని అన్నారు. అందరూ సుఖసంతోషాలతో ఉండాలని పాటించే నీతి నిజాయితీ, నైతిక విలువలే సనాతన ధర్మమన్నారు.

## రూ.2000 నోట్లను ఆర్బీఐ ప్రాంతీయ కార్యాలయాల్లో మార్చుకోవచ్చు : శక్తికాంత్‌దాస్ కీలక ప్రకటన



**న్యూఢిల్లీ, అక్టోబరు 7:** రూ.2000 నోట్ల మార్పిడికి సంబంధించి పొడిగించిన గడువు ముగియనున్న నేపథ్యంలో ఆర్‌బిఐ కీలక ప్రకటన చేసింది. ఈ నెల 8వ తేదీ తర్వాత కూడా నోట్లను మార్చుకోవచ్చునని స్పష్టం చేసింది. అయితే ఈ వెసులుబాటు కేవలం ఆర్‌బిఐ ప్రాంతీయ కార్యాలయాల్లో మాత్రమే ఉంటుందని తెలిపింది. ఈ మేరకు ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత్ దాస్ వెల్లడించారు. ఈ యేడది మే 19న రూ.2 వేల నోట్ల ఉపసంహరణ ప్రక్రియను ప్రకటించే సమయానికి రూ.3.56 లక్షల కోట్ల విలువైన నోట్లు చలామణిలో ఉన్నట్లు తెలిపారు. ఇందులో 87 శాతం డిపాజిట్ల రూపంలో వచ్చాయన్నారు. రూ.2 వేల నోట్ల మార్పిడి గడువును తొలుత సెప్టెంబర్ 30 వరకు ఇచ్చారు. ఆ తర్వాత అక్టోబర్ 7 వరకు పొడిగించారు. అయితే 8వ తేదీ నుంచి ఆర్‌బిఐ ప్రాంతీయ కార్యాలయాల్లో నోట్లను మార్చుకునేందుకు వెసులుబాటు కల్పించింది. దాదాపు ప్రతి రాష్ట్ర రాజధానిలోను ఆర్‌బిఐ ప్రాంతాలయ కార్యాలయాలు ఉన్నాయని తెలిపారు. తపాలా శాఖ సేవలను కూడా వినియోగించుకోవచ్చునని చెప్పారు.

## బాలికపై నలుగురు పోలీసులు లైంగిక దాడి

### బాధితురాలి ఫిర్యాదుతో అరెస్ట్

**చెన్నై, అక్టోబరు 7:** నలుగురు పోలీసులు బాలికపై లైంగిక దాడికి పాల్పడ్డారు. బాధితురాలి ఫిర్యాదుతో వారిని సస్పెండ్ చేయడంతోపాటు అరెస్ట్ చేశారు. తమిళనాడులోని తిరుప్పి జిల్లాలో ఈ సంఘటన జరిగింది. ఒక బాలిక తన స్నేహితుడితో కలిసి బైక్‌పై వెళ్లింది. మద్యం తాగి ఉన్న నలుగురు పోలీసులు వారిని అడ్డుకున్నారు. బాలిక స్నేహితుడిని కొట్టారు. ఆ తర్వాత బాలికపై లైంగిక దాడికి పాల్పడ్డారు. మొబైల్ ఫోన్‌లో వీడియో రికార్డ్ చేశారు. దీని గురించి ఎవరికైనా చెబితే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. కాగా, అనంతరం బాధిత బాలిక ఆసుపత్రికి వెళ్లింది. పరీక్షించిన వైద్యులు ఆమెపై లైంగిక దాడి జరిగినట్లు పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఈ నేపథ్యంలో బాధితురాలి నుంచి ఫిర్యాదును స్వీకరించారు. ఈ సంఘటనపై పోలీస్ ఉన్నతాధికారులు స్పందించారు. బాలికపై లైంగిక దాడికి పాల్పడిన నలుగురు పోలీసులను శశికుమార్, శంకరపాండి, ప్రసాద్, సిద్ధార్థ్‌గా గుర్తించారు. వారిని సస్పెండ్ చేయగా తాజాగా ఆ నలుగురు పోలీసులను అరెస్ట్ చేశారు. పోక్సో చట్టంతో పాటు పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## బీహార్ తరహాలో రాజస్థాన్, చత్తీస్‌గఢ్‌లో కులాల సర్వే : సిఎం గెహ్లాట్



**రాయపూర్, అక్టోబర్ 7:** వచ్చే ఏడాది జరిగే లోక్‌సభ ఎన్నికలకు కీలకంగా భావిస్తున్న అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడుతుండడంతో కాంగ్రెస్ పార్టీ ఆయా రాష్ట్రాల్లో బీహార్ తరహాలో కులాలవారీ సర్వే జరిపించే అంశాన్ని ప్రధాన అస్త్రంగా చేసుకుంటోంది. ఈ మేరకు హామీలు గుప్పిస్తోంది. చత్తీస్‌గఢ్‌లో జరిగిన ర్యాలీలో రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్, కాంగ్రెస్ నేత ప్రియాంకగాంధీ వాద్రా సైతం కాంగ్రెస్ తిరిగి అధికారంలోకి వస్తే రాజస్థాన్, చత్తీస్‌గఢ్‌లో కులగణన జరిపిస్తామని హామీ ఇచ్చారు. కులగణన వ్యవస్థను తీసుకువస్తామని రాయ్‌పూర్‌లో జరిగిన కాంగ్రెస్ సదస్సులోరాహుల్ గాంధీ స్పష్టం చేశారు. అందుకు అనుగుణంగా ఇక్కడ కూడా కులగణన జరిపిస్తాం. జనాభా ఆధారంగా వ్యక్తుల పార్టిసిపేషన్ ఉండాలని మేము భావిస్తున్నాం. బీహార్ తరహాలోనే కుల ఆధారిత జనగణన నిర్వహణకు ఆదేశాలు ఇస్తాం అని గెహ్లాట్ తెలిపారు. చత్తీస్‌గఢ్‌లోని కాంకెర్‌లో గెహ్లాట్‌తో కలిసి పాల్గొన్న ర్యాలీలో ప్రియాంకగాంధీ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీకి తిరిగి అధికారం వస్తే రాష్ట్రంలో కులగణన చేపడతామని ప్రకటించారు. కాగా, జాతీయకులగణన చేపట్టాలని రాహుల్‌గాంధీ ఇప్పటికే డిమాండ్ చేశారు. గ్రేటర్ ద పాపులేషన్, గ్రేటర్ ది రైట్స్ అంటూ రాహుల్ నినాదం ఇచ్చారు. మరోవైపు, అసోం ముఖ్యమంత్రి హిమంత బిస్వాశర్మ సైతం రాష్ట్రంలోని స్వదేశీ ముస్లింల గ్రూపుల ప్రయోజనాల కోసం సామాజిక ఆర్థిక సర్వే నిర్వహించనున్నట్లు ప్రకటించారు. కాగా, కుల ప్రాతిపదికపై హిందువులను విభజించేందుకే విపక్ష పార్టీలు కులగణన డిమాండ్ చేస్తున్నాయంటూ బిజెపి తిప్పికొట్టింది. కులాల ఆధారంగా బిజెపి ఓటు బ్యాంకును కొల్లగొట్టే ఎత్తుగడగా బిజెపి చెబుతోంది.

## దోమలను ఆసుపత్రికి తీసుకొచ్చిన వ్యక్తి..షాకైన వైద్యుడు

**కోల్‌కతా, అక్టోబరు 7:** పశ్చిమ బెంగాల్‌లో డెంగీ కేసులు పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో భయాందోళనకు గురైన ఓ వ్యక్తి, తనను కుట్టిన దోమలను సేకరించి ఆసుపత్రికి తీసుకువచ్చాడు. దీంతో డాక్టర్‌తో సహా అక్కడున్నవారంతా ఆశ్చర్యపోయారు. ఈ ఘటన పూర్బా బర్ధమాన్ జిల్లాలో చోటు చేసుకుంది. మంగళకోట్‌కు చెందిన మన్సూర్ అలీ షేక్ అనే వ్యక్తి చిన్న వ్యాపారం చేసుకుంటూ జీవిస్తున్నాడు. అయితే తన దుకాణం పక్కన నిల్వ ఉన్న నీటిలో దోమల బెడద పెరిగింది. దీంతో అతడు భయంతో తనను కుట్టిన దోమలను సేకరించి ఓ ప్లాస్టిక్ కవర్‌లో వేసుకుని నేరుగా స్థానిక ఆసుపత్రికి వచ్చాడు. వాటిని వైద్యుడికి చూపి, ఈ దోమలను పరీక్షించి ముందస్తుగా తనకు సరైన వైద్యం చేయాలంటూ కోరాడు. దీంతో వైద్యుడు సహా అక్కడున్న వారంతా అవాక్కయ్యారు. ఈ ఘటనపై స్పందించిన స్థానిక అధికారులు తక్షణమే ఆ ప్రాంతాన్ని శుభ్రం చేయిస్తామని తెలిపారు. అంతేకాకుండా దోమలు వృద్ధి చెందకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటామని చెప్పారు.



## కెనడాలో కూలిన శిక్షణ విమానం: ముగ్గురు మృతి

**ఒట్టావా, అక్టోబరు 7:** కెనడాలోని బ్రిటిష్ కొలంబియా ప్రావిన్సులో ఓ శిక్షణ విమానం నేలకూలింది. ఈ ఘటనలో ముగ్గురు మృతి చెందారు. వీరిలో ఇద్దరు భారతీయులు ఉన్నారు. ఇక్కడి చిల్లివాక్ సిటీకి సమీపంలో ఈ ఘటన చోటు చేసుకుంది. శిక్షణలో ఉన్న పైపర్ పిఎ-34 సెనెకా లైట్ వెయిట్ ఎయిర్‌క్రాఫ్ట్ శనివారం ఒక్కసారిగా చెట్లు, పొదల్లోకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో ముంబైకి చెందిన అభయ్ గద్రూ, యశ్ విజయ్ రాముగడే మృతి చెందారని, వీరిద్దరూ ఒకే కుటుంబానికి చెందిన వారని స్థానిక మీడియా పేర్కొంది. ఈ ఘటనలో పైలట్లు మినహా ఎలాంటి హానీ జరగలేదని స్థానిక పోలీసులు ప్రకటించారు. ఈ ఘటనపై కెనడా ట్రాన్స్‌పోర్టేషన్ సేఫ్టీ బోర్డు విచారణ జరుపుతోంది. ప్రమాదం జరిగిన వెంటనే ఐదు అంబులెన్సులు ఘటనా స్థలికి చేరుకున్నాయి. అయితే ప్రమాదానికి గల కారణమేంటన్నది మాత్రం తెలియరాలేదు.

## పసుపు బోర్డు ఏర్పాటు చేస్తూ గెజిట్ జారీ

### చైర్‌పర్సన్ కాకుండా మరో 15 మంది సభ్యులు

**హైదరాబాద్, అక్టోబరు 7, ప్రభాతవార్త:** తెలంగాణలో జాతీయ పసుపు బోర్డు (నేషనల్ టర్మరిక్ బోర్డు)ను ఏర్పాటు చేస్తూ కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖ గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ మేరకు కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖ తాజాగా విడుదల చేసిన ఈ గెజిట్‌లో చైర్‌పర్సన్ కాకుండా మరో 15 మంది సభ్యులు బోర్డులో ఉంటారు. కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖచే నియమించబడిన అధికారి ఈ బోర్డుకు సెక్రటరీగా వ్యవహరిస్తారు. చైర్‌పర్సన్, సభ్యులను కేంద్ర ప్రభుత్వం నియమిస్తుంది. వీరి పదవీ కాలం మూడేళ్లు ఉంటుంది. కేంద్ర వాణిజ్య, వ్యవసాయ, ఆయుష్, ఫార్మాస్యూటికల్ విభాగాల నుండి ఒక్కొక్కరు సభ్యులు ఉంటారు. పసుపు ఉత్పత్తి చేస్తున్న రాష్ట్రాల నుండి ఒక్కొక్కరు చొప్పున ముగ్గురిని రొటేషన్ పద్ధతిలోను, పసుపును పండిస్తున్న ముగ్గురిని, పసుపు ఎగుమతి రంగంలో ఉన్న ఇద్దరిని రొటేషన్ పద్ధతిలో కేంద్రం నియమించనుంది. కాగా ఈ కమిటీలో స్పైసెస్ బోర్డు కార్యదర్శి, కోజికోడ్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ స్పైసెస్ రీసెర్చ్ డైరెక్టర్, గువాహటిలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (నైపర్) డైరెక్టర్, నేషనల్ మెడిసినల్ ప్లాంట్ బోర్డు చీఫ్ ఎగ్జిక్యూటివ్ అధికారి కూడా సభ్యులుగా వ్యవహరిస్తారు. వీరికి మాత్రం నిర్దిష్టమైన పదవీ కాలం అనేది ఏమీ ఉండదు. ఈ బోర్డు ప్రతి సంవత్సరం కనీసంగా రెండు సార్లు సమావేశం కావాల్సి ఉంటుంది. ఈ సమావేశానికి చైర్‌పర్సన్ అందుబాటులో లేకపోయినట్లయితే బోర్డులోని సీనియర్ వ్యక్తి అధ్యక్షతన నిర్వహించాల్సి ఉంటుందని నోటిఫికేషన్‌లో కేంద్రం స్పష్టం చేసింది.



## భరోసా కేంద్రాలతో మహిళలకు భరోసా: డిజిపి అంజనీకుమార్

**సంగారెడ్డి టౌన్, అక్టోబరు 7, ప్రభాతవార్త:** హింసకు, అన్యాయానికి గురైన మహిళలు, బాలికలకు సమగ్ర మద్దతు, సహాయాన్ని అందించేందుకు రాష్ట్ర పోలీసు శాఖ భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసిందని డిజిపి అంజనీకుమార్ పేర్కొన్నారు. శనివారం జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలో అరబిందో ఫార్మా ఫౌండేషన్ సహకారంతో 7వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో 2.45కోట్ల రూపాయలతో నూతనంగా నిర్మించిన భరోసా కేంద్రాన్ని అదనపు డిజిపి, జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్, జిల్లా ఎస్పీయం రమణకుమార్‌తో కలిసి డిజిపి భరోసా కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అరబిందో ఫార్మా ఫౌండేషన్ డైరెక్టర్, అరబిందో ఫార్మా లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్, వైస్ చైర్మన్ కె నిత్యానందరెడ్డి మాట్లాడుతూ సంగారెడ్డిలో భరోసా కేంద్రం ఏర్పాటు చేయడం మహిళలకు శుభపరిణామమన్నారు. భరోసా కేంద్రం ద్వార మహిళలకు, పిల్లలకు ఆశాజ్యోతిగా ఉపయోగపడుతుందన్నారు. 2016లో స్థాపించిన భరోసా కేంద్రంతో మహిళలు, పిల్లలకు సమగ్ర మద్దతు, సహాయం అందించి లక్ష్యంగా స్థాపించారని గుర్తు చేశారు. వైద్య, చట్టపరమైన, మానసిక, కౌన్సెలింగ్ మద్దతు లాంటి సేవల కరాల అత్యవసర, సాధారణ సేవలను అందిస్తోందని పేర్కొన్నారు.

## సంక్షేమాభివృద్ధిలో ఎపి నంబర్‌వన్

### రాష్ట్ర విద్యాశాఖ మంత్రి విడదల రజని



**విజయవాడ, అక్టోబరు 7, ప్రభాతవార్త ప్రతినిధి:** దేశంలోనే సంక్షేమాభివృద్ధిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమంతటికి దూసుకుని పోతుందని ఏపీ వైద్యఆరోగ్యశాఖా మంత్రి విడదల రజని స్పష్టం చేసారు. శక్తివంతంలేకుండా పేదరికాన్ని నిర్మూలించాలి, ప్రతి కుటుంబానికి మంచి జరగాలనే తమ సీఎం జగనన్న సంకల్పబలమే రాష్ట్రానికి అండ, దండ అన్నారు. కర్నాటకు చెందిన ఒక మీడియా గ్రూప్ బెంగుళూరులో దక్షిణ్ డైలాగ్స్ అనే కార్యక్రమాన్ని ప్రభుత్వ మాజీ సలహాదారులు ప్రఖ్యాత పాత్రికేయుడు వరవల ప్రభాకర్ సమన్వయంతో నిర్వహించారు. ఏపీ ఆరోగ్యశాఖా మంత్రి విడదల రజని, కర్నాటక మాజీ ఉపముఖ్య మంత్రి అశ్వత్ నారాయణ్, కర్నాటక రా ష్ట్ర ప్రస్తుత వైద్యఆరోగ్యశాఖా మంత్రి దినేష్ గుండూరావు, తమిళనాడు ఐటీ మం త్రి పి.తియాగరాజన్ తదితరులు ఈ ప్యానెల్ డిస్కషన్‌లో పాల్గొన్నారు. ఈ చర్చావేదికలో విడదల రజని ఉద్వేగంగా మాట్లాడుతూ విద్యా, వైద్యం, వ్యవసాయ, పారిశ్రామికరంగం, ఉపాధి, ఉద్యోగకల్పనా వ్యవస్థలో ఏపీ బలీయమైన కార్యచరణ అమలు చేసి లక్ష్యాలను సాధిస్తోందన్నారు. ప్రజల అవసరాలు జగనన్నకు బాగా తెలుసునన్నారు. సంక్షేమ పథకాలతో ఆర్థిక సమానత్వం సాధ్యమం అని జగనన్న నమ్మారన్నారు. పాఠశాల వ్యవస్థలో ఆధునిక విద్యావిధానం, డిజిటలైజేషన్, ఆంగ్ల మాధ్యమం, కార్పొరేషన్ విద్యాలయాలకు దీటైన రీతిలో ప్రభుత్వ పాఠశాలలు ఉన్నా యన్నారు. నాడు, నేడు పేరిట విద్యాలయాల నిర్మాణం, మౌలిక సదు పాయాలకు రూ.1700కోట్లు వరకు వ్యయం చేసారన్నారు. ఇంటి ముంగిటకే ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్‌తో తీసుకుని వెళ్లారు ప్రభుత్వ పాలనలో అనేక సంస్కరణలు వచ్చాయి, మహిళా భద్రత, అమ్మఒడి కార్యక్రమంతో పాటు నవరత్నాలు కార్యక్రమం పేరిట అనేక కార్యక్రమాలు అమలులో ఉన్నాయన్నారు. తమకు ఏ కష్టం వచ్చినా తమ ఇంటి కుటుంబసభ్యునిగా జగన్ నిలుస్తారనే నమ్మకం తమ రాష్ట్ర ప్రజల్లో ఉందన్నారు.

## మెక్సికోలో ఘోర బస్సు ప్రమాదం: 17 మంది మృతి

**మెక్సికో, అక్టోబర్ 7:** మెక్సికోలో ఘోర బస్సు ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రమాదం శుక్రవారం తెల్లవారు ఝామున జరిగింది. ఈ దుర్ఘటనలో సుమారు 17 మంది ప్రాణాలు కోల్పోయారు. వలస దారులతో వెళుతున్న బస్సు ఒక్కసారిగా హైవేపై అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ఘటనలో 17 మంది ప్రయాణికులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా మరో 25 మంది గాయపడ్డారు. యంత్రాంగం అక్కడికి చేరుకుని సహాయ చర్యలు చేపట్టింది. స్పందించిన స్థానికులు క్షతగాత్రులను వెంటనే సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ప్రమాద సమయంలో బస్సులో మొత్తం 55 మంది ఉన్నట్లు స్థానిక జిన్హు పత్రిక వెల్లడించింది. సమాచారం అందుకున్న అధికార



## దేశంలో కరోనా తాజా కేసులు -42

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, అక్టోబర్7:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 42 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,99,285కు చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,66,890మంది కోలుకోగా 361 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,32,034కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.82 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18 శాతంగా ఉంది.

## తెలంగాణలో బంతి పట్ల రైతుల ఆసక్తి

**హైదరాబాద్, అక్టోబరు 7, ప్రభాతవార్త:** తెలంగాణలోని బంతి పూల సాగు పట్ల రైతులు ఆసక్తి చూపుతున్నారు. మొక్కజొన్న వంటి పంటలకు బదులుగా పూల పెంపకాన్ని ప్రధానంగా బంతి పూల సాగును చేపడుతున్నారు. మార్కెట్‌లో పూలకు డిమాండ్ ఏర్పడి మంచి ధరలు రావడంతో ఆ దిశగా పలువురు మళ్లుతున్నారు. ప్రతీ పర్వదినాలు, ఫంక్షన్‌లో బంతి పూలతో ప్రత్యేకంగా అలంకరణ చేస్తుంటారు. ముఖ్యంగా తెలంగాణలో బతుకమ్మ, దసరా, దీపావళి, సంక్రాంతి లాంటి పండుగల వేళ గిరాకీ ఎక్కువగా ఉండే బంతి పూల తోటలు పెంచుతున్నారు. రంగారెడ్డి, పెద్దపల్లి, కరీంనగర్ తదితర జిల్లాల్లో బంతి పూల సాగు చేపడుతున్నారు.

# కన్నుల పండువగా గణనాధుని పుష్పపల్లకిసేవ

**కాణిపాకం, అక్టోబర్ 7 ప్రభాతవార్త:** కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామి దేవస్థానంలో జరుగుతున్న స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల ప్రత్యేక ఉత్సవాలలో భాగంగా శనివారం పుష్పపల్లకిసేవను వైభవోపేతంగా నిర్వహించారు. కాణిపాకం బ్రహ్మోత్సవాల ప్రత్యేక ఉత్సవాల్లో ముఖ్యమైన సేవల్లో పుష్పపల్లకిసేవ ఒకటి. ఈకార్యక్రమానికి శ్రీమతి.కె. బాగ్యలక్ష్మమ్మ, చిగరపల్లె, ఎన్. దామోదర్‌నాయుడు మరియు కుటుంబసభ్యులు కాకర్లవారిపల్లె , కె.మోహన్‌నాయుడు అండ్ బ్రదర్స్, చిత్తూరు, కీ॥శే॥ఆర్. శేషాద్రినాయుడు అండ్ బ్రదర్స్, వి.టి.రాజన్ బ్రదర్స్, తిరువణంపల్లె, కీ.శే.వి.టి రాజన్ బ్రదర్స్,తిరువణంపల్లె, ఎం.రామనాధనాయుడు, తిరువణంపల్లె, జి.కృష్ణమనాయుడు అండ్ సన్స్, అడపగుండ్లపల్లె, ఎ.నరసింహారెడ్డి అండ్ సన్స్,అగరంపల్లె, యం.రాజారెడ్డి అగరంపల్లె, యం.శ్రీరాములురెడ్డి అగరంపల్లె, యం.బాలకృష్ణారెడ్డి అండ్ కో చిత్తూరు, మొగిలీశ్వర ఏజన్సీస్ చిత్తూరు, జి.శేషయ్యానాయుడు అండ్ సన్స్ చిత్తూరు, రాధారాం బోర్‌వెల్స్ చిత్తూరు, బి. కుమరేం ద్ర చౌదరి,సి.ఎ.చిత్తూరు, యం.మనోహర్‌నాయుడు అండ్ బ్రదర్స్ అడపగుండ్లపల్లె, జి. ఆంజనేయులు నాయుడు అండ్ సన్స్ చింతగుంపలపల్లెలు ఉభయదారులుగా వ్యవహరించారు. ఈమేరకు వారు పగలు వరుస ఉభయం తీసుకురాగా ఆలయంలో స్వామివారి మూలవిరాట్‌కు ఘనంగా ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి చందనాలంకారం చేసి వివిధరకాల పుష్పాలతో అలంకరి ంచి ప్రత్యేక పూజలు చేసి ధూపదీప నైవేద్యాలను సమర్పించి భక్తులకు దర్శనం కల్పించారు. తిరిగి రాత్రి సిద్ధి, బుద్ధి సమేత గణనాధుని ఉత్సవమూర్తులను అలంకార మండపంలోవుంచి వేదపండితుల మంత్రోచ్ఛారణ నడుమ అర్చకులు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. అనంతరం వివిధ రకాల దేశీయ, విదేశీజాతి పుష్పాలు, రంగురంగుల విద్యుద్దీపాలతో దేదీప్యమానంగా భారీ ఎత్తున ఏర్పాటు చేసిన ప్రత్యేక పుష్పపల్లకిపై స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను అధిష్టింపజేసి మరోమారు ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం మంగళవాయిద్యాలు, కోలాటాలు, చెక్కభజనలు, పిల్లన గ్రోవులు తదితర సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శనల నడుమ కాణిపాకం పురవీధుల గుండా అంగరంగ వైభవంగా ఊరేగించారు. ఈసందర్భంగా భక్తులు నారి కేళ,కర్పూర హారతులతో మొక్కులను తీర్చుకున్నారు. పుష్పపల్లకి సేవను తిలకించడానికి వచ్చిన అశేష భక్తజనంతో కాణిపాకం కిక్కిరిసింది. రద్దీదృష్ట్యా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

అలాగే పుష్పపల్లకిసేవను పుసర్కరించుకుని ప్రధాన ఆలయంను వివిధ రకాల పుష్పాలు, పండ్లు, కూరగాయలు, అరటిచెట్లు, మామిడి తోరణాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు.

పుష్పపల్లకి సేవను తిలకించడానికి వచ్చిన అశేష భక్తజనం కాలక్షేపం నిమిత్తం ఉదయం నుండి రాత్రి వరకు పలు రకాల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆలయ ఈఓ వెంకటేశు, ఈఈ వెంకట నారాయణ,ఏఈఓలు ఎస్వీ,కృష్ణారెడ్డి, విద్యాసాగర్‌రెడ్డి, రవీంద్రబాబు, హేమమాలిని, హరిమాధవరెడ్డి, సూపరెండెంట్‌లు శ్రీధర్‌బాబు, కోదండపాణి, టెంపుల్ ఇన్స్‌పెక్టర్‌లు బాబు, సురేష్, స్థానిక సర్పంచ్ శాంతిసాగర్‌రెడ్డి, ఎంపీటీసీ సుధీర్‌లతో పాటు ఉత్సవ ఉభయదారులు, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం బ్రిజేష్ కుమార్ ట్రైబ్యునల్ పొడిగించడం

## రాష్ట్రానికి ఆమోద యోగ్యం కాదు: జలవనరుల మంత్రి అంబటి రాంబాబు

**విజయవాడ,అక్టోబరు7,ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్ర ప్రభుత్వం బ్రిజేష్ కుమార్ ట్రైబ్యునల్ పొడిగించడం ఏపీకి ఆమోద యోగ్యం కాదని ఏపీ జలశక్తివనరుల శాఖా మంత్రి అంబటి రాంబాబు స్పష్టం చేసారు..ఒంద్రం ఈ విషయంలో తీసుకున్న తప్పుడు నిర్ణయంపై న్యాయపోరాటం చేస్తామన్నారు, శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కృష్ణా జలాల వివాదం చాలా కాలం నుంచి జరుగుతుందన్నారు. 1976లో బచావత్ ట్రైబ్యునల్ ఇచ్చిన అవార్డు ప్రకారమే రాష్ట్రాలు నీటిని వినియోగం చేస్తున్నాయన్నారు. బ్రిజేష్ కుమార్ ట్రైబ్యునల్ ఇచ్చిన అవార్డు ప్రకారం ఏపీకీ నష్టం జరుగుతుందని సుప్రీం కోర్టులో పిటిషన్ వేసామన్నారు. కోర్టులో స్టే ఉన్నందున ట్రైబ్యునల్ ఇచ్చిన తదుపరి ఆదేశాలు అమలు కాలేదన్నారు. అవార్డు గెజిట్‌లోను ప్రచురణ చేయలేదన్నారు. బచావత్ ట్రైబ్యునల్ ఇచ్చిన అవార్డే తుది నిర్ణయమన్నారు. ఏపీకి 511 టీఎంసీలు, తెలంగాణాకు 299 టీఎంసీలు కేటాయించారని తెలిపారు. ఈ మేరకు రాష్ట్రానికి ఇచ్చిన ప్రతీ నీటి బొట్టును రక్షించుకుంటామన్నారు. ఏపీ, తెలంగాణాలకు న్యాయపరంగా రావాల్సిన నీటి వాటాలు ఇవ్వాల్సిందే నన్నారు. రాష్ట్రానికి రావాల్సిన చుక్కనీటిని కుడా వదులు కోమన్నారు. రాష్ట్ర హక్కులకు భంగం వాటిల్లుతున్న తరుణంలో ప్రభుత్వం చూస్తూ ఊరుకోదన్నారు. కేంద్ర ప్రభుత్వం బ్రిజేష్ కుమార్ ట్రైబ్యునల్ పొడిగించడంపై అభ్యంతరాన్ని వ్యక్తం చేస్తూ సీఎం జగన్ ప్రధాని నరేంద్రమోడీకి లేఖ రాసారన్నారు .కేంద్రమంత్రి అమిత్‌షాకు అన్ని అంశాలను సవివరంగా తెలిపారన్నారు. కృష్ణా జలాల్లో మన వాటాను మనమే వినియోగించుకుని తీరతామన్నారు. రాష్ట్రానికి సంబంధించిన హక్కుల సాధన కోసం జరిగే కృషిలో విపక్షాలు భాగం పంచుకోవు. తాము అధికారంలో ఉన్నప్పుడు అనుసరించిన అసమర్ధ



విధా నాలే ఇందుకు కారణమని అంగీకరించవన్నారు. సీఎం జగన్ నేతృత్వంలో ప్రతి అంశంలోను జరుగుతున్న కృషిపై బురద జల్లుతుంటాయన్నారు. రాష్ట్రా భ్యున్నతి అంశాలపై కేంద్రం దృష్టికి తీసుకుని వెళ్ళడానికి, సమస్యలను పరిష్కరించుకోవడానికి సీఎం జగన్ ఢిల్లీ వెళ్ళారన్నారు.



చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ నిరాహారదీక్ష వహించిన టిడిపి లీగల్ సెల్ న్యాయవాదులతో మాజీమంత్రి నెట్టెం రఘురామ్, మాజీ ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్

# దేశంలో అత్యంత నిజాయితీపరుడు చంద్రబాబు నాయుడు

## - మాజీమంత్రి నెట్టెం రఘురామ్, మాజీ ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్

**జగ్గయ్యపేట, అక్టోబర్ 7, ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ పిలుపు మేరకు ఒక నియంతపై పోరాటంలో నేను సైతం, కాంతితో క్రాంతి కార్యక్రమాలను పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున నిర్వహించారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేటలో శనివారం టిడిపి లీగల్ సెల్ న్యాయవాదులు చంద్రబాబుకు సంఘీభావంగా నిరాహార దీక్షలు వహించారు. జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీమంత్రి నెట్టెం రఘురామ్, టిడిపి జాతీయ కోశాధికారి, మాజీఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) నిరాహార దీక్షల శిబిరాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా రఘురామ్, రాజగోపాల్ మాట్లాడుతూ భారతదేశంలోనే అత్యంత నిజాయితీపరుడైన చంద్రబాబును అరెస్ట్‌చేయటం అంటే ప్రజాస్వామ్యాన్ని కాలరాయటమేనన్నారు. వ్యవస్థలను మేనేజ్ చేస్తూ చంద్రబాబును అరెస్ట్‌చేసి నెల రోజులు కావస్తున్నా హైకోర్టు, సుప్రీంకోర్టులలో ఇంత వరకు ఒక్క ఆధారం కూడా చూపలేకపోయారన్నారు. తండ్రి అధికారాన్ని అడ్డుపెట్టుకుని రూ.43 వేల కోట్ల ఆస్తులను పోగేసి పది సంవత్సరాల నుండి వ్యవస్థలను మేనేజ్‌చేసి విచారణకు కూడా రానివ్వకుండా ఒక నియంతగా మారిన జగన్మోహనరెడ్డి ప్రభుత్వం నిజాయితీ పరుడిని అరెస్ట్‌చేయటంపై ప్రజాస్వామ్యవాదులంతా ఆలోచించాలని కోరారు. కాగా దీక్షల్లో టిడిపి లీగల్‌సెల్ సభ్యులు అన్నెపాగ కాంతా రావు, కొల్లి మార్షల్‌స్టాలిన్, బద్దుల వెంకట్రామయ్య, యర్రమాసు ధనుంజయుడు, మార్కపూడి నాగేశ్వరరావు, రాయపూడి శ్రీనివాసరావు, దామాల సంతోష్, ఆలేటి కిషోర్, గోనుగుంట్ల శ్రీనివాసగౌడ్, కరణం నరసింహారావు, పసుమర్తి జగజ్జీవన్, బొద్దు శ్రీధర్, గెల్లా వైకుంఠేశ్వరరావు, సామినేని వెంకటేశ్వరరావు, గోనెల వెంకటేశ్వర్లు, మామాడిబత్తుల గోపీనాథ్, గండికోట శ్రావణ్‌కుమార్‌లతోపాటు మాజీ మండలపార్టీ అధ్యక్షులు వెలమాటి చంద్రమౌళి నిరాహార దీక్షల్లో పాల్గొన్నారు. పార్టీ నాయకులు శ్రీరాం చినబాబు, నెట్టెం శివరామ్, కట్టా వెంకట నరసింహారావు, మేకా వెంకటేశ్వర్లు, గింజుపల్లి రమేష్, ముల్లంగి రామకృష్ణారెడ్డి, కొఠారు సత్యనారాయణప్రసాద్, మైనేని రాధాకృష్ణ, కన్నెబోయిన రామలక్ష్మి, అమ్మనబోయిన రాణి, యలమంచిలి రాఘవ తదితర నాయకులు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు.

**తప్పుడు కేసులు పెట్టి ప్రజల్ని మోసగించలేరు:** రాజకీయకక్ష సాధింపులతో ప్రతిపక్ష పార్టీలపై తప్పుడు కేసులు పెట్టి ఇబ్బందులపాల్జేస్తున్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయని, ప్రజలు ఈ పాలకుల మాటలను నమ్మటం లేదని నియోజకవర్గ టిడిపి సమన్వయ కమిటి సభ్యులు శ్రీరాం ధనుంజయ అన్నారు. శనివారం రాత్రి పట్టణంలోని ఎన్‌టిఆర్ విగ్రహ కూడలి వద్ద పెద్ద సంఖ్యలో తరలివచ్చిన పార్టీ శ్రేణులతో కాంతితో క్రాంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. కాగడాలు, కొవ్వొత్తులు వెలిగించి తమ నిరసన వ్యక్తంచేశారు. చంద్రబాబు అక్రమ కేసునుండి బయటపడేవరకు తమ పార్టీ, యువజన, మహిళా విభాగాలు ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తూనే ఉంటాయని ధనుంజయ అన్నారు.

**జగ్గయ్యపేటలో 460 రోజులుగా కొనసాగుతున్న అన్నదాన మహాయజ్ఞం:** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలో టిడిపి జాతీయ కోశాధికారి, మాజీఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) జిల్లా టిడిపి అధ్యక్షులు నెట్టెం రఘురామ్ పర్యవేక్షణలో చేపట్టిన నిత్యాన్నదాన మహాయజ్ఞం శనివారం నాటికి 460వ రోజుకు చేరుకుంది. నిత్యం వేలాది రూపాయలు వ్యయంచేస్తూ రోజూవారి కూలీలు, పల్లెల నుండి పనుల కోసం వచ్చే కార్మికులు, కర్షకులు, విద్యార్థులు, నిరుపేద కుటుంబాలవారు, నిరాశ్రయులు, నిరుద్యోగులు, చిరు వ్యాపారాలు చేసుకునే పెట్టీవెండర్స్‌కు ఈ అన్నక్యాంటీన్ ఆకలి బాధను తీరుస్తోంది.

# టిడిపి నిరసనలతో వైఎస్సార్సీ నాయకులకు భయం పట్టుకుంది

## - ఉవ్వెత్తున ఎగసిపడుతున్న ఉద్యమంతో అల్లాడిపోతున్నారు - చంద్రబాబు అరెస్టు తర్వాత టిడిపి మరింత శక్తివంతమైంది - మీరు పెట్టే కేసులను ప్రజల కోసం పని చేస్తున్నందుకు ఇచ్చిన మెడల్స్‌గా భావిస్తున్నాం - రామగిరి నిరసన కార్యక్రమంలో పరిటాల శ్రీరామ్

## - దీక్షకు సంఘీభావం తెలిసిన గుండుమల తిప్పేస్వామి



**అనంతపురం, అక్టోబర్ 7 ప్రభాతవార్త బ్యూరో** ఒకటికాదు రెండు కాదు దాదాపు 25 రోజులుగా సాగుతున్న టీడీపీ ఉద్యమంతో వైసీపీ నాయకులకు భయం పట్టుకుందని ధర్మవరం నియోజకవర్గ ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ అన్నారు. రాప్తాదు నియోజకవర్గం, రామగిరి మండలంలో 25వ రోజు జరిగిన నిరసన దీక్షలో యాదవులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. యాదవ సాధికార సమితి ఆధ్వర్యంలో చంద్రబాబుకు మద్దతుగా దీక్షలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పరిటాల శ్రీరామ్ యాదవులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో ఎప్పుడూ లేని విధంగా ఏకధాటిగా 25 రోజులు పాటు నిరసన కార్యక్రమాలు జరిగిన సందర్భాలు రాష్ట్ర ప్రజలు ఎప్పుడూ చూడలేదన్నారు. టీడీపీ అధినేత చంద్రబాబు అరెస్టు తరువాత కేవలం పార్టీ శ్రేణులే కాకుండా అన్ని వర్గాల వారు పెద్ద ఎత్తున రోడ్డుపైకి వచ్చి నిరసనలు తెలియజేస్తున్నారన్నారు. ముఖ్యంగా పార్టీ నాయకులు ఎక్కడ వెనక్కు తగ్గకుండా ప్రభుత్వానికి నిరసనలు హోరు అంటే ఏంటో చూపించారన్నారు. ఎప్పుడూ బయటికి రాని వారు కూడా చంద్రబాబుకు మద్దతుగా రోడ్లపైకి రావడం మాకు ఆశ్చర్యంగా కనిపించిందని శ్రీరామ్ అన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ అంశంలో ఎలాంటి తప్పు చేయకున్నా ఆయన్ని అరెస్టు చేశారన్నారు. ఒక్క రామగిరి మండలంలోనే వందల సంఖ్యలో విద్యార్థులకు స్కిల్ డెవలప్‌మెంట్ కింద శిక్షణ ఇచ్చారన్నారు. రాష్ట్రంలో రెండు లక్షల మందికి ఉద్యోగాలు ఇచ్చారన్నారు.

లక్షల మందికి ట్రైనింగ్ ఇచ్చినట్లు శ్రీరామ్ తెలిపారు. ఇలా మంచి చేసిన వ్యక్తిని జైలుకు పంపించారని రాష్ట్రంలో అన్ని వర్గాల వారిని ఇబ్బంది పెడుతూ నాశనం చేస్తున్న జగన్ మాత్రం బయట ఉన్నారు. ధర్మవరం రాప్తాడు లాంటి ప్రాంతాల్లో ముస్లింలు కురబలు లాంటి బలమైన సామాజిక వర్గాలు ఏకమై రోడ్లపైకి రావడంతో ఎమ్మెల్యేలకు వణుకు పుట్టుకుందన్నారు. తమ భవిష్యత్తు ఏంటో తెలియక సతమతమవుతున్నారని శ్రీరామ్ అన్నారు. రాష్ట్రానికి 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉండి ఎంతో మంది చేసిన చంద్రబాబు జైలుకు వెళ్తే.. ఇక అనుక్షణం అవినీతి చేస్తూ ప్రజలకు ఇబ్బంది పెడుతున్న వైసీపీ నాయకులు ఎక్కడ ఉంటారో చూసుకోవాలన్న పవన్ కళ్యాణ వ్యాఖ్యలను శ్రీరామ్ ప్రస్తావించారు. వైసీపీనాయకుల పరిస్థితి రానున్న రోజుల్లో చాలా దయనీయంగా ఉండబోతోందని శ్రీరామ్ అన్నారు.

యుద్ధంలో దేశం కోసం పని చేసిన వారికి మెడల్స్ ఎలాగా వస్తాయో.. ప్రజల కోసం కష్టపడే రాజకీయ నాయకులకు కూడా కేసులు అలా వస్తున్నాయని శ్రీరామ్ వ్యాఖ్యానించారు. చంద్రబాబుకు ఇవాళ కోర్టులో న్యాయం జరగకపోవచ్చు కానీ రేపు కచ్చితంగా న్యాయం జరిగి తీరుతుందని అన్నారు. అప్పటి వరకు మన పోరాటాన్ని కొనసాగిద్దామని శ్రేణులకు పిలుపునిచ్చారు.

# శానంపూడికి దళిత బంధు సెగ - కాన్వాయ్‌ను అడ్డుకున్న మహిళలు

## - మద్దతు పలికిన ప్రతిపక్షాలు - అడ్డు తొలగించిన పోలీసులు



**పాలకీడు అక్టోబర్ 7 ప్రభాతవార్త** దళిత బంధు సెగ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డికి తగిలింది. శనివారం జాన్ పహాడ్ దర్గా వద్ద రూ.50లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసేందుకు వెళుతున్నాడన్న విషయం తెలుసుకున్న బొత్తలపాలెం గ్రామానికి చెందిన దళితులు భారీగా చేరుకొని కాన్వాయ్‌ను అడ్డుకునేందుకు విశ్వ ప్రయత్నం చేశారు. పోలీసులు, అధికార పార్టీ నాయకులు దళితులను అడ్డు తొలగించేందుకు కొద్దిసేపు కష్ట పడాల్సి వచ్చింది. ఎంపిపి భూక్య గోపాల్, సిపిఎం నాయకుల ఆధ్వర్యంలో దళిత మహిళలు ఒక్కసారిగా రోడ్డుమీద గందరగోళం సృష్టించారు. పోలీసులు వారిని అడ్డు తొలగించేందుకు నానా యాతలు పడ్డారు. సిఎం డౌన్ డౌన్ అక్రమార్కులకు దళిత బంధు ఇచ్చారంటూ నినాదాలు చేశారు. ఎస్ఐ లింగయ్య ఆధ్వర్యంలో పోలీసులు వలయంగా ఏర్పడి మహిళలను నెట్టివేసి కాన్వాయ్‌ను పంపించారు. ఈ కార్యక్రమంలో ప్రతిపక్ష పార్టీ నాయకులు, మహిళలు, దళితులు ఉన్నారు.

# 'కాంతితో క్రాంతి ట్విట్టర్‌లో 4వ స్థానం

**అమరావతి, అక్టోబర్ 7, ప్రభాతవార్త ప్రతినిధి:** తెదేపా జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు అరెస్టును ఖండిస్తూ తెదేపా శ్రేణులు చేపట్టిన 'కాంతితో క్రాంతి' కార్యక్రమానికి విశేష స్పందన వచ్చింది.. ఈ కార్యక్రమానికి సంఘీభావం తెలుపుతూ ట్విట్టర్ వేదికగా 'కాంతితో క్రాంతి' ఫర్ సిబిఎన్ అనే యాష్ట్యాగ్‌తో వేల సంఖ్యలో నెటిజన్లు ట్వీట్లు చేస్తున్నారు. చంద్రబాబు అరెస్టును తీవ్రంగా ఖండించారు. ఇపుడు ట్విట్టర్ ఇండియా వైడ్‌గా 4వ స్థానంలో ట్రెండ్ అయ్యింది.

# ఐటి, ఫార్మాతోపాటు మెడికల్ హబ్‌గా తెలంగాణ : మంత్రి హరీశ్‌రావు

## పల్లె, బస్తీ దవాఖానాలతో పేదలకు మెరుగైన వైద్యం

## ప్రభుత్వఫీజుతో సర్కార్, ప్రైవేటులో వైద్యవిద్య

**ఘట్‌కేసర్, అక్టోబరు 7, ప్రభాతవార్త:** వైద్య, ఔషధ రంగంలో తెలంగాణ రాష్ట్రం ముందుకు దూసుకువెళ్తుందని రాష్ట్ర ఆర్థిక, వైద్యఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖల మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. ఘట్‌కేసర్ మండలం వెంకటాపూర్‌లోని అనురాగ్ విశ్వవిద్యాలయంలో శనివారం నీలిమ ఇనిస్ట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (నిమ్స్) వైద్యకళాశాల ప్రారంభోత్సవం ఘనంగా జరిగి ంది. రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావు, కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డిలతో కలిసి వైద్యకళాశాలను ప్రారంభించారు. ఈసందర్భంగా ఏయూ అధికారులు, యాజమాన్యం, ప్రజాప్రతినిధులు, ఏయూ ఎన్ఎస్ఎస్ వాలీ ంటర్లు మంత్రులకు స్వాగతం పలికి పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు. మంత్రులు వైద్యకళాశాలలోని వివిధ విభాగాలను పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. ఈసందర్భంగా మంత్రి హరీష్‌రావు వైద్యవిద్యార్థుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు ఐదు వైద్య కళాశాలలు ఉండేవని, రాష్ట్ర వ్యాప్తంగా ఎయిమ్స్, ఈఎస్ఐలతో పాటు మరో 34 వైద్య కళాశాలలు ఏర్పడ్డాయని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఐటీ, మెడికల్, ఫార్మా రంగాల్లో విశేషమైన అభివృద్ధి సాధిస్తుందని, ప్రతి జిల్లాలో మెడికల్ కళాశాల ఏర్పాటు చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఉందని, వైద్య విద్య కోసం విద్యార్థులు ఇతర రాష్ట్రాలకు వెళ్లాల్సిన అవసరం లేదన్నారు. రాష్ట్రంలో 10 వేలకు పైగా మెడికల్ సీట్లు అందుబాటులో ఉన్నాయని, ప్రభుత్వ ఫీజుతోనే సర్కారు, 50 శాతం ప్రైవేటు వైద్యకళాశాల్లో వైద్యవిద్యను అభ్యసించవచ్చని ఆయన పేర్కొన్నారు. వైద్య విద్యను అభ్యసిస్తున్న మహిళా విద్యార్థుల సంఖ్య పెరుగుతుందని, కాన్సర్, కిడ్నీ, గుండె, ఊపిరితిత్తుల వంటి రోగాలతో ప్రైవేటు ఆసుపత్రిలో లక్షల రుపాయలు ఖర్చు చేసి చికిత్స చేయించలేని పరిస్థితి ఉందని, ప్రభుత్వం 10 వేల బెడ్స్ అసుపత్రులు ఏర్పాటు చేసిందన్నారు. అవయవమార్పిడిలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం నెంబర్‌వన్‌గా ఉందని, రాష్ట్రంలో ప్రజలకు ఆత్యాధునిక సౌకర్యాలతో మెరుగైన వైద్యసేవలు అందిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ వైద్యంతో ప్రైవేటు మల్లారెడ్డి, అనురాగ్ కళాశాలలు పోటీపడుతున్నాయని, అందుకు అనుగుణంగా నర్సింగ్ కళాశాలలు కూడా ఏర్పాటు అవుతున్నాయని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు, ఏరియాలో ఆసుపత్రుల్లో చికిత్స అందుతుండగా ఇప్పుడు గ్రామీణ ప్రాంతాల్లో పల్లె, పట్టణాల్లో బస్తీ దవాఖానాల ఏర్పాటుతో పేదప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందుతున్నాయని, అనురాగ్ నీలిమ సంస్థలో వైద్య విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు, అత్యాధునిక పరికరాలు కల్పించారని పూర్తి భరోసా ఉంటుందన్నారు. ఈసందర్భంగా ఏయూ సీఈఓ సూర్యదేవర నీలిమ మంత్రి హరీష్‌రావును సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఉదయం రోడ్డు మార్గాన వచ్చిన మంత్రి హరీష్‌రావు పలు ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొనాల్సి ఉండటంతో ఇక్కడి నుంచి ప్రత్యేక హెలిక్యాప్టర్‌లో బయలుదేరి వెళ్లారు. మంత్రుల పర్యటన స ందర్భంగా పోచారం ఐటీసీ, ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్లు వి.అశోక్‌రెడ్డి, ఎం.మహేందర్‌రెడ్డిలు భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో శాసనమండలి సభ్యులు దండె విఠల్, మేడ్చల్ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి, జడ్పీచైర్మన్ మలిపెద్ది శరత్‌చంద్రారెడ్డి, ఏయూ కులపతి యుబి.దేశాయ్, ఉపకులపతి ఎస్.రామచంద్రం, రిజిస్ట్రార్ బాలాజీ, మాజీ రిజిస్ట్రార్ సమీన్‌ఫాతిమా, నీలిమ వైద్యకళాశాల డీన్ ప్రసన్నలక్ష్మి, ఆసుపత్రి సీఓఓ ఎస్.నీలిమ, ఏఓ ప్రదీప్‌రెడ్డి, ఎగ్జామినేషన్స్ డీన్ ముత్తారెడ్డి, అడ్మిషన్స్ డీన్ మహిపతి శ్రీనివాస్‌రావు, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త చెన్నకేశ్ మల్లేశ, జవహర్‌నగర్ మేయర్ మేకల కావ్య, పోచారం, దమ్మాయిగూడ మున్సిపల్ చైర్మన్లు బోయపల్లి కొండల్‌రెడ్డి, ప్రణీతగౌడ్, వైఎస్‌చైర్మన్ నానావత్ రెడ్డియానాయక్, ఆర్‌బిఎస్ సమన్వయకర్త కొంతం అంజిరెడ్డి, సర్పంచ్ ఒరుగంటి వెంకటేశ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తిని పారిశ్రామిక హబ్‌గా మారుస్తున్న మధుసూదన్‌రెడ్డి

## ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 7 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తూ ఎల్ల వేళల్లో అందుబాటులో ఉంటూ సేవలందిస్తున్న శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డిని మళ్ళీ మళ్ళీ గెలిపించుకోవాలని ఎంఎల్‌సి డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం పిలుపు నిచ్చారు. శనివారం శ్రీకాళహస్తి మండలం రామానుజపల్లి దళిత కాలనీలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా వందలాది మంది తెలుగుదేశం మద్దతు దారులు వైకాపా తీర్థాన్ని స్వీకరించారు. ఆయనకు హారతులిచ్చి, మహిళలు, యువత పెద్ద ఎత్తున



సిపాయి సుబ్రమణ్యం సారధ్యంలో వైఎస్సార్సీలో చేరిన దళితులు

హాజరై స్వాగతించారు. శ్రీకాళహస్తి నియోజకవర్గాన్ని పారిశ్రామిక హబ్‌గా తీర్చి దిద్దిన ఘనత యువ శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డిది అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డితో చొరవగా ఉన్న మధుసూధనరెడ్డి నియోజకవర్గ అభివృద్ధి జరుగుతుందన్నారు. శ్రీకాళహస్తిని అంతర్జాతీయ పారిశ్రామిక వాడగా తీర్చి దిద్దుతున్న ఘనత శాసనసభ్యుడుదే అన్నారు. నియోజకవర్గాన్ని పారిశ్రామిక హబ్‌గా తీర్చి దిద్ది వేలాది మంది యువతకు ఉద్యోగవకాశాలు కల్పిస్తున్న నాయకుడు మధుసూదనరెడ్డి అన్నారు. శ్రీకాళహస్తి మండలంలో అపాచి, అల్యూమీనియంఫ్యాక్టరీ, చైనా కంపెనీలు, అమెరికన్ కంపెనీలు, బ్రిటన్ దేశం నుంచి భారీ పరిశ్రమల తీసుకురావటంలో పారిశ్రామిక వేత్తలకు సదుపాయాల కల్పనలో ఎంఎల్‌ఏ చొరవ వర్ణనాతీతం అన్నారు. రాబోవు ఎన్నికల్లో ఎప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజల కష్ట సుఖాల్లో పాలుపంచుకునే నాయకుడు కావాలని అది ఒక్క మధుసూధనరెడ్డిదే అన్నారు. ఇక ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నిరుపేదలకు విద్యనందించుటకు అమ్మవడి, ప్రజల ఆరోగ్యానికి అందించుటకు జగనన్న ఆరోగ్య సురక్ష, నవరత్నాలతో సర్వతోముఖాభివృద్ధి చేస్తున్నారన్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని ఏర్పేడు, శ్రీకాళహస్తి రూరల్, తొట్టంబేడు మండలాల్లో పారిశ్రమల ఏర్పాటుకు ఆయన పరుగులు తీస్తూ ఇతర ప్రాంతాలకు రావాల్సిన పరిశ్రమలను ముఖ్యమంత్రిని ఒప్పించి సాధిస్తున్నారని సిపాయి సుబ్రమణ్యం అన్నారు. ఆయన నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి కల్పిస్తున్నట్లు డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం అన్నారు. రాబోవు ఎన్నికల్లో గతం కన్నా రెట్టింపు మెజారిటితో మధుసూధనరెడ్డి గెలుపు ఖాయమనే భరోసా వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన సీనియర్ తెలుగుదేశం నాయకుల్లో బాపన వెంకటేష్, మచ్చల రత్నయ్య, కొల్లం చెంచురత్నం, బి.పోలయ్య, టి.వెంకటరామయ్య, పి.రమణయ్య, వి.సుధాకర్ తదితరులు ఉన్నారు.

# విద్యార్థులను అడ్డం పెట్టుకుని నీచ రాజకీయాలు

## సీఎం కెసిఆర్‌కు రేవంత్‌రెడ్డి బహిరంగ లేఖ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 7:** విద్యార్థులను అడ్డం పెట్టుకొని కెసిఆర్ రాజకీయాలు చేసే స్థితికి దిగజారారని పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి ఆరోపించారు. ప్రభుత్వ పాఠశాలల్లోని మధ్యాహ్నం భోజనం పథకంలో లోపాలను ఎత్తి చూపుతూ సిఎం కల్వకుంట్ల చంద్రశేఖరరావుకు బహిరంగ లేఖ రాశారు. ఆ లేఖలో సవాలక్ష సమస్యలతో మిడ్ డే మిల్స్ అభాసుపాలు అవుతుందన్నారు. ప్రభుత్వం ఇవేమీ పట్టించుకోకుండా సిఎం బ్రేక్ ఫాస్ట్ అంటూ హడావుడి చేశారని అంటూ ఈ పథకాన్ని సమర్థంగా అమలు చేయా లని రేవంత్ డిమాండ్ చేశారు.

# ఉనికి పోతోందని.. ఊపిరి పోయాలని! ఆత్మీయులతో జెసి మాటా మంతీ!

**యాడికి(తాడిపత్రి),అక్టోబరు7, ప్రభాతవార్త:** ఒకప్పుడు యాడికి మండలం రాజకీయంగా జేసీ కుటుంబానికి పెట్టనికోటలా ఉండేది. క్రమంగా ఆ కోటకు బీటలువారి గత సాధారణ ఎన్నికల్లో వీరి ప్రత్యర్థులు 2 వేలకు పైగా ఆధిక్యత సాధించేలా పరిస్థితులు తారుమారయ్యాయి. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆ పరిస్థితి మరింత దిగజారింది. మండల స్థాయిలో దిశానిర్దేశం చేసే నాయకుడు లేకపోవడం, యాడికి సెక్టార్‌లో వారికి మద్దతుగా నిలబడి నడిపించే నాయకుడు లేకపోవడం, రాయలచెరువు సెక్టార్‌లో ఓ సామాజిక వర్గానికి చెందిన నాయకులదే ఆధిపత్యం కావడంతో సామాన్య జనాలే గాక, కార్యకర్తలు కూడా క్రమంగా దూరమవుతూ వస్తున్నారు. యాడికిలో తమ ఉనికిని నిలబెట్టుకోవడానికి నడుం బిగించిన జేసీ సోదరులు



జెసికి ముస్లిం సోదరుల ఆత్మీయ సత్కారం

తమకు నమ్మినబంటు అయిన చవ్వా గోపాల్‌రెడ్డికి మండల వ్యాప్త పగ్గాలు అప్పచెప్పే యోచనను అమలు పరుస్తున్నారని కొందరు ఆ పార్టీ నాయకులే అభిప్రాయ పడుతున్నారు. అంతేగాక మొన్న చవ్వాగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన 'బాబుకు తోడుగ్గా కార్యక్రమానికి ఆరోగ్యం సహకరించకపోయినా ప్రత్యేక ఆహ్వానితులుగా జేసీ దివాకర్‌రెడ్డి హాజరవడం, అనంతరం చవ్వా ఆధ్వర్యంలో ఆర్యవైశ్య సంఘ పెద్దలను, ముస్లిం మతపెద్దలను ప్రత్యేకంగా కలవడం, గ్రామాల్లో పూర్వం తనకు స్వచ్ఛందంగా మద్దతుగా నిలిచిన ఆత్మీయులను కలవడం వంటి చర్యలు మండల వ్యాప్త చర్చకు దారి తీశాయి. ఉనికిని కోల్పోతున్న తరుణంలో జేసీ రంగప్రవేశం వారి వర్గానికి, తెదేపాకు ఊపిరి పోసేలా ఉందని పలువురు అభివర్ణిస్తున్నారు. 30 ఏళ్ల రాజకీయ జీవితంలో తనకంటూ ప్రత్యేక వర్గాన్ని సృష్టించుకున్న జేసీ దివాకర్‌రెడ్డి ఆ తరం నాయకులను కలసి తమ బలాన్ని పెంచుకునే ప్రయత్నం చేస్తుండటం చర్చనీయాంశంగా మారింది. అందులో భాగంగానే జేసీ ప్రభాకర్‌రెడ్డి ప్రత్యేకంగా లక్ష్మణ్‌ను, నాగశేఖర్, మధురాజు తదితరు బీసీ, ఎస్సీ నేతలను ప్రోత్సహిస్తున్నారనే వాదనలు వినిపిస్తున్నాయి. మరో వైపు ఇటీవల చంద్రబాబు అరెస్టుకు నిరసనగా యాడికిలో నిర్వహించిన సభలో జేసీ ప్రభాకర్‌రెడ్డి..ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన తన నమ్మినబంటు గండికోట లక్ష్మణ్‌ను మండల నాయకునిగా అభివర్ణించాడు.

# సిఎంఆర్ ఆధ్వర్యంలో వరంగల్ ఫ్యాషన్ ఐకాన్-2023

## కోడం కన్వెన్షన్‌లో బ్యూటీ పీజియెంట్(ర్యాంప్ వాక్)

**విశాఖపట్నం, అక్టోబర్ 23, ప్రభాతవార్త** మన వరంగల్‌లో బ్యూటీ పేజెంట్ అడిషన్స్ అక్టోబర్ 6న వి-గ్రాండ్ హోటల్‌లో ఘనంగా జరిగినది వందలాది మంది సామన్యా ప్రజలు హాజరయ్యి ర్యాంప్ వాక్ చేసి తమ ప్రతిభను చూపించారు నిర్వహకులు వారిలో కొందరిని ఎంపిక చేశారు. ఎంపికైన వారితో అక్టోబర్ 8వ తేదదీన కోడం కన్వేన్షన్ సెంటర్ నందు సాయంత్రం 4గంటల నుంచి బ్యూట ఈపేజెంట్ (ఫైనల్స్ ర్యాంప్ వాక్) సిఎంఆర్ ఆధ్వర్యంలో నిర్వహించి నాలుగువిభాగాలలో 1.మిస్టర్ సి ఎం ఆర్, 2.మిస్ సి ఎం ఆర్ 3. సి ఎం ఆర్ ప్రిన్సి, 4.సిఎంఆర్ ప్రిన్సెస్ గా జరుగును ఈఫ్యాషన్ సోలో గెలుపొందిన విజేతలకు సిఎంఆర్ వారు మొదటి బహుమతి 20,000/. రెండవ బహుమతి 10,000/-.మూడవ బహుమతి 6,000/- ఇవ్వటం జరుగుతుంది. పాల్గొన్నవారికి ప్రశంసా పత్రం అందజేయడం జరుగుతుంది ప్రదేశం కోడం కన్వెన్షన్ వరంగల్ , అక్టోబర్ 8వ తారీఖు, సమయం సాయంత్రం 4గంటలకు మరిన్ని వివరాలకు సంప్రదించాల్సిన నెంబర్ 916099010.

## పబ్ నుంచి మామూళ్ల వసూలు బాగోతం

# ఇన్‌స్పెక్టర్, ఎస్ఐ, హోంగార్డుకు ఏసిబి నోటీసులు

**హైదరాబాద్, అక్టోబరు 7, ప్రభాతవార్త:** బంజారాహిల్స్‌లోని స్కై లాంజ్ అనే పబ్ నుంచి మామూళ్లు వసూలు చేసే విషయమై దాని యజమానిని బెదిరించడంతో పాటు అక్రమ కేసు నమోదు చేసి స్టేషన్‌లో నిర్బంధించిన ఘటన నకు సంబంధించి ఇన్‌స్పెక్టర్ నరేందర్, ఎస్ఐ నవీన్ రెడ్డి, హోంగార్డు హరికి ఏసిబి తాఖీదులు జారీ చేసింది. సం చలనం రేపిన ఈ ఘటన శుక్రవారం వెలుగు చూడడం తెలిసిందే. దీనిపై నిగ్గు తేల్చేందుకు ఏసిబి అధికారులు శుక్రవారం నాడు 20 గంటల పాటు బంజారాహిల్స్ పోలీసు స్టేషన్‌లో సోదాలు నిర్వహించడం విదితమే. ఈ ఘటనకు సంబంధించి ఇన్‌స్పెక్టర్ నరేందర్, ఎస్ఐ నవీన్ రెడ్డి, హోంగార్డు హరిపై ఏసిబి అధికారులు కేసు నమో దు చేశారు. దీనిపై శనివారం నాడు ఈ ముగ్గురిని ఉస్మానియా ఆసుపత్రికి తరలించి వైద్య పరీక్షలు నిర్వహించి ఆ నక నాంపల్లిలోని ఏసిబి కార్యాలయానికి తరలించారు. అక్కడ ఇన్‌స్పెక్టర్ నరేందర్, ఎస్ఐ నవీన్ రెడ్డి, హోంగార్డు హరికి ఏసిబి అధికారులు తాఖీదులు జారీ చేసి సోమవారం నాడు విచారణ ఇవ్వాలని, విచారణకు హాజరు కావాల ని ఆదేశించారు. ఇదే సమయంలో శుక్రవారం అర్ధరాత్రి సమయంలో ఏసిబి అధికారులు స్కై లాంజ్ నిర్వాహకు డిని పిలిపించి వాంగ్మూలం తీసుకున్నారు. ఈ సందర్భంగా అతను పోలీసులు తనను ఎలా వేధించిందనేది చెప్పాడని సమాచారం. మరోవైపు ఈ ఘటనపై సిటీ పోలీసు విభాగం అంతర్గతంగా విచారణ చేబట్టింది.

## బిఆర్ఎస్ నేతల హెలికాప్టర్ పర్యటనలపై

## ఇసికి ఫిర్యాదు చేస్తా: షబ్బీర్‌అలీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 7:** ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఇచ్చి... ముఖ్యమంత్రి కెసిఆర్‌కు కాంగ్రెస్ రాజకీయ భిక్ష పెట్టిందని ఆ పార్టీ నేత షబ్బీర్ అలీ అన్నారు. ఒకవేళ కాంగ్రెస్ దొర్లన్యం చేసి ఉంటే... తెలంగాణ ఉద్యమం జరిగేదే కాన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ బిఆర్ఎస్ నేతలపై విమర్శలు గుప్పించారు. కెసిఆర్,హరీశ్,కవిత కోసం 4 హెలికాప్టర్లు తీసుకున్నారు. ఎవరి డబ్బులతో వాటిలో తిరుగుతున్నారో ఈసీ తేల్చాలని ఆయన కోరారు. బిఆర్ఎస్ నేతల హెలికాప్టర్ పర్యటనలపై ఈసీకి ఫిర్యాదు చేస్తానని తెలిపారు. బిఆర్ఎస్ సభలకు ప్రజలు రావడం లేదని, డబ్బులిచ్చి,బలవంతంగా సభలకు తీసుకొస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్‌లో ఎవరికీ ఇంకా టికెట్ ఖరారు కాలేదని, ఖరారు కాకుండానే ఎలా అమ్ముకుంటారని షబ్బీర్ అలీ ప్రశ్నించారు. కానీ, ఇప్పుడు బిఆర్ఎస్ ప్రభుత్వం మాత్రం ప్రజలు ఆందోళన చేయకుండా అణచివేస్తోందని ఆరోపించారు.

# సిఎం అల్పాహార పథకం ఎన్నికల కోసమే..

## మధ్యాహ్న భోజన పథకానికి నిధులు సక్రమంగా ఇవ్వాలి: ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర కమిటీ

**హైదరాబాద్, అక్టోబరు 7, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సీఎం అల్పాహార పథకం కేవలం ఎన్నికల కొరకు మాత్రమేనని అఃల భారత విద్యార్థి ఫెడరేషన్(ఏఐఎస్ఎఫ్) విమర్శించింది. ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం పథకానికి సరిగా నిధులు ఇవ్వకుడా, కార్మికుల సమస్యలు పరిష్కరించనీ ప్రభుత్వం ఉదయమే అల్పాహారాన్ని ఏ విధంగా.. ఎవరి ద్వారా అందిస్తారో చెప్పాలని సంఘం రాష్ట్ర అధ్యక్షులు కసిరెడ్డి మణికంఠ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి పుట్టా లక్ష్మణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నియోజకవర్గంలో ఒక పాఠశాలలో మాత్రమే ప్రారంభం చేసి దసరా తరువాత అన్ని పాఠశాలల్లో అమలు చేస్తామనడం సరికాదన్నారు. ఇది కేవలం ఎన్నికలకు ముందు ప్రభుత్వం ఆడుతున్న డ్రామా అని .. రాష్ట్రంలో ఉన్న అన్ని పాఠశాలల్లో అల్పాహార పథకాన్ని అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే మధ్యాహ్న భోజన కార్మికులు తమ సమస్యలను పరిష్కరించాలని సమ్మె చేయడం వల్ల రాష్ట్ర వ్యాప్తంగా అనేక పాఠశాలల్లో ఉపాధ్యాయులు విద్యార్థులు కలిసి మధ్యాహ్న భోజనం వంట చేస్తున్నారని.. ఇంకా వారి సమస్యను పరిష్కరించకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడవద్దని హెచ్చరించారు.

# సిపిఎస్‌ను రద్దు చేయాలి

## 3 లక్షల కుటుంబాల ఎదురుచూపు

## మంత్రి కెటిఆర్‌కు సిపిఎస్ యూనియన్ విజ్ఞప్తి

**హైదరాబాద్, అక్టోబరు 7, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ స్కీమ్‌ను అమలు చేయాలని సీపీఎస్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు ఐటీ, మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్‌కు సీపీఎస్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు స్థితప్రజ్ఞ శనివారం విజ్ఞప్తి చేసి వినతిపత్రం సమర్పించారు. మంత్రిని కలిసిన వారిలో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్వల్ శ్రీకాంత్ ఉన్నారు. రాష్ట్రంలో కాంట్రీబ్యూటరీ పెన్షన్ స్కీమ్(సీపీఎస్)ను రద్దు చేసి పాత పెన్షన్ స్కీమ్‌ను అమలు చేయాలని మంత్రి కేటీఆర్‌ను కోరారు. సీపీఎస్ రద్దు.. పాత పెన్షన్ స్కీమ్ అమలుపై పూర్తి వివరాలను మంత్రికి సమర్పించినట్టు స్థితప్రజ్ఞ తెలిపారు. సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ స్కీమ్ అమలు అవుతున్న రాష్ట్రాల గురించి వివరాలు మంత్రి అడిగి తెలుసుకున్నారని చెప్పారు. సీపీఎస్ రద్దు కోసం రాష్ట్రంలో సుమారు 3 లక్షల కుటుంబాలు ఎదురు చూస్తున్నాయని వారు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. ఎన్నికల లోపు ఈ అంశంపై సీఎం కేసీఆర్ నిర్ణయం తీసుకునేలా చూడాలని మంత్రి కేటీఆర్‌ను కోరారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులవి ప్రతి ఏటా రూ. 2000 కోట్లు షేర్‌మార్కెట్‌లోకి వెళ్తున్నాయని.. పాత పెన్షన్ అమలు వల్ల ఇప్పటికప్పుడు రాష్ట్ర ప్రభుత్వానికి నయాపైసా భారం ఉండదని మంత్రి దృష్టికి తీసుకొచ్చినట్టు యూనియన్ నాయకులు తెలిపారు.

# దేశానికే ఆదర్శం తెలంగాణ పోలీసు


నూతన పోలీసు స్టేషన్ భవన్‌ను ప్రారంభిస్తున్న హోంమంత్రి మహమూద్ అలీ తదితరులు

## హోంమంత్రి మహమూద్ అలీ

## కడ్తాల్ ఆధునిక పోలీస్ భవనం ప్రారంభించిన మంత్రి మహమూద్‌అలీ, డిజిపి అంజనీకుమార్

## ఫ్రెండ్లీ పోలీసింగ్, శాంతిభద్రతలే లక్ష్యంగా తెలంగాణ పోలీస్

**కడ్తాల్, అక్టోబరు 7 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన అత్యాధునిక పోలీస్ స్టేషన్ భవనాన్ని శనివారం తెలంగాణ రాష్ట్ర హోంశాఖ మంత్రి మహమూద్ అలీ, డిజిపి అంజనీకుమార్, సైబరాబాద్ పోలీస్ కమిషనర్ స్టీఫెన్ రవింద్ర, నాగర్‌కర్నూల్ ఎంపి శ్రీరాములు, కల్వకుర్తి ఎమ్మెల్యే గుర్క జైపాల్‌యాదవ్ తదితరులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా హోంమంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజల ధన, మాన ప్రాణాల రక్షణలో విధి నిర్వహణలో తెలంగాణ పోలీస్‌శాఖ దేశానికే ఆదర్శంగా నిలిచిందని తెలంగాణ రాష్ట్ర హోంశాఖ మంత్రి మహిమూద్ అలీ అన్నారు. ప్రజల ఆస్తులను మానాలను, ప్రానాలను కాపాడడంలో తెలంగాణ పోలీస్‌శాఖ కీలకపాత్ర పోషిస్తుందన్నారు. ఫార్ఛ్యూన్ బటర్‌ప్లై సిటి సహకారంతో సుమారు 9 వేల స్క్వయర్ ఫీట్ స్థలంలో రూ. 2 కోట్ల వ్యయంతో కడ్తాల్‌లో నూతనంగా నిర్మించిన పోలీస్ స్టేషన్ భవనాన్ని ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. కడ్తాల్ పోలీస్ స్టేషన్‌లో ఆధునిక సాంకేతికతను వినియోగించుకుని కేసుల సత్వర పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు ఉన్న పోలీస్ వ్యవస్థకు, ఇప్పుడున్న పోలీస్ వ్యవస్థకు చాలా వ్యత్యాసం ఉందన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు తెలంగాణ పోలీస్ వ్యవస్థను ప్రక్షాళన చేసి దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దారన్నారు. తెలంగాణ పోలీస్ శాఖకు భారీ బడ్జెట్‌ను కేటాయిస్తూ మౌలిక సదుపాయాలకు తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. పోలీసులు తీసుకుంటున్న చర్యలతో ప్రజల మనసులలో భద్రతాభావం ఏర్పడిందన్నారు. ఫ్రెండ్లీపోలీస్ వ్యవస్థ, శాంతి భద్రతలే లక్ష్యంగా తెలంగాణ పోలీస్ ముందు స్థాయిలోఉందని కితాబునిచ్చారు. ఎక్కడైతే శాంతి భద్రతలు బాగుంటాయో అక్కడికే పెట్టుబడులు ఎక్కువగా వస్తాయని తద్వారా ఉద్యోగ కల్పన జరుగుతుందన్నారు. శాంతి భద్రతలను కాపాడడంలో ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మెరుగైన పోలీసింగ్ కోసం ప్రభుత్వం పోలీస్‌శాఖకు పోలీస్ భవనాలు, వాహనాలు, మ్యాన్ పవర్, వెల్ఫేర్ తదితర సహాయ సహకారాలు అందిస్తుందన్నారు.

రాష్ట్రంలో ఐటి, సైబర్ నేరాలను అరికడుతున్నట్లు తెలిపారు. దేశంలో ఎక్కడాలేని భద్రత మన తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే కొనసాగుతుంనద్నారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర డిజిపి అంజనికుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల శాంతిభద్రతలను కాపాడడంలో కృత నిశ్చయంతో ఉందన్నారు. ముఖ్యంగా మహిళల భద్రత కొరకు టాప్ ప్రయారిటీ ఇచ్చిందన్నారు. అధునాతన పోలీస్ భవనంలో అన్ని రకాల సదుపాయాలు ఉన్నాయన్నారు. అనంతరం ఎంపి రాములు మాట్లాడుతూ కడ్తాల్‌లో ఆధునిక సదుపాయాలతో నూతన పోలీస్ స్టేషన్ భవనాన్ని నిర్మించం చాలా సంతోషంగా ఉందన్నారు. రాష్ట్రంలో చాలా సంతోషంగా ఉందన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం అనేక విప్లవాత్మక చర్యలు చేపట్టినట్లు తెలిపారు. శాంతి భద్రతలను కాపాడడంలో రాష్ట్ర పోలీసులు ముందంజలో ఉన్నారన్నారు. ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్య మంత్రి కెసిఆర్ కృషితో రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖ నడుం బిగించిందని పేర్కొన్నారు. దేశంలో ఎక్కడా లేని భద్రత మన తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే కొన సాగుతుందన్నారు. తెలం గాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత మెరుగైన పోలీసింగ్ కోసం ప్రభుత్వం పోలీస్ శాఖకు అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తుందన్నారు. సిసిటివి కెమెరాలు ఏర్పాటు చేయడంలో నేరాలను నియంత్రించడంలో తెలంగాణ పోలీసులు పూర్తిగా విజయవంతమయ్యారన్నారు. అనంతరం కడ్తాల్ పోలీస్ స్టేషన్ నిర్మాణానికి సహాయ సహకారాలు అందించిన ఫార్ఛ్యూన్ బటర్‌సై సిటి మేనేజింగ్ డైరెక్టర్ అండ్ ఛైర్మన్ బి. శేషగిరిరావుని హోంమంత్రి మహమూద్ అలీ సత్కరించారు. హోంమంత్రి మహమూద్ అలీని కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, ఎంపి రాములు, డిసిపి నారాయణరెడ్డిలు సత్కరించారు.

కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర హోంశాఖ మంత్రి మహమూద్ అలీ, నాగర్‌కర్నూల్ ఎంపి రాములు, కల్వకుర్తి ఎమ్మెల్యే గుర్కజైపాల్ యాదవ్, ఫార్ఛ్యూన్ బటర్‌ప్లై సిటి మేనేజింగ్ డైరెక్టర్ అండ్ ఛైర్మన్ బి. శేషగిరిరావు, ఈడి రమేష్, కడ్తాల్ మండల జడ్పీటిసి జర్పుల దశరథనాయక్, వైస్ ఎంపిపి ఆనంద్, డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్‌గుప్తా, కడ్తాల్ సర్పంచ్ లక్ష్మి నరసింహారెడ్డి, ఉపసర్పంచ్ రామకృష్ణ, సింగిల్ విండో ఛైర్మన్ వెంకటేష్, ఎంపిటిసి సభ్యులు గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, రైతు సమన్వయ కమిటి మండల అధ్యక్షులు జోగువీరయ్య ఇతర నాయకులు పాల్గొన్నారు. పోలీస్‌శాఖ తెలంగాణ రాష్ట్ర డిజిపి అంజనీకుమార్, సైబరాబాద్ పోలీస్ కమిషనర్ స్టీఫెన్ రవింద్ర, ఐపిఎస్, శంషాబాద్ డిసిపి నారాయణరెడ్డి, శంషాబాద్ ఏడిసిపి రామ్‌కుమార్, షాద్‌నగర్ ఎసిపి రంగస్వామి, కడ్తాల్ ఎస్‌హెచ్‌ఓ హరిశంకర్‌గౌడ్, కడ్తాల్ నూతన ఎస్‌హెచ్‌ఓ శివప్రసాద్, ఆమన్‌గల్ ఎస్‌హెచ్‌ఓ వెంకటేశ్వర్లు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## నెహ్రూ జూలాజికల్ పార్కులో విషాదం

# ఏనుగు దాడిలో జంతు సంరక్షకుడు మృతి


ఏనుగు దాడిలో మృతి చెందిన పాతబస్తీకి చెందిన యానిమల్ కీపర్ షైబాజ్

**హైదరాబాద్ (చార్మినార్), అక్టోబరు 7, ప్రభాతవార్త :** హైదరాబాద్ పాతబస్తీ బహదూర్‌పుర శివారులో ఉన్న నెహ్రూ జూలాజికల్ పార్కులో శనివారం సాయంత్రం విషాదం చోటు చేసుకుంది. విధి నిర్వాహణలో ఉన్న యానిమల్ కీపర్ (జంతు సంరక్ష కుడు)పై అకసా త్తుగా జూపార్కులోని ఓ విజయ్ అనే మగ ఏనుగు దాడి చేయటంతో తీవ్ర గాయాల పాలై ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో మృతి చెందాడు.ఏనుగు దాడిలో యానిమల్ కీపర్ షైబాజ్ మృతి చెందటంలో జూపార్కుకు చెందిన ఉద్యోగులు,యానిమల్ కీపర్లు విషాదంలో మునిగి పోయారు. జూపార్కుసిబ్బంది, బహదూర్‌పుర పోలీస్ స్టేషన్ అడిషనల్ ఇన్‌స్పెక్టర్ శ్రీశైలం కథనం ప్రకారం..పాతబస్తీ కిషన్‌బాగ్ ప్రాంతానికి చెందిన మహ్మద్ ఇజాజ్ కుమారుడైన షైబాజ్ (25) గత రెండు సంవత్సరాలు నుంచి జూపార్కులో యానిమల్ కీపర్‌గా విధులు నిర్వహిస్తు న్నాడు.ప్రస్తుతం జూపార్కు క్వార్టర్స్‌లో నివాసం ఉంటున్న యానిమల్ కీపర్ షైబాజ్ జూపార్కు లోని విజయ్ మగ ఏనుగుకు జంతు సంరక్షకుడిగా పని చేస్తున్నాడు.ప్రతీ రోజు మాదిరిగానే షైబాజ్ శనివారం జూపార్కులోని విధులకు హాజరయ్యాడు.మీరాలం చెరువు ఆనుకుని ఉన్న జూపార్కు బహిరంగ ప్రదేశంలో ఏనుగులు ఉన్నాయి.కాగా శనివారం మధ్యాహ్నం మూడు గంటల సమయంలో యానిమల్ కీపర్ (జంతు సంరక్షకుడు) షైబాజ్ ఏనుగులు వద్ద విధులు నిర్వహిస్తున్నాడు. అదే సమయంలో విజయ్ మగ ఏనుగు యానిమల్ కీపర్ షైబాజ్‌ను తొండంతో దాడి చేయటంతో గోడపై పడ్డాడు. షైబాజ్ కేకలు వేయటంతో సమీపంలో విధులు నిర్వ హిస్తున్న తోటి ఉద్యోగులు అక్కడకు చేరుకున్నారు.ఈ సంఘట నలో తీవ్ర గాయాల పాలైన యానిమల్ కీపర్ షైబాజ్‌ను చికిత్స నిమిత్తం కంచన్‌బాగ్‌లోని డిఆర్‌డిఎల్ అపోలో ఆసుపత్రికి తరలించారు.అపోలో ఆసుపత్రి చికిత్స పొందుతూ షైబాజ్ శనివారం సాయంత్రం 4 గంటల సమయంలో మృతి చెందాడు.యానిమల్ కీపర్ షైబాజ్ మృతి పట్ల జూపార్కుకు చెందిన ఉద్యోగులు,సిబ్బంది తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.మృతి చెందిన షైబాజ్ మృత దేహాన్ని బహదూర్‌పుర పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురికి తరలించారు.ఈ కేసును బహదూర్‌పుర పోలీసులు అన్ని కోణాలు నుంచి దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రైవేట్ రవాణా కార్మికుల సమస్యల పరిష్కారానికి ఉద్యమాలు

- భారతీయ ప్రైవేట్ ట్రాన్స్‌పోర్ట్ మజ్దూర్ మహాసంఘ్ జాతీయ ప్రధాన కార్యదర్శి అల్లూరి రవిశంకర్

**హైదరాబాద్ (చిక్కడపల్లి), అక్టోబరు 7, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రైవేట్ రవాణా కార్మికుల సమస్యలను నివారించడానికి పెద్దఎత్తున ఉద్యమాలను చేపట్టబోతున్నట్లు భారతీయ ప్రైవేట్ ట్రాన్స్‌పోర్ట్ మజ్దూర్ మహాసంఘ్ జాతీయ ప్రధాన కార్యదర్శి అల్లూరి రవిశంకర్ ప్రకటించారు. ఇందులో భాగంగానే భారతీయ మజ్దూర్ సంఘ్ అనుబంధ తెలంగాణ రాష్ట్ర స్టేట్ ప్రైవేట్ ట్రాన్స్‌పోర్ట్స మజ్దూర్ మహాసంఘ్, ఆటో అండ్ టాక్సీ యూనియన్ రాష్ట్ర మహాసభలు 8న నగరంలోని మల్కాజిగిరిలోని ఆనంద్‌బాగ్ బృందావన్ గార్డెన్స్‌లో నిర్వహించబోతున్నట్లు వివరించారు. ఆర్టీసిక్రాస్‌రోడ్స్‌లోని సంఘ్ కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షుడు లిఃత్‌కుమార్, ప్రధాన కార్యదర్శి టి.యాదయ్య, పెంటయ్యగౌడ్‌తో కలిసి ఆయన వివరాలు వెల్లడించారు. ఈ మహాసభల్లో పలు తీర్మాణాలు చేస్తామన్నారు. ప్రధానంగా ప్రైవేట్ రవాణా కార్మికులైన ఆటో, టాక్సీ, డీసీఎం, ట్రాలీ, కాబ్, జేసీబీ, లారీ, ట్రాక్టర్ వారు ఎదుర్కొంటున్న వారి సమస్యలను చర్చిస్తామన్నారు. ఆటో, గూడ్స్ వాహనాలు క్యాబ్, అంబులెన్స్ డ్రైవర్‌లు కార్పొరేట్ కంపెనీలు అయిన ఓలా, ఊబర్, రాపిడో, లింక్, పోర్టర్ లాంటి ఆన్‌లైన్ సర్వీసుతో రోడ్లుపాలౌతున్నారని, రెడ్ అంబులెన్స్ కార్పొరేట్ కంపెనీ, అంబులెన్స్ డ్రైవర్లను బ్రతకనీయం లేదని అన్నారు. వెహికిల్ ఇన్స్యూరెన్స్ రేట్లు పెరిగాయని, డీసీఎం, లారీ డ్రైవర్లకు కుటుంబ పోషణ కంటే వాహనంను పోషించుకోవడం భారంగా మారిందని, పెట్రోల్, డీజిల్ రేట్లు పెరిగాయని, పోలీసు, ఆర్టీఏ చలానులు కూడా పెరిగాయని అన్నారు. 'డ్రైవర్‌బంధు' పథకం ప్రవేశపెట్టి డ్రైవర్లను ఆర్థికంగా ఆదుకోవాలని అన్నారు. మహాసభలో ట్రాన్స్‌పోర్టు ఫెడరేషన్ జాతీయ నాయకులు రాజేంద్ర సోనీ, రవిశంకర్, గీత సోనీ, బిఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రవీంద్రరాజు వర్మ, ప్రధాన కార్యదర్శి టి.రాంరెడ్డి తదితరులు పాల్గొంటారన్నారు. మీడియా ప్రతినిధుల సమావేశంలో ఆటో డీసీఎం యూనియన్ ప్రధాన కార్యదర్శులు శంకర్, సమ్మయ్య, నగేష్, కిషన్, శ్రీనివాస్‌ముదిరాజ్, రంగారావు, శేఖర్, కృష్ణ, భాస్కర్, నరసింహా, ప్రభాకర్, సతీష్, ఆంజనేయులు, మల్లేష్, వజ్రలింగం, సాయులు, రాములు, మల్లేష్, తివారి, కుమార్, ఆర్.మహేష్, లింగమూర్తి, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.



ప్రసంగిస్తున్న భారతీయ ప్రైవేట్ ట్రాన్స్‌పోర్ట్ మజ్దూర్ మహాసంఘ్ జాతీయ ప్రధాన కార్యదర్శి ఆల్లూరి రవిశంకర్

# రేపటి నుంచి పిఇసెట్ రెండోవిడత కౌన్సెలింగ్

## 12, 13 తేదీల్లో వెబ్‌ఆప్షన్లకు అవకాశం

**హైదరాబాద్, అక్టోబరు 7, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని బీపీఈడీ, డీపీఈడీ కాలేజీల్లో అడ్మిషన్ల కోసం నిర్వహించిన పీఈసెట్-2023 రెండో విడత కౌన్సెలింగ్‌ను రేపటి(సోమవారం) నుంచి ప్రారంభించనున్నారు. రెండో విడత కౌన్సెలింగ్‌లో భాగంగా ఈ నెల 9, 10 తేదిల్లో కౌన్సెలింగ్‌కు దరఖాస్తు చేసుకోవాలని అడ్మిషన్ల కన్వీనర్ ప్రొఫెసర్ పి రమేష్ బాబు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 12న వెబ్ ఆప్షన్లకు అర్హత కలిగిన వారి జాబితాను ప్రకటిస్తారు. వారు ఈ నెల 12, 13 తేదిల్లో వెబ్ ఆప్షన్లను ఇవ్వాల్సి ఉంటుంది. వెబ్ ఆప్షన్లను ఎడిట్ చేయడానికి ఈ నెల 14న అవకాశం కల్పించారు. 17న రెండో విడత సీట్ల కేటాయింపును చేస్తారు. ఇక సీటు పొందిన విద్యార్థులు ఈ నెల 18 నుంచి 21 వరకు ఆయా కాలేజీల్లో చేరాల్సి ఉంటుంది. రాష్ట్రంలో 1819 సీట్లు కన్వీనర్ కోటాలో అందుబాటులో ఉండగా.. వాటిలో 785 సీట్లు మొదటి విడతలో కేటాయించారు. ఈ నెల 30 నుంచి క్లాసులు ప్రారంభం అవుతాయని రమేష్‌బాబు తెలిపారు.

# కీసరలో రోడ్డు ప్రమాదం ఇద్దరు మృతి

**కీసర, అక్టోబరు 7, ప్రభాతవార్త:** రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందిన సంఘటన శనివారం తెల్లవారుజామున కీసర పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. కీసర సిఐ వెంకటయ్య తెలిపిన వివరాల ప్రకారం.. నగరంలోని అల్వాల్‌కి చెందిన మల్యాల తుషార (18) శామీర్‌పేట్‌లోని విశ్వవిశ్వాని కళాశాలలో బిబిఏ మొదటి సంవత్సరం చదువుతుంది. రోజు లాగానే కాలేజీ ముగిసిన తరువాత ఆమే క్లాస్‌మెంట్ ఇంద్రకంటి హరిప్రియ, స్నేహితులు భవేష్‌రావు, రూబెన్, ఫిలిప్ జాన్‌లతో కలిసి బొలెనొ కారులో వీబీసీటీ బొల్లారం నుండి రాత్రి 11.40 గంటల సమయంలో లాంగ్ డ్రైవ్‌కి వెళ్లారు. ఫిలిప్ జాన్ కారు నడుపు తుండగా బొల్లారం నుండి శామీర్‌పేటకు ఆ తరువాత కీసరకు వచ్చారు. శనివారం ఉదయం 4.30 గంటలకు కీసరలోని లలిత కన్వేన్షన్ హాల్ సమీపంలో శామీర్‌పేటకి వెళుతుండగా ఫిలప్ జాన్ అతివేగం, అజాగ్రత్తగా నడపడం వలన కారు అదుపు తప్పి ప్రక్కనే ఉన్న చెట్లను వేగంగా ఢీ కొట్టగా వెనుక సీటులో కూర్చున్న తుషార,భవేష్ రావులకు తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందారు.మిగిలిన ముగ్గరు రూబెన్,ఫిలిప్,హరిప్రియ గాయలతో హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. ఈ కేసును కీసర పోలీసులు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# పూసల కులాన్ని ఎంబిసి, డిఎన్‌టిలో చేర్చాలి

- మాజీ మంత్రి, హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల
- టిజెఎస్ అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం

**హైదరాబాద్ (ధర్నాచౌక్), అక్టోబరు 7, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పూసల కులాన్ని రాష్ట్రంలో ఎంబీసీలో, కేంద్రంలో డీఎన్‌టీలో చేర్చాలని మాజీ మంత్రి హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్, టీజేఎస్ అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాంలు డిమాండ్ చేశారు. శనివారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో తెలంగాణ రాష్ట్ర పూసల సంఘం ఆధ్వర్యంలో పూసల గోస పేరుతో ధర్నా నిర్వహించిన ధర్నా కార్యక్రమంకు వారు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈ ధర్నా నుద్దేసించి ఈటల రాజేందర్ మాట్లాడుతూ పూసల కులస్థులు అత్యంత వెనుకబడి ఉన్నారని, పది రూపాయల వడ్డీకి తెచ్చుకుని గాజులు కొనుక్కొని అమ్ముకుంటూ ఉంటే తాను మంత్రిగా ఉన్నప్పుడు ఏ గ్యారెంటీ లేకుండా 50వేల రూపాయల చెక్కులు ఇచ్చానని, కానీ తరువాత వాటిని నిలిపివేశారని ఆరోపించారు.

మొత్తం మీద 52 జాతులు సంచారజాతులు ఉంటే 14 కులాలకు మాత్రమే గుర్తింపు ఉందని, కులం పేరు చెప్పుకోవటానికి సిగ్గుపడే కులాలు ఎన్నో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వంద ఎకరాల భూస్వామి బెంజి కారుల్లో వచ్చి రైతు బంధు తీసుకుపోతూ ఉంటే పూసలు అమ్ముకునేవారికి ఎంత ఇస్తున్నారని ప్రశ్నిం చారు. భీమా కింద రైతుకు, కల్లుగీత కార్మికులకు మత్స్యకారులకు, గొర్ల కాపరులకు ఐదు లక్షలు ఇస్తున్నారు కానీ రైతు కూలీలకు, మిగిలిన పేద వారికి ఈ బీమా వర్తింపచేయటం లేదని అన్నారు. మాకు అధికారం ఇస్తే 59 సంవత్సరాల లోపు ఎవరు చనిపోయినా ప్రతి ఒక్కరికీ ఐదు లక్షల రూపాయల స్కీం వర్తింపచేస్తామని హామీ ఇచ్చారు. పూసల వారి వృత్తిని డీఎన్‌టీలో చేర్చాలి అనే విషయంలో కేంద్రానికి నివేదించి, అమలు చేస్తామని హామీ ఇచ్చారు.

కులంలో చిన్నవారైనా జ్ఞానంలో పెద్దవారని, మన బతుకులు మారాలంటే ఆలోచించి ఓటు వేయాలని సూచించారు. ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ అనునిత్యం ఊరు ఊరు తిరుగుతూ పూసలు అమ్ముకునే పూసల కులంపై అనేక దాడులు జరుగుతూ ఉంటాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటువంటి జాతుల వారికి ఒక స్థిర నివాసం కల్పించి, భద్రత కల్పించాలని, విద్య కై ప్రోత్సహించాలని డిమాండ్ చేశారు. వీరిని ఎంబీసీలో, డీఎన్‌టీలో చేర్చే వరకు వారికి పూర్తి మద్దతు ఇస్తామని హామీ ఇచ్చారు.

# నవంబరు-డిసెంబరు నుంచి 1000 కొత్త డీజిల్ బస్సులు


పురస్కారాలను ప్రదానంచేస్తున్న ఆర్టీసి ఎండి విసి సజ్జనార్

## త్వరలో ఎలక్ట్రిక్ బస్సులు.. దేశానికే మోడల్‌గా టిఎస్ఆర్టీసి

## కష్టకాలంలో కూడా ఉద్యోగులకు 9 డిఎలను మంజూరు చేశాం: ఆర్టీసి ఎండి విసి సజ్జనార్

**హైదరాబాద్ (చిక్కడపల్లి), అక్టోబరు 7, ప్రభాతవార్త:** ఆర్టీసిలో పెండింగ్‌లో ఉన్న 9 డిఏలను మంజూరు చేసిందని, బకాయిల విషయంలో ఉద్యోగులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వీసీ.సజ్జన్నార్ అన్నారు. ఇవ్వాల్సిన ఏరియర్స్, సీసీఎస్ నిధులు, బాండ్లకు సంబంధించి ప్రతి రూపాయికూడా చెల్లిస్తామన్నారు. బకాయిల చెల్లింపు విషయంలో ప్రణాళికను సంస్థను రూపొందించిందన్నారు. వినూత్న కార్యక్రమాలతో ప్రజలకు మరింతగా చేరువై దేశానికే టిఎస్ఆర్టీసి మోడల్‌గా నిలిచిందని అన్నారు. నవంబరు-డిసెంబరు నుంచి 1000 కొత్త డీజిల్ బస్సులను ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకురానున్నట్లు వివరించారు. రాబోయే కాలంలో హైదరాబాద్ నగరంలో పర్యావరణహితమైన ఎలక్ట్రిక్ బస్సులను నడపాలని ప్లాన్ చేసినట్లు వివరించారు. ప్రయాణికుల ఆదరణ, ఉద్యోగుల సమిష్టి కృషి, అధికారుల ప్రణాళిక వల్ల సత్ఫలితాలు వస్తున్నాయన్నారు. శనివారం బాగ్‌లింగంపల్లి ఆర్టీసి కళాభవన్‌లో శ్రావణమాసం, రాఖీపౌర్ణమి ఛాలెంజ్‌లతో పాటు జోనల్ స్థాయి ఉత్తమ ఉద్యోగులు, ఎక్స్‌ట్రా మైల్ అవార్డుల ప్రదానోత్సవ సభ జరిగింది. ముఖ్యఅతిథిగా వీసీ.సజ్జన్నార్ హాజరై ఈ అవార్డులను అందించి గౌరవించారు. గత రెండేళ్ళలో సంస్థలో విప్లవాత్మక మార్పులు వచ్చాయని, క్లిష్టపరిస్థితులను అధిగమించి మంచి ఫలితాలను సాధించామని, ఈప్రస్థానంలో సిబ్బంది కృషి ఎనలేనిదని,సంస్థ విసిరిన ప్రతి ఛాలెంజ్‌ను సిబ్బంది విజయవంతం చేశారని అన్నారు. రాఖీపౌర్ణమికి రికార్డుస్థాయిలో ఒక్కరోజులో రూ.22.65కోట్ల రాబడి రావడం విశేషమని, ఉమ్మడి ఏపిలోనూ ఇంతమొత్తంలో ఆదాయం ఎన్నడూ రాలేదని అన్నారు. రాబోయే 100రోజులు సంస్థకు ఎంతో కీలకమని, దసరా, దీపావళి, క్రిస్మస్, న్యూఇయర్, సంక్రాంతితో పాటు శుభముహూర్తాలు కూడా ఎక్కువగా ఉన్నాయని, ఈ నేపథ్యంలో ప్రజలకు మెరుగైన నాణ్యమైన సేవలందించాలనే ఉద్దేశ్యంతో 100 రోజుల గ్రాండ్ ఫెస్టివల్ చాలెంజ్‌ను నిర్వహించాలని నిర్ణయించిందని, ఈ నెల 15 నుంచి వచ్చే ఏడాది జనవరి 22 వరకు ఈ కార్యక్రమం అమలులో ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌లు మునిశేఖర్, కృష్ణకాంత్, పురుషోత్తమ్, వెంకటేశ్వర్లు, వినోద్‌కుమార్, సిఎంఈ రఘునాథరావు, సిఎఫ్ఎం విజయ పుష్ప, సీసీఓఎస్ విజయభాస్కర్, సీసీఈ రాంప్రసాద్, సీటీఎం(కమర్షియల్) సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు. రాఖీపౌర్ణమి ఛాలెంజ్‌లో మొదటి, రెండవ, మూడవ బహుమతులను వరంగల్(రూ.లక్ష), రీజియన్ నల్లగొండ(రూ.75వేలు), రీజియన్ కరీంనగర్(రూ.50వేలు), శ్రావణమాసం ఛాలెంజ్‌లో మొదటి, రెండవ, మూడవ బహుమతులను మొదటి, రెండవ, మూడవ బహుమతులను వరంగల్(రూ.లక్ష), రీజియన్ నల్లగొండ (రూ.75వేలు), రీజియన్ అదిలాబాద్(రూ.50వేలు) గెలుచుకున్నారు.



## 'భగవంత్ కేసరి'లో కాత్యాయనిగా

నందమూరి బాలకృష్ణ హీరోగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో, ప్రముఖ నిర్మాణ సంస్థ షైన్‌స్క్రీన్ బ్యానర్‌లో రూపొందుతున్న మోస్ట్ అవైటెడ్ మూవీ భగవంత్ కేసరి.. నుంచి హీరోయిన్ కాజల్ అగర్వాల్ ఫస్ట్‌లుక్‌ను మేకర్స్ రివీల్ చేశారు. కాత్యాయనిగా కాజల్ అగర్వాల్‌ను పరిచయం చేస్తూ రిలీజ్ చేసిన పోస్టర్‌లో ట్రెడిషనల్‌వేర్‌లో బ్యూటిఫుల్ స్మైల్‌తో ఆకట్టుకున్నారు. ట్రైలర్‌ను రివీల్ చేసే సమయాన్ని కూడ పోస్టర్ ద్వారా మేకర్స్ తెలిపారు. ట్రైలర్ ఆదివారం రాత్రి విడుదల కానుంది.. సాహుగారపాటి, హరీష్ పెద్ది ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. బాలకృష్ణ సరసన కాజల్ అగర్వాల్ హీరోయిన్‌గా నటిస్తోంది.. శ్రీలీల కీలక పాత్రలో కన్పించనుంది..థమన్ సంగీతం అందిస్తున్నారు. దసరా కానుకగా ఈచిత్రం అక్టోబర్ 19న విడుదల కానుంది.




## 'బబుల్‌గమ్' ఫస్ట్‌లుక్

ప్రైడ్ ఆఫ్ ఇండియన్ సినిమా డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'బబుల్‌గమ్' ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు. నటుడిగా అరంగేట్రం చేసేందుకు రోషన్‌కు అభినందనలు అని అన్నారు.. రోషన్ తనకంటూ ఓ ప్రత్యేక ముద్ర వేయాలి.. రాజీవ్, సుమగారు గర్వపడేలా చేయాలని కోరుకుంటున్నాను.. అలాగే బబుల్‌గమ్ టీమ్‌కు శుభా కాంక్షలు అంటూ రాజమౌళి ట్వీట్ చేశారు.. ఈ ఎక్సయిటింగ్ జెన్జీ లవ్ స్టోరీ ప్రస్తుతం షూటింగ్ దశలో ఉంది.. ప్రేక్షకులకు విజువల్ ట్రీట్ అవుతుందని హామీ ఇచ్చింది.. బబుల్‌గమ్ ఇద్దరు కొత్తవారిని వెండితెరకు



పరిచయం చేస్తోంది.. రోషన్ కనకాల, మానస చౌదరి, ఫస్ట్‌లుక్‌లో తళుక్కున మెరుస్తూ, తమ చార్మ్‌తోవీక్షకులకు కట్టిపడేశారు. రోషన్ కనకాల గిరజాల జుట్టు, లేత గడ్డంతోపోస్టర్‌లో అందంగా కన్పించారు. ట్రెండీ ఎటైర్‌లో యంగ్ చాప్ నోటిలో బబుల్‌గమ్‌తో కన్పించారు. ఈ రొమాంటిక్ స్టోరీ గ్లింప్స్ అక్టోబర్ 10న విడుదల కానుంది.. ఇది ప్రేక్షకుల్లో అంచనాలను పెంచుతోంది.. రవికాంత్ పేరెపు ఈచిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీతో కలిసి మహేశ్వరి మూవీస్ ఈచిత్రాన్ని నిర్మిస్తోంది.. శ్రీచరణ్ పాకాల సంగీతం అందిస్తున్నారు.

## 'ఆర్టిస్ట్' మూవీ ఫస్ట్ గ్లింప్స్

సంతోష్ కల్వచెర్ల, క్రిషిక పటేల్ హీరోహీరోయిన్లుగా ఎస్‌జెకె ప్రొడక్షన్స్ బ్యానర్‌పై జేమ్స్ వాట్ కొమ్ము నిర్మిస్తున్న సినిమా ఆర్టిస్ట్.. ఈసినిమాను దర్శకుడు రతన్ రిషి రూపొందిస్తున్నారు. తనికెళ్ల భరణి, సత్యం రాజేష్, ప్రభాకర్, వినయ్ వర్మ, భద్రం, తాగుబోతు రమేష్ ఇతర కీలకపాత్రల్లో నటిస్తున్నారు. చిత్రీకరణ తుది దశలో ఉన్న ఆర్టిస్ట్ సినిమా త్వరలో రిలీజ్‌కు రెడీ



అవుతోంది.. ఫస్ట్‌గ్లింప్స్‌ను హైదరాబాద్‌లో రిలీజ్ చేశారు... ప్రొడ్యూసర్ జేమ్స్ వాట్ కొమ్ము మాట్లాడుతూ, ప్రొడ్యూసర్‌గా ఇది నా రెండో చిత్రం అన్నారు. మంచి కాన్సెప్ట్‌తో వస్తున్న సినిమా అన్నారు. ఆర్టిస్టులు బాగా నటించారన్నారు. కార్యక్రమంలో దర్శకుడు రతన్ రుషి, సంగీత దర్శకుడు సురేష్ బొబ్బిలి, హీరో సంతోష్ కల్వచర్ల, హీరోయిన్ క్రిషిక పటేల్ మాట్లాడారు.

**మాస్ మహారాజా రవితేజ, దర్శకుడు వంశీ, అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్, అభిషేక్ అగర్వాల్ క్రేజీ కాంబినేషనలో ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న పాన్‌ఇండియా ప్రాజెక్టు టైగర్ నాగేశ్వరరావు, తేజ్ నారయణ్ అగర్వాత్ సమర్పిస్తున్నారు. మయాక్ సింఘానియా సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈచిత్రంలో నూపుర్ సనన్, గాయత్రి భరద్వాజ్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈనెల 20న ఈచిత్రం విడుదల కానుంది. ఈనేపథ్యంలో హీరోయిన్‌గా నటించిన గాయత్రి భరద్వాజ్ మీడియాతో మాట్లాడారు.**

**'టైగర్ నాగేశ్వరరావు' ప్రాజెక్టులోకి ఎలా వచ్చారు?**

2018లో మిస్ యునైటెడ్ కాంటినెంట్స్ టైటిల్ గెలిచాను.. తర్వాత ఓ ప్రాజెక్టుకు సైన్ చేశాను.. కోవిడ్‌కారణంగా అలస్యమవుతూ వచ్చింది. తర్వాత దిన్దోర పాటు మరో రెండు వెబ్‌సిరీస్‌లు చేశాను.. ఒకరోజు వంశీగారి నుంచి కాల్ వచ్చింది.. టైగర్ నాగేశ్వరరావు గురించి చెప్పారు.. నా పోర్షన్‌కు సంబంధించి దాదాపు మూడు గంటలు నెరేషన్ ఇచ్చారు.. ప్రతిది వివరంగా చెప్పారు.. నా పాత్ర గురించి చెప్పినపుడు కన్నీళ్లు వచ్చాయి.. చాలా ఎమోషనల్‌గా ఉంటుంది. కథలో చాలా ఎత్తుపల్లాలు ఉంటాయి. ఎలా అయినా ఈ సినిమా చేయాలని భావించాను.. ఈ పాత్ర కోసం దాదాపు అరవైమందిని ఆడిషన్స్ చేశారట.. ఈ పాత్రకు నేను యాప్ట్‌గా ఉంటానని వంశీగారు భావించారు. రవితేజగారి ప్రాజెక్టులో భాగం కావటం ఆనందంగా ఉంది.



**ఇందులో మీ పాత్ర కోసం ఎలా ప్రిపేర్ అయ్యారు?**

ఇందులో నా పాత్ర పేరు మణి.. విలేజ్ క్యారెక్టర్‌లో టామ్ బాయ్‌గా కన్పిస్తా.. నా పాత్ర చాలా రా,రస్టిక్ అండ్ ఎనర్జిటిక్‌గా ఉంటుంది.. సెట్స్‌లో కి వెళ్లిన తర్వాత డైరెక్టర్ గారు, విశాల్ భరద్వాజ్ డైరెక్టు చేసిన ఓ రెండు హిందీ సినిమాలు చూడమని చెప్పారు. .ఆ సినిమాలు చూసిన తర్వాత నా పాత్రను ఏ లెవల్ వరకూ తీసుకెళ్లాలో ఒక అవగాహన వచ్చింది.. 70-80ల్లో జరిగే కథ ఇది.. ఇందులో నా ఎప్పీ యరెన్స్ గురించి మర్చిపోయాను.. కేవలం పాత్రపైనే దృష్టి పెట్టాను.. ఈ విషయంలో దర్శకుడు వంశీ గారిని బలంగా నమ్మాను.. రవితేజగారు సెట్స్‌లో చాలా హెల్ప్‌ఫుల్‌గా ఉంటారు. చాలా విషయాల్లో సపోర్ట్ చేశారు..

**ఇందులో మీరు చేసిన మణిపాత్రకు , మీ రియల్ లైఫ్‌పాత్రకు ఎలాంటి తేడాలు ఉంటాయి?**

పూర్తిగా రెండూ భిన్నమైన పాత్రలు.. రియల్‌లో నేను టామ్ బాయ్‌గా ఉండను.. అలాగే కొంచెం రిజర్వ్‌గా ఉంటాను.

**రవితేజతో వర్క్‌చేయటం ఎలా అన్పించింది?**

రవితేజగారు మాస్ మహారాజా. సెట్స్‌లో చాలా హిలేరియస్‌గా ఉంటారు.. అదే సమయంలో చాలా సపోర్టివ్‌గా ఉంటారు. రవితేజగారి కామిక్ టైమింగ్ అద్భుతం.. రవితేజలాంటి బిగ్గెస్ట్ స్టార్‌తో నటించటం అదృష్టంగా భావిస్తున్నాను. ఆయన చాలా డౌన్ టు ఎర్త్, ఆయన నన్ను భరద్వాజ్ అని పిలుస్తారు.. ఆయన థాట్స్ అన్నీ చాలా యంగ్.. పాజిటివ్‌గా ఉంటాయి.

**మీ కుటుంబ నేపథ్యం గురించి?**

మాది ఢిల్లీ.. మా నాన్న పైలెట్.. అమ్మ సైకలాజిస్ట్.. ఎలాంటి సినిమా నేపథ్యం లేని కుటుంబం నుంచి వచ్చాను.. అయితే ఇంట్లో చిన్నప్పటి నుంచి ప్రతివిషయంలో ప్రోత్సహించేవారు.. భరతన్యాం, క్లాసికల్ సింగింగ్ నేర్చుకున్నాను.. కళలకు సంబంధించిన ప్రతి విషయంలో సపోర్ట్ చేశార.. నాకు చిన్నప్పటి నుంచి ఫ్యాషన్ వరల్డ్‌లో ఫేమస్ అవ్వాలని ఉండేది.

**అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ నిర్మాణంలో పనిచేయటం ఎలా అన్పించింది?**

అభిషేక్ అగర్వాల్‌గారు డేరింగ్ ప్రొడ్యూసర్.. ఎక్కడా రాజీపడకుండా చాలా భారీగా ఈసినిమాను నిర్మించారు. అలాగే టాప్‌క్లాస్ విఎఫ్ఎక్స్ వర్క్‌చేశారు.. కాశ్మీర్ ఫైల్స్, కార్తికేయ 2తర్వాత ఇపుడు టైగర్ నాగేశ్వరరావు వారికి ఇంకో పాన్‌ఇండియా హిట్ ఫిల్మ్ అవుతుందనే నమ్మకం ఉంది.

**తెలుగు ఇండస్ట్రీ ఎలా అన్పించింది?**

తెలుగు ఇండస్ట్రీ అద్భుతం... తెలుగు ప్రేక్షకులు సినిమాను ఎంతగానో ప్రేమిస్తారు. గౌరవిస్తారు.. కళకు చాలా ప్రాధాన్యత గౌరవం ఉంది. రాజమౌళిగారి ఆర్‌ఆర్‌ఆర్ టీంకు ఆస్కార్ వచ్చినపుడు చాలా గర్వపడ్డాను.. ఇంతగొప్ప పరిశ్రమలో భాగం కావటం చాలా ఆనందంగా ఉంది..

**తెలుగులో మీ ఫేవరేట్ హీరో ?**

రామ్‌చరణ్‌గారు , ఆర్‌ఆర్‌ఆర్ సినిమాను చూసి ఎంజాయ్ చేశాను.

## 'మధురపూడి గ్రామం అనే నేను'



శివ కంఠమనేని హీరోగా నటిస్తున్న ఓ ఓల్టేజ్ యాక్షన్‌డ్రామా మధురపూడి గ్రామం అనే నేను.. కళ్యాణ్‌రామ్, కత్తి ఫేం మల్లి దర్శకత్వం వహించారు. క్యాథలిన్ గౌడ హీరోయిన్‌గా నటిస్తోంది.. మెలొడీ బ్రహ్మ మణిశర్మ సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన పాటలు, టీజర్‌కు మంచి స్పందన వచ్చిందఇ.. అక్టోబర్ 13న ప్రపంచ వ్యాప్తంగా రిలీజ్ కాబోతోంది.. ముప్పా వెంకయ్య చౌదరి సారథ్యంలోజి.రాంబాబుయాదవ్ సమర్పణలో లైట్ హౌస్ సినీ మ్యాజిక్ పతాకంపై కేఎస్ శంకర్‌రావు, ఆర్ వెంకటేశ్వరరావు సంయుక్తంగా నిర్మించారు.. ఈచిత్రం ట్రైలర్‌ను ప్రముఖ దర్శకుడు బాబీ విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. ట్రైలర్ చాలా బాగుందన్నారు. చాలా ఇంట్రెస్టింగ్‌గా ఉందన్నారు.ఒక ఊరిలో జరిగే కథ అన్నారు. రా అండ్ రస్టిక్‌గా ఉంటుందన్నారు. టీంకు ఆల్‌ది బెస్ట్ అని అన్నారు.

## 'భరతనాట్యం'.. ప్రేక్షకులకు సరికొత్త అనుభూతి

దొరసాని ఫేం కేవీఆర్ మహేంద్ర దర్శకత్వంలో సూర్యతేజ ఏలే హీరోగా పరిచయం అవతున్న చిత్రం భరతనాట్యం. షూటింగ్ పూర్తిచేసుకుని పోస్ట్‌ప్రొడక్షన్ పనులు జరుపకుంటోంది.. ఇటీవల మేకర్‌స హీరోని స్టైలిష్ లుక్‌లో ప్రజెంట్ చేసే ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను లాంచ్ చేసి ప్రమోషన్స్ ప్రారంభించారు.శనివారం టీజర్‌ను విడుదల చేశారు.. తన కథలోహీరోలా జీవితంలో అనేక సమస్యలు ఉనన యంగ్ ఫిల్మ్‌మేకర్‌గా సూర్య తేజను పరిచయంచేస్తూ టీజర్ ప్రారంభమైంది..



సూర్యతేజ స్వయంగా కథ అందించారు.. మీనాక్షి గోస్వామి హీరోయిన్‌గా నటిస్తోంది..వైవా హర్ష,. హర్షవర్ధన్, అజయ్‌ఘోష్, సలీం ఫేకు తదితరులు నటిస్తున్నారు. సూర్యతేజ ఏలే మాట్లాడుతూ, ఎక్కడా రాజీపడకుండా చిత్రాన్నిమేకర్స్ నిర్మించారన్నారు. దర్శకుడు కేవీఆర్ మహేంద్రగారికి కృతజ్ఞతలు అని తెలిపారు. కార్యక్రమంలో దర్శకుడు కేవీఆర్ మహేంద్ర, హర్షవర్ధన్, నిర్మాత పాయల్ , మీనాక్షి, వైవా హర్ష, ఆదిత్య నిరంజన్ ధని ఏలే తదతరులు మాట్లాడారు. త్వరలో చిత్రం విడుదల తేదీని ప్రకటిస్తామని మేకర్స్ తెలిపారు.

## 'ప్రేక్షకులకు సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్'

నవీన్ చంద్ర, స్వాతిరెడ్డి ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం మంత్ ఆఫ్ మధు. శ్రీకాంత్ నాగోతి దర్శకత్వం వహించారు.. అక్టోబర్ 6న ఈచిత్రం విడుదలైంది.. మంచి స్పందన అందుకుంటోంది.. ఈ నేపథ్యంలో యూనిట్ సక్సెస్‌మీట్ నిర్వహించింది.. హీరో నవీన్‌చంద్ర మాట్లాడుతూ, మా చిత్రానికి ప్రేక్షకుల నుంచి వస్తున్న స్పందన చూస్తుంటే చాలా సంతోషంగా ఉందన్నారు.మధు పాత్రకు చాలా మంచి స్పందన వస్తోందన్నారు. సినిమానుచూస్తున్న ప్రేక్షకులకు కృతజ్ఞతలు అని



తెలిపారు. చాలా నిజాయితీగా ప్రయత్నించిన మూవీ అన్నారు. స్వాతిరెడ్డి మాట్లాడుతూ, మధు, లేఖ పాత్రలు ప్రేక్షకుల మనసుని హత్తుకున్నాయన్నారు. కార్యక్రమంలో దర్శకుడు శ్రీకాంత్ నాగోతి, నిర్మాత యశ్వంత్ ములుకుట్ల తదితరులు మాట్లాడారు.

## అజయ్ భూపతి 'మంగళవారం'

ఆర్‌ఎక్స్ 100, మహాసముద్రం తర్వాత అజయ్ భూపతి దర్శకత్వంలో వస్తున్న చిత్రం మంగళవారం... పాయల్‌రాజ్‌పుత్ ఓ ప్రధాన పాత్రలో నటించారు.. అజ్మల్ అమీర్ మరో కీలకపాత్రలో నటించారు. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో నవంబర్ 17న సినిమా విడుదల కానుంది... ఈచిత్రాన్ని ముద్ర మీడియా వర్క్స్ పతాకంపై స్వాతిరెడ్డి గునుపాటి, సురేష్ వర్మ నిర్మిస్తున్నారు. శనివారం ఈచిత్రం నుంచి ఏ మయ్యిందో ఏమిటో.. అనే పాటను



విడుదల చేశారు. పాన్‌ఇండియా హిట్ కాంతార , తెలుగులో విరూపాక్ష సినిమాలతో ఆకట్టుకున్న బి.అజనీష్ లోక్‌నాద్ ఈచిత్రానికి సంగీతం అందించారు.. అందమైన గోదావరి , పల్లెటూరి నేపథ్యంలో ఏమయ్యిందో.. ఏమిటో. పాటను తెరకెక్కించారు.. ఇందులోపాయల్‌రాజ్‌పుత్, అజ్మల్ అమీర్ జంటగా కన్పించారు.. ఈ పాటలో ఆమెను దర్శకుడు కొత్తగా చూపించారు. దర్శకుడు మాట్లాడుతూ,ఇదొక డిఫరెంట్ యాక్షన్ థ్రిల్లర్ అన్నారు. ఇందులో చాలా ఎమోషన్స్ ఉన్నాయన్నారు. లవ్ కూడ ఒకటి అన్నారు. నిర్మాతలు స్వాతిరెడ్డి గునుపాటి, సురేష్ వర్మ తదితరులు మాట్లాడారు.



# దీనిలో మాయిశ్చరైజింగ్ గుణాలు

ఈ కాలంలో పొడారే చర్మానికి మాయిశ్చరైజింగ్ గుణాలుండే యాపిల్ మంచి ఔషధంలా పని చేస్తుంది. దీంతో వేసే లేపనాలు ముఖానికి మృదుత్వాన్ని, తేమను అందించడంతోపాటు వృద్ధాప్య ఛాయల నుంచే కాపాడతాయి. సి విటమిన్ పుష్కలంగా ఉండే యాపిల్ యాంటీ ఆక్సిడెంట్‌గా ఫ్రీ రాడికల్స్‌తో పోరాడుతుంది. చర్మ కణాలను పరిరక్షిస్తుంది. మొటిమల మచ్చలు, చర్మం పొడారడం, త్వరిత వృద్ధాప్య ఛాయలు, ముడతలు, గీతలు వంటి సమస్యలను నియంత్రిస్తుంది. చర్మానికి అత్యంత ముఖ్యమైన కొల్లాజెన్ ఉత్పత్తికి తోడ్పడుతుంది. ఇందులోని కాపర్ చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. చర్మం పిహెచ్ స్థాయులను సమన్వయం చేస్తుంది. చర్మరంధ్రాలను శుభ్రపరిచి, బిగుతుగా చేసి రక్తప్రసరణను మెరుగు పరుస్తుంది. దీంతో ముఖం మెరుపులీనుతుంది.

**పెరుగతో..** చెంచా యాపిల్ గుజ్జుకు చెంచాన్నర పెరుగు కలిపి ఆ మిశ్రమాన్ని ముఖానికి, మెడకు రాసి, వృత్తాకారంలో మృదువుగా మర్ధన చేయాలి. పావుగంట ఆగి కడిగితే చాలు. ఇందులోని లాక్టిక్ యాసిడ్ మృతకణాలను పోగొట్టి, చర్మాన్ని మృదువుగా మారుస్తుంది. యాంటీ యాక్సిడెంట్‌గా పనిచేసే విటమిన్ బి 2 చర్మకణాలను ఒత్తిడికి దూరంగా ఉంచుతుంది. పొడిబారకుండా తేమగా మారుస్తుంది. పెరుగులోని జింక్ ఎండకి చర్మం ప్రభావితం కాకుండా రక్షిస్తుంది. డి విటమిన్ లోపాన్ని తగ్గిస్తుంది.

**తేనె కలిపితే..** చెంచా చొప్పున తేనె, యాపిల్ గుజ్జు కలిపిన మిశ్రమాన్ని ముఖానికి రాసి 20 నిమిషాలు ఆరనిచ్చి కడగాలి. వారానికి రెండు లేదా మూడుసార్లు వేసే ఈ లేపనంతో చర్మం కాంతులీనుతుంది. బి1, బి2 బి3, బి5 విటమిన్లు, కాల్షియం, కాపర్, ఐరన్, మెగ్నీషియం, మాంగనీస్, పాస్పరస్, పొటాషియం, సోడియం, జింక్ వంటి ఖనిజలవణాలు, అమినోయాసిడ్స్ వంటివన్నీ చర్మాన్నీ ఆరోగ్యంగా ఉంచుతాయి. వాతావరణ ప్రభావాల నుంచి కాపాడతాయి. అరటిపండును కలిపి.. సగం అరటిపండును గుజ్జుగా చేయాలి. దీనికి చెంచా యాపిల్ గుజ్జును కలిపి ఆ మిశ్రమాన్ని ముఖానికి, మెడకు రాయాలి. 20 నిమిషాలు ఆరనిచ్చి, చల్లని నీటితో కడిగేయాలి. వారంలో రెండు సార్లు ఈ లేపనం వేస్తే యాంటీ ఏజింగ్ మాస్క్‌లా ఉపయోగపడుతుంది. అరటిలోని పొటాషియం చర్మానికి మాయిశ్చరైజర్‌గా మారి మృదుత్వాన్ని, తేమను అందిస్తుంది. ఎ,సి,ఇ విటమిన్లు చర్మానికి పోషకాలనిస్తాయి. ముడతలు, గీతలను దూరం చేసి వృద్ధాప్య ఛాయలను దరిచేరనివ్వవు. ❑

# ఆమె పోరాటానికి నోబెల్ శాంతి బహుమతి..

మహిళలకు అత్యంత సురక్షిత దేశాల్లో ఇరాన్ ముందు వరుసలో ఉంటుంది. స్త్రీలపై వివిధ రకాల ఆంక్షలు, కట్టుబాట్లతో నిండి ఉన్న ఈ పితృస్వామ్య వ్యవస్థలో మహిళల జీవితం దినదినగండంగా మారుతోంది. ఇలాంటి అసమానతల్ని తొలగించి అక్కడి మహిళలకు స్వేచ్ఛాస్వాతంత్ర్యాల్ని ప్రసాదించడానికి దశాబ్దాలుగా పోరాటం చేస్తున్నారు కుర్దిష్ మహిళా హక్కుల కార్యకర్త నర్గెస్ మొహమ్మదీ. మహిళా హక్కుల కోసం ఇరాన్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడుతోన్న ఆమె.. ఈ క్రమంలోనే 13 సార్లు జైలుకు కూడా వెళ్లారు. పలుమార్లు శిక్షను కూడా అనుభవించిన నర్గెస్.. ఎన్నో కొరడా దెబ్బల్ని కూడా ఓర్చుకున్నారు. మూడు దశాబ్దాలకుపైగా ఆమె చేస్తోన్న ఈ పోరాటానికి గుర్తింపుగానే తాజాగా ప్రతిష్ఠాత్మక 'నోబెల్ శాంతి బహుమతికి ఎంపికయ్యారామె. ఈ నేపథ్యంలో ఈ ఉద్యమకారిణి జీవితంలోని ఎత్తుపల్లాల గురించి తెలుసుకుందాం..

**కాలేజీ రోజుల్లోనే !**

ఇరాన్‌లోని జంజన్‌లో పుట్టి పెరిగారు నర్గెస్. చిన్నప్పట్నుంచి ఆమెకు ఉద్యమ భావజాలం ఎక్కువ మహిళా సమస్యలు, సమాజంలో వారు ఎదురుకుంటున్న సవాళ్లు, స్త్రీల అభివృద్ధికి ఆటంకంగా మారుతోన్న అంశాలపైనే ఎక్కువగా దృష్టి పెట్టేవారామె. ఇమామ్ ఖొమైనీ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ'లో ఫిజిక్స్‌లో డిగ్రీ పట్టా అందుకున్న ఆమె. కెరీర్‌లో తొలినాళ్లలో ఇంజినీర్‌గా స్థిరపడ్డారు. కాలేజీలో చదువుకునే రోజుల్లోనే మహిళా హక్కులపై విద్యార్థి వార్తా పత్రికలకు ఆర్టికల్స్ రాసేవారు నర్గెస్. విద్యార్థి సంఘాలు నిర్వహించే సమావేశాల్లో పాల్గొని.. అక్కడా మహిళా హక్కుల పైనే ప్రసంగించేవారామె. పర్వతారోహణపై మక్కువతో.. ఓ పర్వతారోహణ బృందంలోనూ చేరారు. నర్గెస్. అయితే ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆమె పోరాటం చేస్తోందన్న ఉద్దేశంతో ఆ బృందం నుంచి ఆమెను తొలగించారు.

**మంచి కోరడమే ముప్పైంది. ....** విద్యార్థిగా ఉన్నప్పుడే కాదు.. ఇంజినీర్‌గా ఉద్యోగంలో చేరాకా తన ఉద్యమాన్ని కొనసాగించారు నర్గెస్. ఆపై మరికొన్నాళ్ల పాటు జర్నలిస్ట్‌గానూ పనిచేశారు. 2003లో నోబెల్ బహుమతి గ్రహీత షిరిన్ ఇబాదీ ప్రారంభించిన డిఫెండర్స్ ఆఫ్ హ్యూమన్ రైట్స్ సెంటర్ అనే స్వచ్ఛంద సంస్థలో చేరిన ఈ మహిళా కార్యకర్త.. ఆపై ఈ సంస్థకు ఉపాధ్యక్షురాలిగా మారారు. అయితే ముందు నుంచీ మహిళా హక్కుల కోసం ఇరాన్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం సాగిస్తోన్న నర్గెస్.. 1998లో తొలిసారి అరెస్టయ్యారు. ఏడాదిపాటు జైల్లో గడిపిన ఆమె.. జైలు నుంచి విడుదలైనా తన పోరాటాన్ని ఆపలేదు. ఇక షరిన్ ఇబాదీ సంస్థలో చేరినందుకు ఆమెను మరోసారి అరెస్ట్‌చేశారు అయితే మూర్ఛ తరహా సమస్యతో ఈసారి ఆమె ఆరోగ్యం క్షీణించడంతో జైలు నుంచి విడుదల చేసి ఆస్పత్రిలో చికిత్స తీసుకునే వెసులుబాటు కల్పించింది ఇరాన్ ప్రభుత్వం.



**ఉద్యమం తీవ్ర రూపం.....** కొన్నాళ్ల తర్వాత తిరిగి కోలుకున్న నర్గెస్.. ఆపైనా తన ఉద్యమాన్ని ఆపలేదు. ఈసారి మహిళా హక్కులకు తోడు.. ఇరాన్ ప్రభుత్వం విచ్చలవిడిగా అమలు చేస్తోన్న మరణ శిక్షలకు వ్యతిరేకంగా గళమెత్తారామె. ఈ క్రమంలోనే 2015లో మరోసారి అరెస్టయ్యారు. జైల్లో మహిళా ఖైదీలు ఎదుర్కొంటోన్న లైంగిక హింస. ఇతర సమస్యల్ని దగ్గర్నుంచి గమనించిన నర్గెస్.. జైలు నుంచి బయటికొచ్చాక వీటిపై పోరాటం మొదలు పెట్టారు. ఇక గతేడాది సెప్టెంబర్‌లో హిజబ్ ధరించనందుకు మసాజినా అమిని అనే యువతిని ఇరాన్ పోలీసులు అరెస్ట్ చేయాగా కస్టడీలోనే ఆమె తీవ్రంగా గాయపడి మరణించింది. దీంతో అక్కడ పెద్ద ఎత్తున ఆందోళనలు చోటుచేసుకోగా.. ఈ ఉద్యమానికీ నాయకత్వం వహించి.. తన గళాన్ని మరోసారి వినిపించారీ మహిళా కార్యకర్త. ఆ సమయంలో జైల్లోనే ఉన్న నర్గెస్‌ను ఎవరూ కలవకుండా, ఆమె ఎవరితోనూ ఫోన్లు మాట్లాడకుండా నిషేధం విధించారు. జైలు అధికారులు అయినా ఆమె వెరవలేదు. జైల్లో ఎన్ని ఆంక్షలున్నా అక్కడి నుంచే సంచలన కథనాలు రాసి పలు అంతర్జాతీయ పత్రికలకు పంపించారు. అలా ఆమె రాసిన ఆర్టికల్స్ ఇరాన్‌లో మగ్గుతున్న మహిళల పరిస్థితుల్ని ప్రపంచ దేశాల ప్రజల కళ్లకు కట్టాయి.

**.నోబెల్ మెచ్చింది....** జైల్లో మమ్మల్ని ఎంతగా హింసిస్తే.. అంతకు రెట్టింపు శక్తితో ఉద్యమిస్తామంటూ అక్కడి ప్రభుత్వానికి సవాలు విసిరిన నర్గెస్.. దాదాపు మూడు దశాబ్దాలకు పైగా మహిళా హక్కులపై నిర్విరామంగా పోరాటం చేస్తున్నారు. ఇందులో భాగంగానే 13 సార్లు జైలు కెళ్లిన ఆమె.. 5 సార్లు కఠిన శిక్షల్ని కూడా అనుభవించారు. ఇలా 31 ఏళ్ల పాటు జైలు జీవితం అనుభవించిన ఈ సోషల్ యాక్టివిస్ట్.. 154 కొరడా దెబ్బలు కూడా తిన్నారు. ప్రస్తుతం జైల్లోనే ఉన్న నర్గెస్.. తన సుదీర్ఘ పోరాటినికి గుర్తింపుగా తాజాగా ప్రతిష్ఠాత్మక 'నోబెల్ శాంతి' బహుమతికి ఎంపికయ్యారు.

**వీగిపోయిన వివాహ బంధం !** 1999 జర్నలిస్ట్‌గా పనిచేస్తోన్న సమయంలోనే సహోద్యోగి తాఘి రహమనీని వివాహం చేసుకున్నారు నర్గెస్. వీరికి కవల పిల్లలు జన్మించారు. అయితే ఉద్యమంలో భాగంగా ఆమె తొలిసారి అరెస్ట్ అయినప్పుడే వీరి వివాహ బంధం వీగిపోయింది. అయినా తన వ్యక్తిగత జీవితాన్ని పక్కన పెట్టి ఉద్యమం వైపే మొగ్గు చూపారు నర్గెస్. తన దశాబ్దాల ఉద్యమానికి గుర్తింపుగా అలెగ్జాండర్ లాంగర్ అవార్డు, యునెస్కో వరల్డ్ ప్రెస్ ఫ్రీడమ్ ప్రైజ్ వంటి పురస్కారాలు అందుకున్న ఆమె. గతేడాది బిబిసి విడుదల చేసిన వంద మంచి స్ఫూర్తిదాయక, ప్రభావశీల మహిళల జాబితాల్లోనూ చోటు దక్కించుకున్నారు.

ఎక్కడున్నా మన శక్తే మన ఆయుధం ! ఎలాంటి పరిస్థితుల్లోనూ వెనకడుగు వేయకూడదు.. అంటూ మహిళల్లో ధైర్యాన్ని, ఆత్మవిశ్వాసాన్ని నూరిపోస్తోన్న .. ధైర్యరాలి.. మహిళల కోసం తను నాకంటే ఎక్కువ పోరాటాలు చేసింది. నోబెల్ అవార్డుకు ఆమె అర్హురాలు.. అంటూ ఆకాశానికెత్తేశారు ఆమె రోల్ మోడల్, మరో నోబెల్ బహుమతి గ్రహీత అయిన షిరిన్ ఇబాదీ. ❑



# కొన్ని అలవాట్లు కొంపముంచేస్తాయ్ !

**కెరియర్‌లో ఉన్నతస్థాయికి వెళ్లాలని ఎవరికుండదు? దానికోసం కష్టపడుతుంటాంకూడా. అయితే ఈ ప్రక్రియలో ప్రవర్తనదీ ప్రధాన పాత్రే ! దాన్నీ గమనించుకోవాలంటున్నారు నిపుణులు. లేదంటే ప్రమాదమంటున్నారు.**

◆ ఏమరుపాటో, తొందరపాటులో చూసుకోకపోవడమో.. కారణమైదైతేనేం తప్పులు సాధారణమే. కావాలని ఎవరూ చేయరు నిజమే. అయినా బాధ్యత తీసుకోక తప్పదు. పని చేస్తేనే పొరపాట్లు వస్తాయి. వాటిని అంగీకరించినప్పుడే పాఠాన్నీ నేర్చుకోగలుగుతారు. కాబట్టి, దాన్నో అవమానంగా తీసుకొని ఇతరులపై నెట్టే ప్రయత్నం చేయకండి.

◆ పని చేసేచోట నిరూపించుకోవాలి. అనుకోవడం మంచిదే. ఇంట్లో చేస్తున్నాంగా. ఆఫీసూ అలాగే అనుకొని అన్నీ సొంతంగా చేసేయాలన్న తాపత్రయమొద్దు. పనిభారం పంచుకుంటే ఎంత సులువవుతుందో.. ఒక్కరే మీద వేసుకుంటే అంత ఒత్తిడికి కారణమవుతుంది. దాని ఫలితమే పనిలో తప్పిదాలు, నాణ్యతా లోపాలు, నమ్మకస్తులను చుట్టూ ఉండేలా చూసుకోండి. వాళ్లతో పంచుకోండి. పనీ సులువవుతుంది. విజయాలూ త్వరగా దక్కు తాయి.

◆ రోజూ సమయం కంటే ముందొచ్చి కూర్చోమని ఎవరూ అడగరు. కానీ తరచూ ఆలస్యాన్ని మాత్రం ఎవరూ సహించలేరు. ఇల్లు, పిల్లల బాధ్యతలు ముగించుకొని రావడానికి సమయం పడుతుంది. నిజమే.. ఎప్పుడైనా అంటే సరే ! కానీ తరచూ జరుగుతోంటే ఇతరులకీ ఇబ్బంది సమయపాలనని నియమంగా పెట్టుకోవాలి.

◆. ఆరోగ్యం బాలేదనో, ప్రతిదీ పద్ధతిగా జరగట్లేదనో తరచూ చెబుతోంటే ఎలా అనిపిస్తుంది. విసుగొస్తుంది కదా! మీరూఅలా చేయకండి. తరచూ ప్రతికూలంగా, ఫిర్యాదు చేస్తూ మాట్లాడేవాళ్లని ఎవరూ భరించలేరు. దీంతో దూరం పెడుతుంటారు. ఇక ఎదిగేదెలా?

◆ నలుగురూ పనిచేసే చోట అభిప్రాయ భేదాలు రాకుండా ఉంటాయా? అలాగని మీకు వ్యతిరేకంగా ఆట్లాడిన వాళ్లందరూ శత్రువులనుకోవద్దు. ఆ కోపాన్ని మనసులో ఉంచుకొని వాళ్లేం చెప్పినా. వ్యతిరేకించడం, ప్రతి విషయానికి ఫిర్యాదు చేయడం లాంటివీ చేయొద్దు. బాస్‌సహా ప్రతి ఒక్కరితోనూ సత్సంబంధాలు నెరపండి. ఏ విషయంలోనైనా వాదించుకున్నా తిరిగి మాట్లాడే ప్రయత్నం చేయాలి. అప్పుడే ముందుకు సాగగలరు. ❑

# పగతో దేవుడిని సేవించలేం

'నన్నుబట్టి మనుష్యులు నీకు భయపడునట్లు చేసెదను. నీవు పోవు సర్వదేశములవారిని ఒడగొట్టి నీ సమస్త శత్రువులు నీ యెదుటనుండి పారిపోవునట్లు చేసెదను' (నిర్గమ 23:27). మనుష్యులు మనకు భయపడేలా చేస్తానని, మన శత్రువులను మనకు దూరంగా ఉంచుతానని దేవుడు వాగ్దానం చేశాడు. మరెందుకు మనకు ఎక్కడ చూసినా శత్రువులే ఏర్పడుతుంటారు? ఇందులో రెండు భాగాల శత్రువులు మనకు ఏర్పడవచ్చు. ఒకటి మన క్రియలు దేవుడి ఎదుట సరిగ్గా లేనప్పుడు శత్రువులు ఏర్పడవచ్చు. 'ఒకని ప్రవర్తన యెహోవాకు ప్రీతికరమగునప్పుడు ఆయన వాని శత్రువులను సహా వానికి మిత్రులుగా చేయును' (సామె 16:7). నిజంగా మన ప్రవర్తన సరిగ్గా ఉంటే అందరూ మనకు స్నేహితులే. ఇక రెండవది మనం దేవుడిపై మరింతగా ఆధారపడి జీవించాలని, మన విశ్వాసాన్ని పెంచి, ఆధ్యాత్మికంగా బలంగా జీవించాలనే ఉద్దేశంతో దేవుడే కొందరిని మనకు శత్రువులుగా మారేలా చేస్తాడు. కాబట్టి ఎలాంటి శత్రువులైనా సరే మనం అన్ని పరిస్థితుల్లో, అన్నివేళల్లో నమ్మకంగా దేవుడిని సేవించడం ముఖ్యం. ఇలా దేవుడిపై ఆధారపడినప్పుడే ఆయన మన శత్రువులతో మనపక్షాన పోరాడి, మనకు విజయాన్ని ఇస్తాడు. మనం మాత్రం ఏరకమైన శత్రువులపై పగతీర్చుకునే ప్రయత్నం చేయకూడదు.



ఎందుకంటే 'ప్రియులారా, మీకు మీరే పగతీర్చుకొనక, దేవుని ఉగ్రతకు చోటియ్యుడి-పగతీర్చుట నా పని, నేనే ప్రతిఫలమునిత్తును అని ప్రభువు చెప్పుచున్నాడని వ్రాయబడియున్నది' (రోమా 12:19). ఈ మంచి వాగ్దానం దేవుడు మనకు ఇచ్చాడు కాబట్టి మనం కూడా అందరిపట్ల ప్రేమ, అభిమానం, ఆప్యాయతలతో సాగిపోదాం. ఇదే దేవుడి ఆజ్ఞ కూడా. నేను మిమ్మును ప్రేమించినట్లే మీరును ఒకరినొకరు ప్రేమించుకోవాలని దేవుడి మనకు సెలవిస్తున్నాడు. కాబట్టి అన్నివిషయాల్లో దేవుడికి లోబడి జీవిద్దాం.

-పి.వాణిపుష్ప

అంతర్వాణి

# భిన్న రుచుల కచోరీ



## పప్పు కచోరి

**కావాల్సినవి :** మైదా–రెండు కప్పులు, నెయ్యి–రెండు పెద్ద చెంచాలు. నూనె–పెద్ద చెంచా, ఉప్పు– తగినంత, నీళ్లు– సరిపడా ఫిల్లింగ్ కోసం : పెసరపప్పు– అరకప్పు, కారం –రెండు చెంచాలు, ఆమ్‌చూర్ పొడి, చాట్ మసాలా, ధనియాల పొడి–చెంచా చొప్పున, నల్లుప్పు– కొద్దిగా, నీళ్లు– తగినన్ని.

**తయారీ :** వెడల్పాటి గిన్నెలో మైదా, ఉప్పు, నెయ్యి, నూనె వేసి కలపాలి. కొన్ని కొన్ని నీళ్లు పోస్తూ చపాతీ పిండిలా కలపాలి. ఈ ముద్దను అరగంట పక్కన పెట్టాలి. గిన్నెలో పెసరపప్పు వేసి నీళ్లు పోసి రెండు గంటలు నానబెట్టాలి. ఆ తర్వాత నీళ్లు వంపేసి పప్పును బరకగా మిక్సీ పట్టుకోవాలి. పొయ్యి వెలిగించి పాన్ పెట్టి నెయ్యి వేయాలి. అది వేడయ్యాక పప్పు మిశ్రమాన్ని వేసి వేయించాలి. ఇందులో ఉప్పు, కారం, ధనియాల పొడి, నల్లుప్పు, చాట్ మసాలా, ఆమ్ చూర్ పొడి వేసి చిన్నమంటపై మరికాసేపు తడి అంతా ఇగిరి పోయే వరకు వేయిస్తూనే ఉండాలి. కాస్తంత నూనె చేరిస్తే అడుగు అంటదు. ఇలా తయారుచేసిన మిశ్రమాన్ని పక్కన పెట్టి చల్లార్చాలి. చిన్న చపాతీలా చేసి వాటి మధ్యలో పెసరపప్పు మిశ్రమాన్ని వేసి అన్ని వైపులా మూసేసి వడి తపి ఎ అదనపు పిండిని తీసేయాలి. ఇప్పుడు ఈ ముద్దను కాస్తంత వెడల్పుగా కచోరీలా చేసి కాగే నూనెలో వేసి చిన్నమంటపై రెండు వైపులా గోల్డెన్ బ్రౌన్ రంగు వచ్చేవరకు డీప్ ఫ్రై చేసుకోవాలి.



## అరటికాయ కచోరీ

**కావాల్సినవి :** అరటికాయలు–నాలుగు, మైదా– కప్పు, వాము–అరచెంచా, పచ్చిమిర్చి తురుము, జీలకర్ర ఆమ్‌చూర్ పొడి అర చెంచా చొప్పున, పసుపు–పావు చెంచా, కారం, ధనియాల పొడి–చెంచా చొప్పున, నెయ్యి – రెండు చెంచాలు, కొత్తిమీర తురుము– కొద్దిగా, ఉప్పు–తగినంత, నూనె–సరిపడా.

**తయారీ :** పొయ్యి వెలిగించి కుక్కర్ పెట్టి అందులో అరటి కాయలు వేసి, నీళ్లు పోసి మెత్తగా అలయ్యే వరకు ఉడికిం చాలి. వీటిని చల్లార్చి పొట్టు తీసి మెత్తగా మెద పాలి. దీంట్లో మైదా, వాము, పసుపు, కారం, దనియాల పొడి, ఉప్పు, ఆమ్‌చూర్ పొడి, నెయ్యి, పచ్చిమిర్చి కొత్తిమీర తురుము వేసి బాగా కలపాలి. ఇందులో కాసిన్ని నీళ్లు పోసూట్ట చపాతీ పిండిలా కలిపి పది నిమిషాలు పక్కన పెట్టుకోవాలి. ఈ ముద్దను చిన్న పూరీల్లా కాస్త మందంగా చేసుకోవాలి. వీటిని కాగే నూనెలో వేసి రెండు వైపులా బాగా వేయించాలి.



## బ్రెడ్ కచోరీ

**కావాల్సినవి :** బ్రెడ్ స్లైస్‌లు–నాలుగు, ఉడికించిన బఠాణాలు–అరకప్పు, కారం –అర చెంచా, ధనియాలపొడి, చాట్ మసాలా, ఆమ్‌చూర్ పొడి, జీలకర్ర పొడి–పావు చెంచా చొప్పున, ఉప్పు తగినంత, నూనె–సరిపడా.

**తయారీ :** బ్రెడ్ స్లైస్‌లను గుండ్రంగా కోసి పెట్టుకోవాలి. గిన్నెలో బఠాణీలు, కారం, ఆమ్‌చూర్ పొడి, చాట్ మసాలా, దనియాల పొడి, జీలకర్ర, కాస్తంత ఉప్పువేసి కలపాలి. స్లైస్‌ను నీటిలో ముంచి నీళ్లు పూర్తిగా బయటకు వచ్చేలా ఒత్తేయాలి. ఆ తర్వాత దీంట్లో బఠాణీల మిశ్రమం వేసి దానిపై మరో తడి బ్రెడ్‌ముక్క పెట్టి అంచులనూ మూసేయాలి. వీటిని కాగుతున్న నూనెలో వేసి రెండువైపులా ముదురు గోధుమ రంగు వచ్చేవరకు వేయించుకోవాలి.



## కీమా కచోరీ

**కావాల్సినవి :** మైదా–కప్పు, కీమా–200 గ్రా. జీలకర్ర, అల్లంవెల్లుల్లి ముద్ద–చెంచా, కారం, ధనియాల పొడి, జీలకర్ర పొడి, చాట్ మసాలా–చెంచా చొప్పున, ఉప్పు–తగినంత, పసుపు–చిటికెడు, కొత్తిమీర–కొద్దిగా, నూనె–వేయించడానికి సరిపడా.

**తయారీ :** మైదాలో ఉప్పు, నూనె, నీళ్లు పోసి చపాతీ పిండిలా కలిపి అరగంట పక్కన పెట్టుకోవాలి. పొయ్యి వెలిగించి నూనె పోసి వేడయ్యాక జీలకర్ర అల్లంవెల్లుల్లి ముద్ద వేసి వేయించాలి. దీంట్లో కీమా, ఉప్పు, కారం, పసుపు, ధనియాల పొడి, జీలకర్ర పొడి, చాట్ మసాలా, కొత్తిమీర తరుగు వేసి వేగనివ్వాలి. పిండి ఉండలను తీసుకుని కాస్త మందంగా పూరీల్లా వేసుకుని మధ్యలో కీమా మిశ్రమాన్ని పెట్టి లంచులు మూసేసి కచోరీల్లా చేసుకోవాలి. ఆపై వేడి నూనెలో వేసి బాగా వేయించాలి. వీటిని గ్రీన్ చట్నీతో తింటే చాలా బాగుంటాయి. ❑

# పిల్లలతో కబుర్లు చెబుతున్నారా ?



**ఒకప్పుడు పిల్లలకి తినిపించాలన్నా, నిద్ర పుచ్చాలన్నా, అలక తీర్చాలన్నా అమ్మలు బయటకు తీసే అస్త్రమిదే. ఇంకా.. అమ్మమ్మ, తాతయ్యలుంటే వాళ్లతో బోలెడు కబుర్లు చెప్పేస్తుంటారు. ఇవన్నీ ఒకప్పటివని తీసి పారేయకండి. వాళ్ల మానసిక పరిణతిపై ప్రభావం చూపే గొప్ప మార్గాలంటున్నారు నిపుణులు.**

చిన్నారుల్ని ఆదర్శంగా తీర్దిదిద్దాలంటే వాళ్లకి ఊహ తెలిసిన ప్పటి నుంచి చక్కటి నీతి కథలు చెబుతుండాలి. అవి ఆలోచింప జేయడంతోపాటు ఆచరించాలన్న ప్రేరణనూ కలిగిస్తాయి. ▸ స్కూల్లో ఎవరు నీ స్నేహితులు? ఏ టీచర్ అంటే ఇష్టం? ఎందుకిష్టం? ఫలానా కథ/సినిమా ఎందుకు నచ్చింది – ఇలా సిసింద్రీల ఆసక్లుఉ, అభిరుచులు గురిం చిన ప్రశ్నలు అడగాలి. ఇది వాళ్లలో ఉత్సాహాన్ని నింపడంతోపాటు లోతుగా ఆలోచించే తీరును అలవాటు చేస్తుంది. ▸ కొత్త విషయాలను విన్నప్పుడు చిన్ని బుర్రల్లో సందేహాలు సహజమే! అలాంటప్పుడు విసుక్కోకుండా జవాబులు చెప్పండి. అప్పుడే వాళ్ల ఊహాశక్తి విస్తృతమవుతుంది. ప్రశ్నించే తీరూ అలవాటవుతుంది. పిల్లలకు ఊహాశక్తి ఎక్కువ. వాళ్ల చంద్రమండలంలో స్కిప్పింగ్ ఆడగలరు. పాతాళంలో హెలికాప్టర్ నడపగలరు. మీతో పంచుకుంటటంటే వినండి. చిన్నచూపు చూడకండి. దేన్నైనా పంచుకునే మనస్తత్వం అలవాటయ్యేది ఇక్కడే. ▸ పిల్లల ముందు బంధుమిత్రులను విమర్శించడం, చులకన చేయడం వద్దు. వాళ్లూ అదే తీరు అలవాటు చేసుకుంటారు. చిన్న చిన్న సమస్యలు చెప్పి.. అయితే ఏం చేస్తావనిఅడగండి. వాళ్ల మేధస్సు, ఆలోచనా పరిధి పెరుగుతాయి. ❑

# ఆసియా గేమ్స్‌లో ముగిసిన భారత్ జైత్ర యాత్ర




## 28 స్వర్ణాలు, 38 రజతాలు, 41 కాంస్య పతకాలు సొంతం
## చివరిరోజు 6స్వర్ణాలు సహా 12పతకాలు గెలిచిన ఇండియా
## చైనాలో నేటితో ముగియనున్న ఆసియాగేమ్స్ 2023 పోటీలు

**హాంగ్జౌ :** చైనా వేదికగా జరిగిన ఆసియా గేమ్స్‌ను భారత్ ఘనంగా ముగించింది. గతంలో ఎన్నడూ లేనివిధంగా పతకాలను కైవసం చేసుకుని సత్తా చాటింది. మొత్తం 107 పతకాలతో భారత్ పతకాల పట్టికలో నాల్గోనస్థానంలో నిలిచింది. 28 స్వర్ణాలు, 38రజతాలు, 41 కాంస్యలతో కొత్త చరిత్ర సృష్టించింది. ఆసియాగేమ్స్ ఆదివారంతో ముగియనుండగా భారత్ పోటీ పడే విభాగాలన్నీ ఇప్పటికే పూర్తయ్యాయి. చైనా 198స్వర్ణాలు, 108 రజతాలు, 71 కాంస్య పతకాలతో తొలిస్థానంలో నిలవగా..జపాన్ రెండోస్థానంలో ,కొరియా మూడోస్థానంలో నిలిచాయి. శనివారం ఒక్కరోజే భారత్ ఆరు స్వర్ణపతకాలు సహా మొత్తం 12 పతకాలను కైవసం చేసుకుంది. జ్యోతి సురేఖ ముచ్చటగా మూడోసారి పసిడి సాదించింది. అర్చరీ మహి ళల వ్యక్తిగత విభాగంలో దక్షిణకొరియాకు చెందిన సోచెవాన్‌పై జ్యోతిసురేఖ విజయం సాధించి స్వర్ణం గెలుచుకుంది. ఇదే విభా గంలో అదితి గోపిచంద్ కాంస్య సాధించింది. అర్చరీ పురుషుల విభాగంలో ఓజాస్ డియోటెల్ స్వర్ణం గెలుచుకోగా ..అభిషేక్ రజతం సాధించాడు. చివరి నిమిషంలో అత్యంత నాటకీయ పరిణామాల మధ్య జరి గిన కబడ్డి ఫైనల్‌లో భారత్ 33–29 తేడాతో ఇరాన్‌పై గెలిచి ..స్వర్ణాన్ని ఒడిసిపట్టింది. బ్యాడ్మింటన్ డబుల్స్‌లో భారత ద్వయం సాత్విక్ సాయిరాజ్ –చిరాగ్ శెట్టి ..దక్షిణ కొరియా జంట చోయ్ సోల్ జుయు –కిమ్ వన్ హోల్‌పై 21–18, 21–16 తేడాతో గెలిచి బంగారు పతకం గెలుచుకున్నారు. ఈపతకంతో ఆసియా క్రీడల బాడ్మింటన్‌లో స్వర్ణాన్ని నెగ్గిన తొలి భారత్ డబుల్స్ జోడీగా రికార్డు సాధించారు.


కబడ్డీలో స్వర్ణం సాధించిన మహిళల జట్టు ఆనందోత్సాహం

**క్రికెట్‌లో టీంఇండియాకు స్వర్ణం ..**

అలాగే క్రికెట్‌లో టీంఇండియా పురుషుల జట్టు స్వర్ణ పథకాన్ని కైవసం చేసుకుంది. ఆప్ఘనిస్థాన్‌తో జరగాల్సిన ఫైనల్ వర్షం వల్ల రద్దవ్వడంతో టీంఇండియా పసిడి దక్కించుకుంది. ఆఫ్గాన్ కంటే ర్యాంకింగ్‌లో భారత్ ముందుండటంతో స్వర్ణం దక్కింది. మహిళల హాకీలో కాంస్య పతకం కోసం జరిగిన మ్యూచ్‌లో భారత్ ..2–1గోల్స్ తేడాతో గెలిచింది. పురుషుల రెజ్లింగ్ 86కిలోల విభాగంలో దీపక్ పూనియా ..తుది పోరులో ఓడి రజతంతో సరిపెట్టుకున్నాడు. చెస్‌లో కోనేరు హంపి, ద్రోణవల్లి హారికలతో కూడిన మహిళల జట్టు రజతపతకం సాధించగా .ప్రజ్ఞానంద, ఆర్జున్‌లతో కూడిన పురుషుల జట్టు కూడా రజతపతకం కైవసం చేసుకుంది. చెస్‌లో రెండు రజత పతకాలతో భారత్ ఆసియా గేమ్స్2023కు ఘనంగా వీడ్కోలు పలికింది.

**ఆసియా క్రీడల్లో భారత్ ప్రస్థానం ఇలా ..**

1951లో జరిగిన తొలి ఆసియా క్రీడల్లో భారత్ 15స్వర్ణాలు, 16రజతాలు, 20 కాంస్యలు మొత్తం 51 పతకాలతో రెండోస్థానంలో నిలిచి సత్తాచాటింది. ఆతర్వాత క్రమంగా భారత్ పరిస్థితి దారుణంగా తయారైంది. రెండో ఆసియా క్రీడల్లో కేవలం 5స్వర్ణాలలతో సహా మొత్తం 167పతకాలతో 5వస్థానంకు పరిమితమైంది. ఆతర్వాత 1962లో 4వ ఆసియాక్రీడల్లో అత్యుత్తమంగా 10స్వర్ణాలు ,13రజతాలు, 10కాంస్యలతో మొత్తం 33 పథకాలతో మూడో స్థానంలో నిలిచింది. 1990లో జరిగిన ఆసియా క్రీడల్లో భారత్ కేవలం ఒక్కస్వర్ణం సాధించి ఓవ రాల్‌గా 23పతకాలతో 11వ స్థానంతో సరిపెట్టు కుంది. 2006, 2010, 2014, 2018, 2013 ఆసియా క్రీడల్లో యాభైకిపైగా పతకాలు భారత ఆట గాళ్లు గెలిచారు. గత ఆసియా క్రీడల్లో 16 స్వర్ణాలు, 23రజతాలు, 31 కాంస్యలతో మొత్తం 70 పతకాల మార్క్‌తొలిసారిగా చేరుకున్న భారత్ ..ఈఎడిషనల్ మరింతగా దూసుకెళ్ళి సెంచరీ చేసింది. తాజాగా చైనాలో జరిగినక్రీడల్లో 28 స్వర్ణాలు, 38, రజ తాలు, 41కాంస్య పథకాలు సహా మొత్తం 107 పథకాలను సాధించింది.

**ఇప్పటివరకు 753 పతకాలు ..**

ఆసియాక్రీడల్లో మొదటి ఎడిషన్ నుంచి ఇప్పటి వరకు భారత్ మొత్తంగా 753 పతకాలను సాధిం చింది. ఇందులో 173 స్వర్ణాలు, 238 రజతాలు, 348 కాంస్యలు ఉన్నాయి. అథ్లెటిక్స్ విభాగంలో అత్యధికంగా 254 పతకాలు రాగా , అందులో 79 గోల్డ్ మెడల్స్ ఉన్నాయి. రెజ్లింగ్ ,షూటింగ్‌లలో వరుసగా 59,58 పథకాలు భారత్ ఖాతాలోకి చేరాయి.



# వరల్డ్ రికార్డ్ బ్రేక్..

## వన్డే ప్రపంచకప్‌లో దక్షిణాఫ్రికా అత్యధిక స్కోర్
## ఒకే మ్యాచ్‌లో మూడు సెంచరీలు చేసిన ఆటగాళ్లు
## శ్రీలంకపై 102 పరుగుల తేడాతో సౌతాఫ్రికా ఘనవిజయం

**ఢిల్లీ:** ప్రపంచకప్‌లో భాగంగా ఢిల్లీలోని అరున్‌జైట్లీ స్టేడియం వేదికగా జరిగిన సౌతాఫ్రికా –శ్రీలంక మ్యాచ్‌లో సౌతాఫ్రికా జట్టు ఘన విజయం సాధించింది. 429 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన లంక గట్టిగానే పోరాడినా లక్ష్యాన్ని ఛేదించలేకపోయింది. 44.5 ఓవర్లలో 326 పరుగులు చేసి ఆలౌటైంది. ఫలితంగా దక్షిణాఫ్రికా 102 పరుగులు తేడాతో విజయం సాధించింది. లంక ఆటగాళ్లు చరిత్ అషలంక (79), కుశాల్ మెండిస్ (76), దసన్ షనక (68) రాణించారు.

టాస్‌ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన దక్షిణాఫ్రికా..ఏకంగా ముగ్గురు ఆటగాళ్లు విరుచుకుపవడటంతో ప్రపంచకప్ చరిత్రలో అత్యధిక స్కోర్ సాధించింది. నిర్ణీత 50 ఓవర్లలో 4వికెట్ల నష్టానికి 428 పరుగులు చేసింది. ఓపెనర్ క్వింటన్ డికాక్ (100: 84బంతులోన్ల 12ఫోర్లు, 3సిక్సర్లు) వాన్‌డెర్ డస్సెన్ (108: 110 బంతుల్లో 13ఫోర్లు ,2సిక్స్‌లు )శతకాలతో కదం తొక్కారు. అనంతరం ఐడెన్ మార్‌క్రమ్ (106: 54బందుత్లో 14ఫోర్లు 3సిక్స్‌లు )మెరుపు సెంచరీతో విరుచుకుపడ్డాడు. క్లాసెస్ (32: 20బంతులోన్ల 1ఫోర్, 3సిక్స్‌లు), డేవిడ్ మిల్లర్ (39: 21బంతుల్లో 3ఫోర్లు ,2సిక్స్‌లు )కూడా మెరుపులు మెరిపించారు. శ్రీలంక బౌలర్లలో మధుశంక 2,. కాసున్ రజిత, పతిరన, వెల్లలాగే ఒక్కో వికెట్ పడగొట్టారు. లంకబౌలరున్ల పతిరన 95, రజిత 90, వెల్లలాగే 81 పరుగులు సమర్పించుకున్నారు. కాగా సౌతాఫ్రికా స్కోర్ 10 పరుగులు ఉండగా బావుమా (8)..మధుశంక బౌలింగ్‌లో వికెట్ల ముందు దొరికిపోవడంతో శ్రీలంక ఆటగాళ్లు సంబురాలు చేసుకున్నారు. కానీ ఆ ఆనందం ఎంతో సమయం నిలవలేదు. డికాక్, డస్సెన్ నిలకడగా ఆడి స్కోర్‌బోర్డును పరుగులు పెట్టించారు. వీరిద్దరూ రెండో వికెట్ నష్టానికి 204 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పి భారీ స్కోరును చేయడానికి గట్టి పునాది వేశారు.

**ఫాస్టెస్ట్ సెంచరీ ..**

డికాక్ సెంచరీ బాది ఔటౌన తర్వాత క్రీజ్‌లోకి వచ్చిన మార్‌క్రమ్ ఆరంభం దశలో నెమ్మదిగా ఆడినా క్రమంగా లంకబౌలర్లపై విరుచుకుపడ్డాడు. మధుశంక బౌలింగ్‌లో హాట్రిక్ ఫోర్లు బాది తన లక్ష్యాన్ని చాటాడు. 34బంతుల్లో ఆఫ్ సెంచరీ అందుకున్న అతడు ..మరో 15బంతుల్లోనే సెంచరీ పూర్తి చేసుకున్నాడంటే అతడి విధ్వంసం ఎలా సాగిందో అర్థం చేసుకోవచ్చు. పతిరన వేసిన 43ఓవర్‌లో మూడు ఫోర్లు, ఒక సిక్సర్ రాబట్టిన మార్‌క్రమ్ ..మధుశంక వేసిన 46 ఓవర్‌లో వరుసగా ఫోర్, సిక్స్‌బాది సెంచరీ పూర్తి చేసుకున్నాడు. ఈమ్యాచ్‌లో మార్‌క్రమ్ 49బంతుల్లోనే సెంచరీ పూర్తి చేసుకుని రికార్డు సృష్టించాడు. వన్డే ప్రపంచ కప్ చరిత్రలో అతితక్కువ బంతుల్లో సెంచరీ పూర్తి చేశాడు. ఈమ్యాచ్‌లో మూర్‌క్రమ్ 49 బంతుల్లో సెంచరీ పూర్తి చేసుకుని వన్డే ప్రంచకప్ చరిత్రలో అతితక్కువ బంతుల్లో సెంచరీ చేసిన ఆటగాడిగా చరిత్ర సృష్టించాడు. అంతకుముందు ఈరికార్డు ఐర్లాండ్ ఆటగాడు కెవిన్ ఓబ్రియన్ (50) బంతులు )పేరిట ఉండేది.

---

# వాణిజ్యం

# నయా లుక్‌తో ఎయిరిండియా

**ముంబై, అక్టోబరు 7:** ఎయిరిండియా శనివారం మార్పు చేసిన తన విమానం ఫస్ట్ లుక్‌ను ఎక్స్‌లో షేర్ చేసింది. రీబ్రాండ్ చేసి, టాటా గ్రూప్ కొనుగోలు చేసిన తర్వాత కొత్త లోగో, లివరీని పరిచయం చేసింది. ఎయిరిండియా తన ఎ350 విమానం ఫ్రాన్స్‌లోని టౌలౌస్‌లోని పెయింట్ షాప్‌లో పార్క్ చేసిన చిత్రాలను పోస్ట్ చేసింది. ఈ శీతా కాలంలో విమానం భారత్‌కు చేరుకోనుంది. 'టౌలౌస్‌లోని పెయింట్ షాప్‌లో మా కొత్త లివరీలో గంభీరమైన ఎ350 ఫస్ట్ లుక్ ఇదిగో ఉంది. మా ఎ350లు ఈ శీతాకాలంలో ఇంటికి రావడం ప్రారంభిస్తాయి. ుఎయిర్‌బస్' అని ఎయిరిండియా ఒక ఎక్స్‌లో పేర్కొంది. ఆగస్టులో ఎయిరిండియా తన రీబ్రాండింగ్ వ్యాయామంలో భాగంగా తన కొత్త లోగోర, కలర్ స్కీమ్‌ను ఆవిష్కరించింది. కొత్త లోగో, శైలీకృత డిజైన్, ఎరుపు, తెలుపు, ఊదా రంగంలతో కూడిన కొత్త రంగు స్కీమ్‌తో ఎయిర్‌లైన్ ఐకానిక్ మహారాజా మస్కట్‌ను ఆధునికంగా తీసుకుంది. కొత్త కలర స్కీమ్ ఎయిరిండియా బోల్డ్ ఎరుపు అక్షరాలను కలిగి ఉంది. ఫాంట్‌లో మార్పు కనిపించింది. ఎయిరిండియా తెలుపు రంగులో రాసి ఉన్న విమానాల అండర్‌బెల్లీపై ఎరుపు రంగు పాచ్‌ను కూడా



కలర్ స్కీమ్ కలిగి ఉంటుంది. కొత్త ఎయిర్‌క్రాఫ్ట్ లైవరీ, డిజైన్‌లో ముదురు ఎరుపు, వంకాయ, బంగారు రంగుల హైలైట్‌లతో పాటు చక్ర–ప్రేరేపిత నమూనాను కలిగి ఉన్నట్లు ఎయిర్‌లైన్ తెలిపింది. విలక్షణమైన నారింజ రంగు కోణార్క్ చక్రంతో అలంకరించబడిన ఎరుపు హంసను కలిగి ఉన్న పాతదానిని ఎయిర్‌లైన్ కొత్త లోగో భర్తీ చేసింది. కొత్త లోగోను ఆవిష్కరించిన టాటా సన్స్ చైర్మన్ ఎన్.చంద్రశేఖరన్ కొత్త లోగో 'అపరిమిత అవకాశాలను సూచిస్తుంది' అని అన్నారు. టాటాసన్స్ ఎయిరిండియాను జనవరి 2022లో కొనుగోలు చేసింది. తదనంతరం ఎయిరిండియా, టాటాసన్స్ మరొక అనుబంధ సంస్థ విస్తారాలను విలీనం చేసిన మరింత ఏకీకృత సంస్థలను రూపొందించనున్నట్లు ప్రకటించారు. ఈ విలీనం మార్చి 2024 నాటికి పూర్తవుతుందని అంచనా వేశారు. 2025 నాటికి ఎయిరిండియాలోని అన్ని విమానాలను కొత్త లోగోలోకి మార్చనున్నట్లు కంపెనీ పేర్కొంది.

# ఆన్‌లైన్ గేమింగ్‌లకు టాక్స్ నోటీసులు వాపసు తీసుకోవాలి

**న్యూఢిల్లీ, అక్టోబరు 7:** ఇటీవల ఆన్‌లైన్ గేమింగ్‌లపై కేంద్రం 28శాతం పన్ను విధించిన విషయం విదితమే. అయితే ఈ నిర్ణయం కారణంగా మొత్తం దేశీయ గేమింగ్ రంగాన్ని, స్టార్టప్ రంగాన్ని ప్రమాదంలో పడేసినట్టేనని, చాలామంది తమ ఉద్యోగాలను కోల్పోతారని ఢిల్లీ ఆర్థిక మంత్రి అతిషి పేర్కొన్నారు. అలాగే ఆన్‌లైన్ గేమింగ్ కంపెనీలకు రూ.1.5లక్షల కోట్ల పన్ను ఎగవేత నోటీసులు అందాయని, వాటిని ఉపసంహరించుకోవాలని జిఎస్‌టి కౌన్సిల్‌కు సూచించనున్నట్లు ఒక ప్రకటనలో అన్నారు. గేమింగ్‌రంగం దాదాపు 50వేల మందికి ఉపాధి అందిస్తుంది. రూ.17వేల కోట్ల విదేశీ నిధులను ఆకర్షించింది. కాబట్టి పరిశ్రమను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని ఆమె అన్నారు. ఆన్‌లైన్‌గేమింగ్ పరిశ్రమపై 28శాతం జిఎస్‌టి అనేది ప్రతికూల ప్రభావం చూపిస్తుంది. పన్ను నోటీసుల కారణంగా పరిశ్రమలను మూసివేసే అవకాశం ఉంటుంది. కాబట్టి వెంటనే ఈ నోటీసులను వాపసు తీసుకోవాలని కౌన్సిల్‌కు సూచించారు.




# త్వరలో టిసిఎస్ షేర్లు బైబ్యాక్!

**న్యూఢిల్లీ, అక్టోబరు 7:** టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ ఈక్విటీ షేర్ల బైబ్యాక్‌ను పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. టిసిఎస్ బోర్డు 2023 అక్టోబరు 11న సమావేశమై నిర్ణయాన్ని పరిగణనలోకి తీసుకుంటుందని కంపెనీ ఒక ప్రకటనలో తెలిపింది. బైబ్యాక్ ప్రకటనకు ముందు ఎన్‌ఎస్‌ఇలో టిసిఎస్ షేర్లు దాదాపు ఒకశాతం లాభంతో రూ.3,62.25 వద్ద నిలిచింది. జూన్ 2023 నాటికి టిసిఎస్ వద్ద రూ.15,622 కోట్ల నగదు నిల్వఉంది. ఈ ఐటి మేజర్ కంపెనీ రుణరహిత కంపెనీగా ఉంది. టిసిఎస్ తన చివరి షేర్ బైబ్యాక్‌ను 2022 సంవత్సరంలో చేసింది. ఐటి మేజర్ రూ.18వేల కోట్ల విలువైన షేర్లను తిరిగి కొనుగోలు చేసింది. ఇష్యూ పరిమాణం రూ.ఒక ముఖ విలువతో ఒక్కో షేరుకు రూ.4500 చొప్పున 4 కోట్ల షేర్లను కలిగి ఉంది. ఈ యేడాది ప్రారంభంలో మరో రెండు ప్రధాన ఐటి కంపెనీలు షేర్ల బైబ్యాక్‌లను పూర్తి చేశాయి. ఫిబ్రవరి 2023లో ఇన్ఫోసిస్ తన 6.04 కోట్ల షేర్లను రూ.9,300 కోట్లకు కొనుగోలు చేసిన తర్వాత బైబ్యాక్‌ను ముగించింది. జైన్‌లో విప్రో రూ.12వేల కోట్ల షేర్ బైబ్యాక్‌ను ప్రకటించింది. ఐటి మేజర్ తన 2024 ఆర్థిక ఫలితాలను ప్రకటించబోతున్న అదే రోజున టిసిఎస్ బోర్డు షేర్ల బైబ్యాక్ ప్రతిపాదనపై చర్చించడానికి సిద్ధంగా పేర్కొంది. పన్ను తర్వాత లాభం, రాబడిలో టిసిఎస్ వరుస వృద్ధిని అందచేస్తుందని విశ్లేషకులు భవిస్తున్నారు. మార్జిన్ పనితీరుపరంగా, ఇది ఇతర టైర్–1 పీర్‌లను అధిగమిస్తుందని భావిస్తున్నారు. కంపెనీ బహుళ భారీ కాస్ట్ టేక్ అవుట్ డీల్‌లను ప్రకటించినందున ఇది టిసిఎస్ కోసం బలమైన మొత్తం కాంట్రాక్ట్ విలువ బుకింగ్‌లకు దారితీసే అవకాశం ఉంది. గత త్రైమాసికంలో, టిసిఎస్ సంవత్సరానికి దాదపు 17శాతం ఏకీకృత నికర లాభం రూ.11,074 కోట్లకు పెరిగింది. దీని ఏకీకృత ఆదాయం దాదాపు 13శాతం పెరిగి రూ.59,381 కోట్లకు చేరుకుంది.




# రూపే ఎటిఎం కార్డుతో లాభాలెన్నో!

**న్యూఢిల్లీ, అక్టోబరు 7:** ప్రధానమంత్రి జన్‌ధన్ యోజన పథకం నిరుపేదలకు బాగా ఉపయోగపడింది. దేశంలో ఒక రకంగా ఆర్థిక విప్లవాన్ని సృష్టించిందని చెప్పొచ్చు. బ్యాంకు ఖాతాలేని ప్రతి ఒక్కరి చేత జీరో బ్యాలెన్స్ ఖాతాలు ప్రారంభించేందుకు ఇది దోహదపడింది. అనంతకాలంలో ఈ ఖాతాలు డిజిటల్ పేమెంట్లకు బాగా ఉపకరించాయి. వెరసి కిందస్థాయిలో పనిచేసే వ్యక్తులు డిజిటల్ పేమెంట్లు చేసే అవకాశం ఏర్పడింది. ఈ ఖాతాల వారికి తొలిసారిగా రూపే డెబిట్ కార్డులు ఇచ్చిన విషయం అందరికీ తెలిసిందే. ఆ తర్వాత కాలంలో మిగిలిన ఖాతాదారులకు వీటిని వర్తింపచేశారు. ఈ రూపే డెబిట్ కార్డుపై ఉచితంగా రూ.10 లక్షల బీమా సదుపాయం ఉంది. మన దేశంలో తొమ్మిదేళ్ల క్రితం రూపే డెబిట్ కార్డుల జారీ ప్రారంభమైంది. ఇది గ్లోబల్ కార్డ్ నెట్‌వర్క్స్ వీసా, మాస్టర్ కార్డులకు దీటుగా ఎదిగింది. ఇటీవలే రూపే క్రెడిట్ కార్డులు, వాటిపై యుపిఐ సదుపాయాలు కూడా అందుబాటులోకి తీసుకొచ్చారు. మనదేశంతో పాటు భూటాన్, సింగపూర్, యుఎఇ, నేపాల్ దేశాలకు కూడా రూపే కార్డ్ విస్తరించింది. ప్రస్తుతం 1100 పైగా ప్రభుత్వ, ప్రైవేట్, రీజనల్ రూరల్, కో–ఆపరేటివ్ బ్యాంకులు రూపే కార్డులను జారీచేస్తున్నాయి. మన దేశంలో ఇప్పటి వరకూ 67 కోట్లకుపైగా రూపే డెబిట్‌కార్డులు ఉన్నాయి. వీటిలో 33 కోట్లకు పైగా కార్డులు కేవలం జన్ ధన్ ఖాతాలకు సంబంధించినవే కావడం విశేషం. రూపేలో క్లాసిక్, ప్లాటినం, సెలెక్ట్ పేరుతో కార్డులు అందుబాటులో ఉన్నాయి. రూపే డెబిట్ కార్డు ఉన్న జన్‌ధన్ ఖాతాదారులకు పలు ప్రయోజనాలను కేంద్ర ప్రభుత్వం అందిస్తోంది. అందులో ప్రధానమైనది రూ.2 లక్షల వ్యక్తిగత ప్రమాద బీమాతో పాటు డిసెబిలిటీ కవరేజీ ఉంటుంది. రూపే ప్లాటినం డెబిట్ కార్డుపై అమెరికా పే, స్విగ్గీ లాంటి ప్లాట్‌ఫామ్స్‌లో పలు ఆఫర్లు ఉంటాయి. రూపే క్లాసిన్ కార్డుపై దేశీయ రైల్వే స్టేషన్‌లు, దేశీయ, అంతర్జాతీయ ఎయిర్ పోర్టుల్లో లాంజ్‌యాక్సెస్ చేయొచ్చు. రూ.2 లక్షల వరకు పర్సనల్ యాక్సిడెంట్ ఇన్సూరెన్స్, పర్మనెంట్ డిసెబి లిటీ కవరేజీ ఉంటుంది. ఆ తర్వాత రకం కార్డు రూపే సెలెక్ట్‌పై అధిక ప్రయోజనాలు లభిస్తాయి. దేశీయ రైల్వే స్టేషన్లు, దేశీయ, అంతర్జాతీయ ఎయిర్‌పోర్టుల్లో లాంజ్ యాక్సెస్ లభిస్తుంది. అలాగే 20కిపైగా ప్రీమియం గోల్ఫ్ కోర్స్, కాంప్లిమెంటరీ గోల్ఫ్‌గేమ్ యాక్సిస్ పొందొచ్చు. అలాగే ప్రివెంటివ్ హెల్త్ చెకప్స్ కూడా పొందొచ్చు. జిమ్ మెంబర్‌షిప్ కూడా ఉంటుంది. ఒటిటి యాక్స్ సబ్‌స్క్రిప్షన్ తీసుకోవచ్చు. రూ.10 లక్షల వరకూ వ్యక్తిగత ప్రమాద బీమా, పర్మనెంట్ డిసెబిలిటీ కవరేజీ లభిస్తుంది.




# ప్లాజా వైర్స్ ఐపిఒ సబ్‌స్క్రైబ్ 374.81 రెట్లు

**ముంబై, అక్టోబరు 7:** ప్లాజా వైర్స్ ఐపిఒ 160.97 రెట్లు ఓవర్ సబ్‌స్క్రైబ్ అయింది. రిటైల్ ఇన్వెస్టర్లు ఇష్యూకి 374.81 రెట్లు సబ్‌స్క్రైబ్ కాగా, అధికనికర విలువ కలిగిన వ్యక్తులు (హెచ్‌ఎన్‌ఐలు) కేటాయించిన కోటాను 388.09 రెట్లు సబ్‌స్క్రైబ్ అయింది. సంస్థాగత కొనుగోలుదారుల కోసం కేటాయించిన భాగంగా 42.84 రెట్లు సబ్‌స్క్రైబ్ అయింది. ప్లాజా వైర్స్ షేర్ల కేటాయింపు అక్టోబరు 9 సోమవారం జరగనుంది. ఇష్యూ కోసం దరఖాస్తు చేసుకున్న పెట్టుబడిదారులు ఫిన్ టెక్నాలజీస్ లిమిటెడ్ అయిన రిజిస్ట్రార్ పోర్టల్‌లో ప్లాజా ఐపిఒ కేటాయింపు స్థితిని తనిఖీ చేయవచ్చు. అలాట్‌మెంట్ ఆధారంగా ఇన్వెస్టర్లు తమకు ఎన్ని షేర్లు ఇచ్చారో, ఎన్ని షేర్లు ఇచ్చారో తెలుసుకోవచ్చు. ఐపిఒ కేటాయింపు స్థితిలో కూడా కేటాయించబడిని షేర్ల సంఖ్యను చూడవచ్చు. షేర్లు ఇవ్వని దరఖాస్తుదారుల కోసం కంపెనీ వాపసు ప్రక్రియను ప్రారంభిస్తుంది. కేటాయించిన వారికి వారి డీమ్యాట్ ఖాతాల్లో షేర్లు జమ అవుతాయి.

అక్టోబరు 11 బుధవారం నుంచి రిఫండ్ ప్రక్రియ ప్రారంభమవుతుంది. కేటాయించిన వారు అక్టోబరు 12, గురువారం నాటు తమ డీమ్యాట్ ఖాతాల్లో తమ షేర్లను స్వీకరిస్తారు. ప్లాజా ఐపిఒ లిస్టింగ్ తేదీ శుక్రవారం అక్టోబరు 13న ఎన్‌ఎస్‌ఇ, బిఎస్‌ఇలలో లిస్ట్ కానున్నాయి. ఐపిఒ ప్రైస్ బ్యాండ్ ఎగువ ముగింపు గ్రే మార్కెట్‌లో ప్రస్తుత ప్రీమియంను పరిగణనలోకి తీసుకుంటే ప్లాజా వైర్స్ షేరు ధర రూ.77 చొప్పున అంచనా వేశారు. ఇది ఐపిఒ ధర రూ.54 కంటే 41.59శాతం ఎక్కువ. 23 ప్రీమియంలో ట్రేడవుతోంది. 'గ్రే మార్కెట్ ప్రీమియం' అనేది ఇష్యూ ధర కంటే ఎక్కువ చెల్లించడానికి పెట్టుబడిదారుల సంసిద్ధతను సూచిస్తుంది.




# క్షీణిస్తున్న విదేశీ మారక నిల్వలు..

**న్యూఢిల్లీ అక్టోబరు 7:** భారత్‌లో విదేశీ మారక నిల్వలలో క్షీణత ధోరని కొనసాగుతోంది. సెప్టెంబరు 29తో ముగిసిన వారంలో దేశ విదేశీ మారకద్రవ్య నిల్వలు 3.794 బిలియన్ డాలర్లు తగ్గి 586.908 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయని రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా పేర్కొంది. మునుపటి వారంలో దేశం మొత్తం కరెన్సీ నిల్వలు 2.335 బిలియన్ డాలర్ల క్షీణతతో 590.702 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి., దేశంలోని బంగారం నిల్వ విలువ 576 మిలియన్ డాలర్లు తగ్గి 43.731 బిలియన్ డాలర్లకు చేరుకుంది. అక్టోబరు 2021లో దేశం విదేశీ మారక నిల్వలు అత్యధిక స్థాయి 645 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. అయితే గత సంవత్సరం ప్రపంచ పరిణామాల నుంచి ఉత్పన్నమయ్యే ఒత్తిళ్ల మధ్య, రూపాయి మారకం రేటు పతనాన్ని ఆపడానికి ఆర్‌బిఐ ఈ మూలధన నిల్వను ఉపయోగించింది. దీని కారణంగా విదేశీ మారక నిల్వలు క్షీణించాయి. రిజర్వ్ బ్యాంకు వారపు డేటా ప్రకారం, సెప్టెంబరు 29తో ముగిసిన వారంలో, విదేశీ మారక నిల్వలలో ముఖ్యమైన భాగమైన విదేశీ కరెన్సీ ఆస్తులు 3.127 బిలియన్ డాలర్లు తగ్గి 520.236 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. స్పెషల్ డ్రాయింగ్ రైట్స్ 74 మిలియన్ డాలర్లు తగ్గి 17.939 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. సెప్టెంబరు 29తో ముగిసిన వారంలో అంతర్జాతీయ ద్రవ్యనిధి వద్ద ఉంచబడిన దేశ కరెన్సీ నిల్వలు 18 మిలియన్ డాలర్లు తగ్గి 5.002 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.